ఆంధ్రజ్యోతి
20
అమరావతి
విజయవాడ
www.andhrajyothy.com ఆదివారం 27 ఆగస్టు 2017 Vijayawada

జయహో... వెంకయ్య

- ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం
- సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కళా ప్రదర్శనలు
- వెలగపూడిలో పౌర సన్మానం



ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



మాటల చమత్కారి, నెల్లూరు గడ్డపై పుట్టి, ఢిల్లీ వరకూ ఎదిగిన తెలుగు బిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించిన తర్వాత తొలిసారిగా బెజవాడలో అడుగుపెట్టారు. పంచె కట్టులో 'పెద్ద'ల సభకు అధిపతిగా వచ్చిన ఆయనకు తెలుగు నేలపై ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనల మధ్య వెంకయ్య కాన్వాయ్ ముందుకు సాగింది. చిన్నారులు, పెద్దలు, ఉద్యోగులు, యువత, మహిళలు, కూలీలు అన్ని వర్గాలూ గన్నవరం విమానాశ్రయం నుంచి సీతమ్మవారి పాదాల వరకు స్వాగతహారం నిర్వహించాయి. తెలుగు జాతి రత్నం ఉన్నతమైన పదవి అధిరోహించినందుకు ప్రజలు ఉప్పొంగిన ఉత్సాహంతో కనిపించారు. నవ్యాంధ్ర రాజధాని వెలగపూడిలో అడుగిడిన వెంకయ్యకు ఘనంగా పౌర సన్మానం చేశారు.

6

అతి ఆంక్షలు



ఆంక్షల కారణంగా నిలిచిపోయిన వాహనాలు

- అడుగడుగునా ఇబ్బందులు
- వెంకయ్య ర్యాలీతో స్తంభించిన ట్రాఫిక్
- కాన్వాయ్ లేని మార్గాల్లోనూ వాహనాలు నిలుపుదల

- వివరాలు 20లో...

క్రీడల దందా...!

- జాతీయ, అంతర్జాతీయ క్రీడల పేరుతో వసూళ్లు
- కుప్పలుతెప్పలుగా గుర్తింపులేని అసోసియేషన్లు
- పనికిరాని సర్టిఫికెట్లతో బురిడీ
- శాప్ దృష్టికి వెళ్లినా చర్యలు తీసుకోలేని పరిస్థితి

క్రీడల పేరుతో దండుకోవడమే వారి దందా. జాతీయ, అంతర్జాతీయ క్రీడల పేరుతో బురిడీ. కాసుల వేటే లక్ష్యంగా సాగుతున్న కొన్ని గుర్తింపులేని అసోసియేషన్ల కారణంగా విద్యార్థులు, క్రీడాకారులు మోసపోతున్నారు. స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్, రూరల్ గేమ్స్ ఫెడరేషన్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ తదితర సంఘాలు క్రీడాకారుల నుంచి వేలకు వేలు వసూళ్లకు దిగుతున్నాయని ఆరోపణలున్నాయి. ఇదీ జిల్లాలోని కొన్ని అసోసియేషన్ల మాయాజాలం. దీనిపై శాప్ అధికారులను ప్రశ్నిస్తే అసలు అలాంటి అసోసియేషన్లే లేవని, తాము గుర్తింపు ఇవ్వలేదని స్పష్టం చేస్తున్నారు.

8



క్రేజీ.. కేజీ... నోకియా-6

● ఆన్‌లైన్ బుకింగ్ జోష్

● సరికొత్త ఆండ్రాయిడ్ మొబైల్‌పై భారీ అంచనాలు


● స్పెసిఫికేషన్స్ అదుర్స్



Nokia 6 Specs

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ప్రముఖ మొబైల్ సంస్థ 'నోకియా' ఆన్‌లైన్ వేదికగా ఆండ్రాయిడ్ సిరీస్‌లో '6' మోడల్‌ను మార్కెట్‌లోకి తీసుకురావటంతో మొబైల్ వినియోగదారుల్లో జోష్ నెలకొంది. ఆన్‌లైన్‌లోనే విక్రయాలు జరుపుతున్న నోకియా-6 మొబైల్‌పై భారీ అంచనాలు నెలకొనటంతో విపరీతంగా బుకింగ్స్ జరుగుతున్నాయి. ఈ ఫోన్ షోరూమ్‌లోకి రావటానికి ఇంకా సమయం పడుతుంది. నోకియా ఫోన్లు అంటే నాణ్యతలో వాటి బ్రాండే వారు. స్పెసిఫికేషన్స్‌లో ఫీచర్లు తక్కువగా ఉన్నా వీటి పనితీరు దానికి రెట్టింపు ఉంటుంది. అలాంటిది స్పెసిఫికేషన్స్‌లోనే హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటే మరింతగా వాటి సామర్థ్యం ఉంటుందన్నది వినియోగదారుల అభిప్రాయం. ఆండ్రాయిడ్ సిరీస్‌లో పలు ఫోన్లను నోకియా మార్కెట్‌లోకి తీసుకు వచ్చినా రాని క్రేజ్ 'నోకియా - 6'కు వచ్చింది. ఇందులోని స్పెసిఫికేషన్స్‌ను చూస్తే.. ఫోన్ చాలా ఆకర్షణీయంగా ఉన్నాయి. ఐ ఫోన్‌ను తలదన్నే ఆకర్షణీయరూపం దీని సొంతం. ధృఢమైన మెటల్‌తో తయారుచేయటం వల్ల కిందపడినా పగలదు. ముందు భాగం అంతా గొరిల్లా గ్లాస్ ఉంటుంది. కింద పడినా కనీసం చిన్న గాట్లు కూడా పడవు. ఈ ఫోన్ 5.5 అంగుళాలు ఉంటుంది. హైడెఫినిషన్ (హెచ్‌డీ) క్వాలిటీతో ఉంటుంది. డాల్బీ సౌండ్ దీని ప్రత్యేకత. ముందు 8 మెగాపిక్సెల్, వెనుక 16 మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది. ఫింగర్ ప్రింట్ సెన్సర్ ద్వారా లాక్, అన్‌లాక్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ నౌగట్ సాఫ్ట్‌వేర్ మీద ఈ ఫోన్ పనిచేస్తుంది. ప్రస్తుత జెనరేషన్‌లో ఉపయోగిస్తున్న స్నాప్ డ్రాగన్ 430 ప్రాసెసర్ ఇందులో ఉంటుంది. ఈ మొబైల్‌లో 32 జీబీ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. 128 జీబీ మైక్రో ఎస్‌డీ కార్డును మొబైల్‌లో వేసుకోవచ్చు. ఈ మొబైల్ మొత్తం ఐదు రంగుల్లో ఆన్‌లైన్ మార్కెట్‌లోకి వచ్చింది. నల్ల రంగు మొబైల్‌కు 4జీబీ ర్యామ్ ఉండగా.. మిగిలిన రంగుల మొబైల్స్ 3 జీబీ ర్యామ్‌ను కలిగి ఉంటాయి.

● ఫండమెంటల్ జాబితాలో లేని షేర్లను అమ్మేయండి



● డాక్టర్ జి. శ్యామ్ ప్రసాద్, ప్రముఖ స్టాక్ ఎనలిస్ట్

డివిడెండ్ ఇవ్వని సంస్థల షేర్లు వదిలించుకోండి!

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): డివిడెండ్ ఇవ్వని సంస్థల షేర్లను వదిలించుకోవ టమే ఉత్తమం! ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మీకు డివిడెండ్ చెల్లించక పోతే ఆ సంస్థల షేర్లను వదిలించుకోవటం మంచిది. ప్రస్తుత మార్కెట్ బూమ్‌లో డివిడెండ్ ఇవ్వని సంస్థల షేర్లు కూడా మంచిగా లాభాల్లో ఉన్నట్టుగా కనిపిస్తూ ఉండవచ్చు. మీకు డివిడెండ్ ఇవ్వకపోతే ఆ సంస్థ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్ బాగా ఉంది కాబట్టి ఈ షేర్లను అమ్ముకోవటం పెద్ద కష్టమేమీ కాదు. డివిడెండ్ ఇచ్చే కంపెనీలకు సంబంధించి మీరు కొన్ని విషయాలను గమనిస్తూ ఉండాలి. పెద్ద పెద్ద సంస్థలు కూడా ఒక్కోసారి కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల డివిడెండ్ చెల్లించవు. ఉదాహరణకు టాటా మోటార్స్ కూడా ఇటీవల కాలంలో డివిడెండ్లను చెల్లించలేదు. అంతమాత్రాన ఆ సంస్థ షేర్లను అమ్ముకోమని నేను చెప్పటం లేదు. టాటా మోటార్స్ షేర్ హోల్డర్లకు పూర్తిగా డివిడెండ్ చెల్లించకుండా ఉన్న సందర్భాలు లేవు. కాస్త అటు, ఇటుగా ఆలస్యమైనా క్రమం తప్పకుండా డివిడెండ్లను షేర్ హోల్డర్లకు చెల్లిస్తుంది. ఇలాంటి సంస్థల విషయంలో ఏమాత్రం తొందర పడనవసరం లేదు. ఇప్పుడున్న బూమ్ మార్కెట్ పరిస్థితులలో ఫండమెంటల్‌గా బలంగా లేని చిన్న చిన్న సంస్థల షేర్లు కూడా అనూహ్యంగా పెరిగాయి. ఉదాహరణకు రూ. 10 ముఖ విలువ కలిగిన షేర్ రూ. 5 నుంచి అసాధారణంగా రూ. 50 ఉంటే వీటిని కూడా షేర్ హోల్డర్లు తక్షణం వదిలించుకుంటేనే మంచిది.



● ఫండమెంటల్ షేర్స్ తక్కువుగా ఉన్నాయని తక్షణం అమ్ముకోవద్దు

ప్రస్తుతం షేర్ మార్కెట్‌లో ఫార్మా, ఐటీ సెక్టార్లు చాలా బలహీనంగా ఉన్నాయి. ఫండమెంటల్ షేర్స్‌లో ఇవి కూడా ఒకటి అయినప్పటికీ, అంతర్గత వివాదాలు, పాలసీ మేటర్స్ వల్ల షేర్లు బలంగా ఉండటం లేదు. వీటి ధరలు కూడా తగ్గుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో షేర్ హోల్డర్లు స్థిరమైన వైఖరితో ఉండాలి.

ఉదాహరణకు ఇటీవల జరిగిన ఒక వివాదాన్ని చూద్దాం... ఇన్ఫోసిస్ చాలా మంచి కంపెనీ. ఆ సంస్థలో కొన్ని పాలసీ మ్యాటర్స్ విషయమై అంతర్గతంగా వివాదం నడుస్తోంది. విశాల్ సిక్కా స్థానంలో నందన్ నీలేకని బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇంతకీ ఆ సంస్థలో తలెత్తిన పాలసీ అంశం ఏమిటంటే.. కంపెనీలో పెద్ద వాళ్లు పెద్ద వేతనాలు పొందుతున్నారు. చిన్న వాళ్లు అంతగా వేతనాలు పొందలేకపోతున్నారు కాబట్టి.. వారికి మెరుగైన వేతనాలు ఇవ్వటానికి పెద్ద వాళ్లు తమ వేతనాలలో కొంత తగ్గించుకోవాలని ఇన్ఫోసిస్ పితామహులు నారాయణమూర్తి చెబుతున్నారు. ఈ అంశం ఇన్ఫోసిస్‌లో అంతర్గత వివాదంగా మారటం వల్ల షేర్ల ధరలు పడిపోయాయి. అంతమాత్రాన ఈ సంస్థ నుంచి తప్పుకోనవసరం లేదు. ఎందుకంటే ఈ సంస్థలో ఉన్నవి ఫండమెంటల్ షేర్స్ కాబట్టి షేర్ హోల్డర్లు స్థిర అభిప్రాయంతో ఉండాలి.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : సెప్టెంబర్ 6 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 25 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 26వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలం కరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్ల ను శుక్రవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్స వాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

• రామవరప్పాడులో రెండు సంఘటనలు • ఆర్టీసీ బస్సు ఢీకొని బాలిక.. సాయం చేస్తుంటే ట్రాక్టర్ ట్రక్కు మీదపడి వ్యక్తి..

గుణదల: రామవరప్పాడు వంతెన వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి చెందింది. జక్కంపూడిలో నివసిస్తున్న సొంగన మల్లికార్జునరావు ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వీరు ఎనికేపాడులోని విజ్ఞాన్ విహార్ పాఠశాలలో చదువుతున్నారు. వినాయక చవితికి రామవరప్పాడు రాజుల బజార్‌లో ఉంటున్న బాబాయి ఆదినారాయణ ఇంటికి వెళ్లారు. పిల్లలను మోటారు సైకిల్‌పై జక్కంపూడి తీసుకెళుతుండగా రామవరప్పాడు వంతెన సెంటర్ వద్ద అదే మార్గంలో ఏలేశ్వరం నుంచి విజయవాడ వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో మల్లికార్జునరావు పెద్ద కుమార్తె భావన (13) బస్సు వెనక టైరు కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. చిన్న కుమార్తె, మల్లికార్జునరావు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని భావన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన బాలిక భావన

సాయం చేస్తుంటే ప్రమాదం.. ఒకరి మృతి

ట్రాక్టర్ ట్రక్కు మీదపడి వ్యక్తి మృతి చెందినట్లు పటమట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం రామవరప్పాడు పంచాయతీలో పారిశుధ్య విభాగం ట్రాక్టర్‌పై సైదాబీ, ఆమె కుమార్తె రసూల్ పనిచేస్తున్నారు. డ్యూటీలో ఉన్న సైదాబీకి క్యారేజి ఇచ్చేందుకు అల్లుడు షేక్ హుస్సేన్ రామవరప్పాడు వచ్చాడు. అదే సమయంలో చెత్తను తరలించే ట్రాక్టర్ ట్రక్కు రిపేరు కావడంతో హుస్సేన్‌ను డ్రైవర్ స్వల్ప సాయం అడిగాడు. దీంతో హుస్సేన్ అంగీకరించి రిపేరు చేస్తుండగా అదుపుతప్పి హుస్సేన్‌పై పడటంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఆర్థిక సాయం అందించనున్నట్లు ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్ చెప్పారు.

అన్నపై హత్యాయత్నానికి పాల్పడ్డ తమ్ముడి అరెస్టు

అజిత్‌సింగ్‌నగర్: వదినను ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించినందుకు అన్నయ్యపై హత్యాయత్నానికి పాల్పడిన తమ్ముడిని అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం అజిత్‌సింగ్‌నగర్ పైపుల రోడ్డు సెంటర్ ప్రాంతానికి చెందిన పెదాల కోటయ్య కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిపై డ్రెయినేజీ వర్క్ చేస్తుంటాడు. ఇతని తమ్ముడు పెదాల దుర్గారావు ఆస్తి కోసం గత కొన్ని రోజులుగా కోటయ్యతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఇంటికి వచ్చి కోటయ్య భార్యను అసభ్యపదజాలంతో దురారావు దూషించాడు. వదినను ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించినందుకు కోటయ్యపై దాడికి పాల్పడ్డాడు. తనతో పాటు తీసుకొచ్చిన మద్యం సీసా పగలకొట్టి కోటయ్య మెడ భాగంలో పొడిచాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దుర్గారావుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

మూడేళ్ల బాలికపై అత్యాచారం

పోరంకి (పెనమలూరు): మద్యం మత్తులో ఓ కామాంధుడు అభం శుభం తెలియని మూడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన పోరంకిలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఒడిశాకు చెందిన ఒక కుటుంబం పోరంకిలోని ఒక బిల్డింగ్‌లో సెంట్రింగ్ పని నిమిత్తం ఐదు నెలల క్రితం వచ్చారు. పనులు చేసుకుంటూ అక్కడే ఉంటున్నారు. ఆ కుటుంబానికి చెందిన మూడేళ్ల బాలిక శుక్రవారం రాత్రి ఇంటి వద్ద ఆడుకుంటుండగా అదే ప్రాంతంలో కోల్‌కతా నుంచి వచ్చి ఉంటున్న సహ కార్మికుడు రోబిన్ బిస్వాన్ బాలికను ఎత్తుకొని బిస్కెట్ ప్యాకెట్ కొనిపెడతానని పంట పొలాల్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తీవ్ర రక్తస్రావంతో ఏడ్చుకుంటూ ఇంటికి చేరుకునే సరికి బాలిక తల్లిదండ్రులు గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన పోలీసులు కామాంధుడిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

భార్యతో గొడవపడి ఆత్మహత్యాయత్నం

పాయకాపురం: ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై పాయకాపురం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం నున్నలోని హృదయ నగర్‌కు చెందిన ఎలిశల శంకర్ (32)కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలీగా పనిచే శంకర్ గతకొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం ఈ విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఆవేశానికి గురైన శంకర్ ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. గాయపడిన అతన్ని స్థానికులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లైసెన్సు లేకుంటే కేసులే!

ఈ నెలలో రూ.60 లక్షలకు పైగా సరకు సీజ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

లైసెన్సు లేకుండా ఆయిల్ వ్యాపారం చేసే వారిపై విరివిగా దాడులు జరుగుతున్నాయి. అధికారులకు అందిన సమాచారం మేరకు తరచూ ఎక్కడో ఒకచోట దాడులు చేస్తూనే ఉన్నారు. లైసెన్సు లేని వ్యాపారాలను సీజ్ చేసి సరకును స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు సుమారు రూ.60 లక్షలకు పైగా సరకును అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన సరకును విడిపించాలంటే సంబంధిత వ్యాపారి బ్యాంకు గ్యారెంటీ చూపించాలి. అలాగే కోర్టుల్లో ఎంత జరిమానా విధిస్తే అంత చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం నిబంధనల మేరకు లైసెన్సులు తీసుకుని వ్యాపారాలు చేయాల్సి ఉంటుంది. మళ్లీ అదే తప్పు చేస్తే మరింత భారీ జరిమానాలు విధించే అవకాశం ఉంది. దీంతో తగిన అనుమతులు తీసుకుని వ్యాపారాలు చేయాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటి వరకు చేసిన దాడుల్లో కానూరులో ఒక వ్యాపారి నుంచి సుమారు రూ.9.50 లక్షల సరకును సీజ్ చేశారు. ఈ నెల మూడో తేదీన మరో వ్యాపారి నుంచి రూ.2.11 లక్షల సరకు, 8వ తేదీన మరో వ్యాపారి నుంచి రూ.8.60 లక్షల సరకు, 11వ తేదీన ఒక వ్యాపారి నుంచి ఏకంగా రూ.39,24,104 సరకును సీజ్ చేశారు. కాగా లైసెన్సు లేకుండా పంచదార వ్యాపారం చేస్తున్న ఒక వ్యాపారి నుంచి రూ.2,75,650 విలువైన చక్కెరను సీజ్ చేశారు.

ఆయిల్, చక్కెర వ్యాపారులు తగు అనుమతులతో వ్యాపారాలు చేయకపోతే ఇబ్బందులు పడతారని, సరకు సీజ్‌తో పాటు కోర్టులకు వెళితే కనీసం ఏడాదైనా కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుందని, భారీ జరిమానాలు తప్పవని, వ్యాపారులు తగు అనుమతులు తీసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

దాడికి పాల్పడ్డ తొమ్మిది మందిపై కేసు

చిట్టినగర్: దాడికి పాల్పడిన తొమ్మిది మందిపై కొత్తపేట పోలీసులు శని వారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం చిట్టినగర్ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం ఎదురు సందులో జామ సాయిబాబు కుటుంబంతో నివసిస్తూ సమీపంలోనే టెంట్ హౌస్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 25వ తేదీన ఇంటికి వెళుతుండగా కేటీ రోడ్డు రామచంద్రరావు బిర్యాని పాయింట్ ఎదుట కె.శివ స్కూటీపై వేగంగా వచ్చి సాయిబాబు బైక్ ఎదుట తిప్పడటంతో సాయిబాబు, అతని వెనుక కూర్చున్న తమ్ముడు నాగరాజు ఇద్దరు కిందపడ్డారు. ఈ సందర్భంలో ఇరువర్గాలు గొడవ పడ్డారు. అనంతరం సాయిబాబు ఇంటికి వెళ్లి బైక్ పెడుతుండగా కె.శివ అతని బంధువైన రౌడీషీటర్ బంకా శివ, రామవరప్పాడుకు చెందిన అతని స్నేహితులు కె.మహేష్, దాసరి రాము, ఎస్.బాలరాజు, వి.శంకర్, ఎస్.రాఘవరావు, ప్రభు, ఝాన్సీలక్ష్మిలు తమపై దాడి చేసి గాయపర్చినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బాలికను అపహరించిన యువకుడిపై కేసు

చిట్టినగర్: బాలికకు మాయమాటలు చెప్పి అపహరించిన యువకుడిపై కొత్తపేట పోలీసులు శనివారం కిడ్నాప్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఫ్రైజర్‌పేట ప్రాంతానికి చెందిన బాలిక (17) ఓ కళాశాలలో ఇంటర్ చదువుతుండగా, ఇంటి సమీపంలోని యువకుడు జట్టి అనిల్ ప్రతి రోజు ఏడిపిస్తున్నాడు. దీంతో బాలిక తల్లిదండ్రులతో చెప్పగా వారు ఆమెను కళాశాల మాన్పించి ఇంటి వద్దే ఉంచారు. ఈ నెల 25వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన కుమార్తెకు అనిల్ మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పురాతన విగ్రహం విక్రయానికి యత్నం

హైదరాబాద్‌లో బెజవాడ వ్యాపారి అరెస్టు

(ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ)

శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి పురాతన విగ్రహాన్ని విక్రయించడానికి యత్నించిన ఒకరిని హైదరాబాద్‌లో టాస్క్‌పోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డి కథనం మేరకు... విజయవాడ కృష్ణనగర్, శ్రీనివాస్ టవర్స్‌లో నివసించే వ్యాపారి నీలకంటి వెంకటేశ్వరరావుకు విజయనగరం జిల్లాకు చెందిన శ్రీనివాస్‌తో ఏడాది క్రితం పరిచయమైంది. తనవద్ద 15వ శతాబ్దానికి చెందిన శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి ద్వారపాలకుడి విగ్రహం ఉందని, దాన్ని రూ.కోటికి అమ్మి పెడితే 40 శాతం కమీషన్ ఇస్తానని శ్రీనివాస్ అతడికి ఆశ చూపాడు. డబ్బుకు ఆశపడ్డ వెంకటేశ్వరరావు కస్టమర్లను వెతికే పనిలో పడ్డాడు. ఈ నేపథ్యంలో గురువారం ఆ విగ్రహన్ని హైదరాబాద్ కుల్సుంపురలోని గోపీ హోటల్ వద్ద విక్రయానికి యత్నించాడు. విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ వెస్ట్ జోన్



నిందితుడు వెంకటేశ్వరరావు, ద్వారపాలకుడి విగ్రహం

పోలీసులు వెంకటేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. డబ్బుకు ఆశపడి విగ్రహం అమ్మడానికి సిద్ధమయినట్లు విచారణలో అంగీకరించాడు. వెంకటేశ్వరరావును శుక్రవారం అరెస్ట్ చేసిన పోలీసులు అతడి నుంచి పురాతన విగ్రహం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

వ్యభిచారం కేసులో ఐదుగురి అరెస్టు

వన్‌టౌన్: వ్యభిచారం కేసులో టాస్క్‌ఫోర్స్‌లో ఐదుగురిని అరెస్టు చేశారు. గవర్నర్‌పేటలోని ఓ లాడ్జిలో పోలీసులు దాడులు చేయగా రామవరప్పాడుకు చెందిన లింగం సతీష్, సంధ్యలను అరెస్టు చేశారు. వారిని విచారించగా ఈడే నాంచారయ్య, ముత్యాల జయ, అనగాని ప్రియ కలిసి ఈ వ్యభిచార రాకెట్‌ను నిర్వహిస్తున్నారని తేలింది. దీంతో వారినీ అరెస్టు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్డు వంతెనపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వడ్డెర కాలనీ 30 తూములు ప్రాంతానికి చెందిన రావు ఈశ్వరరావు, గుంటూరు జిల్లా కారంపూడికి చెందిన నాగరాజు కలిసి వడ్డెర కాలనీ నుంచి బైక్‌పై రామవరప్పాడుకు వస్తున్నారు. మద్యం తాగి వేగంగా వాహనం నడపడంతో బ్రిడ్జిపై మలుపు వద్దకు వచ్చే సరికి బైక్ అదుపు తప్పింది. వీళ్లద్దరూ రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి.

రేపటి నుంచి టీడీపీ శిక్షణ తరగతులు

రెడ్డిగూడెం: పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని సత్తివాడ రోడ్డులోని బుద్దాల కళాశాలలో టీడీపీ కార్యకర్తల శిక్షణ తరగతులు ఈ నెల 28 నుంచి 30 వరకు జరుగుతాయని పార్టీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు 11 పంచాయతీల్లోని టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు, మండల పార్టీ కార్యవర్గం హాజరుకావాలని ఆయన కోరారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: అర్జున్‌రెడ్డి
నారాయణ : వివేకం



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్సై జి.రామకృష్ణ

ఎం పవర్ ఇండియా ర్యాలీ

మైలవరం: స్థానిక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎం పవర్ ఇండియా ర్యాలీని శని వారం నిర్వహించారు. విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమ స్ఫూర్తితో చైనా వస్తువులు బహిష్కరణ చేయడంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశంగా ప్రిన్సిపాల్ టి. శేషబాబు తెలిపారు. స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. బోసుబొమ్మ సెంటర్లో మానవహారం నిర్వహించారు. చైనా వస్తువుల వాడకంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని తక్కువ ధరకు వచ్చినా కొనుగోలు చేయవద్దన్నారు. ర్యాలీలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

పీఆర్టీయూ సేవాదళ్ ఆధ్వర్యంలో మైలవరం బోసుబొమ్మ సెంటర్లో మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీపీ బాణోతు లక్ష్మి 225 మట్టి విగ్రహాలను భక్తులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడు కునేందుకు అందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. పీఆర్టీయూ నాయకులు పి.గోపాల్, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

- (మైలవరం)

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

రెడ్డిగూడెం: ప్రభుత్వం పేదల వైద్య ఖర్చులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. రెడ్డిగూడేనికి చెందిన ఓర్సు దుర్గ ఆటో ప్రమా దంలో గాయపడింది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.2 లక్షల చెక్కును శనివారం ఆమె సోదరుడు దుర్గారావుకు అందజేశారు. గ్రామ పార్టీ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, మల్లాది నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కాలువలో చెత్త మురుగు తొలగింపు

గొల్లపూడి (రాయనపాడు): రాయనపాడులోని ఎస్సీ కాలనీల మధ్య తుమ్మలపాలెం ప్రాజెక్టు కాలువలో చెత్త, మురుగును పంచాయతీ సిబ్బంది తొలగించినట్లు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. కాలనీ మధ్యలోని కాలువలో, సైడ్ డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తను సిబ్బంది శనివారం తొలగించారు. దీంతో తుమ్మలపాలెం ప్రాజెక్టు కాలువ నుంచి వ్యవసాయానికి నీరు వస్తుందని తెలిపారు.

పది అడుగుల కొండ చిలువ హతం

రెడ్డిగూడెం: నాగులూరులో శనివారం గ్రామస్థులు 10 అడుగుల కొండచిలువను హతమార్చారు. గ్రామానికి సమీపంలోని ఆరేటలమ్మ గుడి సమీపంలో ఆర్‌అండ్‌బీ రహదారిపైకి కొండ చిలువ రావడంతో సమీపంలో వారు, గ్రామస్థులు హతమార్చారు. ఈ కొండచిలువ పలు మార్లు గ్రామస్థులకు కూడా కంటపడింది. దీంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. శనివారం హతమార్చడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

గ్రామస్థులు హతమార్చిన కొండచిలువ





గొల్లపూడిలో వినాయకుడి వద్ద మంత్రి దేవినేని ఉమ



గణపవరంలో స్వామి దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు

జై జై గణేశా!

- వాడవాడలా ఘనంగా వినాయక చవితి వేడుకలు
- గణపతి గట్టుకు పోటెత్తిన భక్తులు

మైలవరం: వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణనాథులకు భక్తులు విశేష పూజలు జరిపారు. చవితిని పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. దాదాపు ఐదు అడుగుల నుంచి 12 అడుగుల వరకు ఉన్న విగ్రహాలను అధిక సంఖ్యలో ప్రత్యేక పందిళ్లలో ప్రతిష్ఠించారు. పందిళ్లను విద్యుద్దీపాలతో అలంకరించి రెండు పూటలా పూజలు నిర్వహించి తమ కోర్కెలు తీర్చాలని వేడుకుంటున్నారు. మైలవరం మండల పరిధిలో పది అడుగుల విగ్రహాలు 100కు పైగా ప్రతిష్ఠించి గణనాథుడి పట్ల తమకున్న భక్తిని చాటుకున్నారు. గణపవరం గణపతి గట్టుకు వినాయక చవితి సందర్భంగా శుక్రవారం భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు. గణపవరం చుట్టుపక్కల గ్రామాలైన చంద్రాల, ఈదర, శోభనాపురం, టి.గన్నవరం, కోడూరు, కీర్తిరాయినిగూడెం, వెల్వడం, మైలవరం ప్రాంతాల నుంచి దాదాపు 15 వేల మంది భక్తులు గట్టెక్కి గణపతిని దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు 10 వేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. టీడీపీ నాయకుడు గుంటక వెంకటేశ్వరరెడ్డి కొండపక్క రోడ్డుతో పాటు గట్టుపైకి కిలోమీటరు వరకూ రహదారిని ఏర్పాటు చేయడంతో చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు గట్టుపైకెక్కి స్వామిని దర్శించి తరించారు. ఈ ఏడాది ఎక్కువ మంది భక్తులు రావడం విశేషమంటున్నారు.

జి.కొండూరు: వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో వాడవాడల ఏర్పాటు చేసిన పందిళ్లలో స్వామి విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. వెలగలేరులోని పందిళ్లల్లో స్వామి వారిని ఉంచే ముందు ఏటా చేసే విధంగా స్వామి వారి నాలుగు విగ్రహాలను గ్రామోత్సవం చేశారు. శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో స్వామి వారిని ఉంచి, మేళతాళాలతో స్వామి వారిని గ్రామోత్సవం చేశారు.



వెలగలేరులో గణనాథుడి గ్రామోత్సవం

ఇబ్రహీంపట్నం: వినాయక చవితి వేడుకలు వాడవాడలా వైభవంగా నిర్వహించారు. పలు గ్రామాల కూడళ్లలో చవితి పందిళ్లు వేసి వినాయకుడి విగ్రహాలు ప్రతిష్ఠించి నిత్య పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. కొండపల్లి వినాయకుడి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక చవితి వేడుకలు ప్రతి ఏడాది మాదిరిగానే వైభవంగా జరిపేందుకు కమిటీ నిర్ణయించింది. శనివారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకుడు జంపాల సీతారామయ్యను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో గుడిపాటి హరికృష్ణ, వంగేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడి: వినాయక చవితిని పురస్క రించుకుని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గొల్లపూడిలో పలు వినాయక విగ్రహ పందిళ్లను శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని టెలికాం కాలనీ, కోయపేట, రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద పూజల్లో మంత్రి పాల్గొన్నారు. వినాయకుడి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికి ఉండాలని, ప్రతి కుటుంబం ఆనందోత్సవాలతో ఉండాలని అందరూ కోరుకోవాలని తెలిపారు. హైస్కూల్ సమీపంలో వినాయక విగ్రహం వద్ద సర్పంచ్ దంపతులు వెంకటేశ్వరమ్మ, ప్రసాద్‌లు పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



రెడ్డిగూడెం అంకమ్మ తల్లి ఆలయంలో..

అయ్యప్పస్వామి గుడి రోడ్డులో..

స్థానిక అయ్యప్పస్వామి గుడి రోడ్డులో దేవినేని మురళీ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం చిట్టినేని క్రాంతి స్వరూప్, నవ్యశ్రీ దంపతులు వినాయక పూజలు చేశారు. ఆదివారం మధ్యాహ్నం అన్నదానం చేస్తామని, సోమవారం ఊరేగింపు నిర్వహించనున్నట్లు దేవినేని మురళీ యూత్ సభ్యులు తెలిపారు.

రెడ్డిగూడెం: మండలంలోని ప్రజలు వాడవాడలా వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వినాయకుడి ప్రతిమకు రకరకాల పుష్పాలతో అలంకరించి పూజలు జరిపారు. గణనాథులకు రైతులు, విద్యార్థులు, వ్యాపారస్తులు విఘ్నాలు తొలగించి చల్లగా చూడాలని పూజలు చేశారు. మండలంలో వాడవాడలా 50 చోట్ల ప్రత్యేకంగా అలంకరించిన పందిళ్లలో వినాయకుడి ప్రతిమలకు నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నారు.

పులివాగు ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు

జి.కొండూరు: పులి వాగును పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ పెట్టి జి.కొండూరులో మెరుగైన పారిశుధ్య చర్యలు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ కె.సుధారాణి వీర్వోలకు, కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యాలయంలో అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. పులివాగు సమపంలో ఉన్న దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పాటు కొబ్బరి బొండాలు వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలా కొబ్బరి బొండాలు వేసే వారిపై కేసులు పెట్టేందుకు వెనుకాడవద్దని చెప్పారు. పులివాగులో మురుగు బయటకు పోయే మార్గం చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కె.పద్మావతి, వీఆర్వోలు నాగులు, రమేష్, కార్యదర్శులు కుసుమ, వై.బసవలింగేశ్వరరావు, రమణ, సిహెచ్.ప్రసాద్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కె.సుధారాణి

వృద్ధులకు చీరెలు, దుప్పట్లు పంపిణీ

జి.కొండూరు: మండల పరిధిలోని గడ్డమణుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మదర్‌థెరెసా జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ కొండపల్లి వారు శనివారం దుప్పట్లు, చీరెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లయన్స్ మల్టిపుల్ చైర్మన్ ఎస్.వి.నివృతరావు, లయన్స్ జిల్లా కార్యదర్శి రేగళ్ల రఘునాధరెడ్డిలు మాట్లాడుతూ ఇతర దేశాల మాదిరిగానే ఇక్కడ కూడా వృద్ధులకు మంచి సౌకర్యాలతో వృద్ధాశ్రమాలను నడపాలని కోరారు. లయన్స్‌క్లబ్ తరుపున వృద్ధాశ్రమానికి మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు టి.కొండారెడ్డి, ఐలా చైర్మన్ రామలింగేశ్వరరావు,రామసుబ్బారావు, కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్ద పీట..!

● మత్స్యకారుల అసోసియేషన్ భవన నిర్మాణ పనులు వేగవంతం

జి.కొండూరు: మండల పరిధిలోని చిన నంది గామలో మత్స్యకారుల కోసం ఫిషరీస్ సొసైటీ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈపనులు చాలా చురుగ్గా సాగుతున్నాయి. గ్రామానికి చెందిన టీడీపీ నేతలు కృషి ఫలితంగా గ్రామంలోని మత్స్యకారుల సంక్షేమం కోసం మత్స్యశాఖ నుంచి రూ.30 లక్షల నిధుల్ని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి ఉమా మంజూరు చేయించారు. ఆ నిధులతో గ్రామంలో మత్స్యకారులు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి వస్తువులు భద్ర పరుచుకునేందుకు ఓ భవనాన్ని నిర్మిస్తున్నారు. అంతేకాక ఆ నిధుల్లో నుంచి సుమారు 30 మందికి టీవీఎస్ మోపెడ్లను ఇటీవలే టీడీపీ నేతలు అందించారు.

సంఘం తరుపున వాడుకునేందుకు ఒక టాటా ఏస్ వాహనాన్ని ఇచ్చారు. చేపల పట్టుకునే వలలను అందించారు. త్వరలో సంఘానికి 50 సైకిళ్లను అందించనున్నారు. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు చాలా వేగంగా సాగుతున్నాయి. ఈ పనుల్ని టీడీపీ నేతలు పర్యవేక్షిస్తున్నారు.



నిర్మాణ దశలో మత్స్యకారుల భవనం

ఎంతో సంతోషంగా ఉంది



గతంలో మా ఫిషరీస్ సొసైటీ గురించి పట్టించుకున్న వారు లేరు. టీడీపీ ప్రభుత్వం లో స్థానిక నాయకులు కృషితో మాకు ఒక భవనం, ఇతర వస్తువులు వచ్చాయి. ఎంతో సంతోషంగా ఉంది.

పెండెం కేశవులు (మత్స్యకారుడు)

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



మా ఇబ్బందులు తెలుసుకొని ఒక భవనంతో పాటు మోటారు సైకిళ్లు, వలలు ఇచ్చి మాకుటుంబాలను ఆదుకున్నందుకు గాను మంత్రి ఉమాకు ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

పి.వెంకటేశ్వరరావు (మత్స్యకారుడు)



పారిశుధ్య చర్యలపై విచారణ చేస్తున్న డీపీవో ఆనందబాబు

పారిశుధ్యం మెరుగుదలపై దృష్టి పెట్టండి

జిల్లా పంచాయతీ అధికారి ఆనందబాబు

జి.కొండూరు: విషజ్వరాలు ప్రబలుతున్న వేళ పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక డ్రైవ్ పెట్టి పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆనందబాబు ఆదేశించారు. విషజ్వరంలో జి.కొండూరుకు చెందిన సాయిసింధుపావని మృతి చెందడంతో ఆయన శుక్రవారం జి.కొండూరును సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో పారిశుధ్యంపై అవగహన పెంచాలన్నారు. పారిశుధ్య లోపం ఉన్న గ్రామాలపై, అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీరు విషయంలో, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విషయంలో ప్రజలకు పదే పదే అవగహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు జి.కొండూరు పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్యంపై అవగహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎల్‌పీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు సీహెచ్ ప్రసాద్, వై.బసవలింగేశ్వరరావు, రమణ, పజ్జూరు రవికుమార్, తదితరులున్నారు.

బాలిక కుటుంబానికి మంత్రి ఉమా సాయం

జి.కొండూరు: విషజ్వరంతో మృతి చెందిన జి.కొండూరుకు చెందిన నారగాని సాయిసింధుపావని కటుంబానికి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రూ. లక్ష ఆర్థిక సాయం చేశారు. జ్వరంతో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలిక తల్లి వరలక్ష్మిని, చెల్లి నందినిని ఆయన శనివారం పరామర్శించారు. బాలిక తల్లికి ఆర్థిక సాయాన్ని అందించారు. వారికి అయ్యే వైద్యం ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు.

బాలిక కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

జి.కొండూరు: విషజ్వరంతో మృతి చెందిన నారగాని సాయిసింధు పావని (10) కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగళ్ళ రఘునాధ రెడ్డి శనవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జి.కొండూరులో పారిశుధ్యం అధ్వానంగా ఉండటం వల్లే ఇటీవల బాలిక విషజ్వరంతో మృతి చెందిందన్నారు. బాలిక మృతి విషయంలో రెవెన్యూ యంత్రాంగం స్పందన నామమాత్రంగా ఉండటం కడు బాధకరమన్నారు.

బాలిక కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

జి.కొండూరు: ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సూచించారు. చెవుటూరు శ్రీవాణి కళాశాలలో శనివారం రాష్ట్ర ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైలవరం డివిజన్ ఉపాధ్యాయులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించేలా బోధన చేయాలన్నారు. ఇంకా అనేక విషయాలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎన్.వెంకటేశ్వర్లు, సీ.వి.కృష్ణయ్య, టి.శ్రీకుమార్, అప్సా జిల్లా అధ్యక్షుడు గొల్లపూడి మోహనరావు, ఎం.శ్రీనివాసరావు, కళాశాల కరస్పాండెంట్ జి.విశ్వేశ్వరరావు, కె.నరేంద్రకుమార్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు

సభలను సద్వినియోగం చేసుకోవాలి

జి.కొండూరు: మీఇంటికి మీ భూమి గ్రామసభల్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.సుధారాణి అన్నారు. మండల పరిధిలోని వెలగలేరులో శనివారం మీఇంటికి మీభూమి గ్రామ సభ జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఈసభల ద్వారా రైతులు వారి భూముల వివరాలను సులువుగా తెలసుకొని వాటిని సరి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండ్యాల భూపతమ్మ, ఎంపీటీసీ సభ్యులు పోలుదాసు వెంకటలక్ష్మి, మంచినీళ్ల రాజశేఖర్,శేషగిరిరావు, వీఆర్వో చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పాస్ పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్

మదర్ థెరెసా సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి

కొండపల్లి (ఇబ్రహీంపట్నం): మదర్ థెరెసా సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి, క్యాపో సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మదర్ థెరెసా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. మదర్ థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్యాపో సొసైటీ సభ్యులు 35 యూనిట్ల రక్తదానం చేసి రక్త నిధికి అందజేశారు. క్లబ్ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, డాక్టర్ గంగా మధుసూదనరావు, దేవినేని జోనీకుమారి, దేవినేని కిషోర్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, క్యాపో సొసైటీ అధ్యక్షుడు దయాసాగర్ పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

మాజీ లయన్స్ గవర్నర్ దేవినేని కిషోర్‌కుమార్ జన్మదినోత్సవం పురస్కరించుకుని 60 మంది పేదలకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు దుస్తులు పంపిణీ చేశారు.

పీవీకే మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో

మదర్ థెరెసా జయంతి వేడుకలను పురస్కరించుకుని పేద విద్యార్థులకు పుస్తక సామగ్రిని టీడీపీ నాయకుడు జంపాల సీతారామయ్య అందజేశారు. కార్యక్రమంలో పి.వి.రాజు, రామినేని రాజశేఖర్, చెన్నుబోయిన చిట్టిబాబు, నారాయణ, దిలీప్ పాల్గొన్నారు.

కొండపల్లి ఐడీఏలో..

ఐవోసీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు నరహరశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొర్రా కిరణ్, ఐవోసీ బీఎం జస్వాల్ పాల్గొన్నారు. అనారోగ్యం బారిన పడిన డ్రైవర్లకు ఆర్థిక సాయం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోతురాజు ఏసుదాసు, అక్కల నాగేంద్రప్రసాద్, ఎం.ఎ.కె.జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో

రెడ్డిగూడెం: మాతృమూర్తి, సంఘ సేవకురాలు మదర్ థెరెసా జయంతి వేడుకలను ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రెడ్డిగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా థెరెస్సా చిత్రపటానికి అధ్యక్షుడు చాట్ల విజయ్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తల్లి ప్రేమను సైతం మరిపించిన మహోన్నత మాతృమూర్తి అని కొనియాడారు. సొసైటీ గౌరవ సలహాదారు ప్రత్తిపాటి ఇమ్మానుయేలు, కోశాధికారి చాట్ల సునీల్, బాల బాలికలు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో

జి.కొండూరు: మానవతామూర్తి మదర్ థెరెసా జయంతిని జి.కొండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులు మదర్ వేషధారణతో అలరించారు. మానవజాతికి ఆమె చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ జి.అశోక్, రామారావు తదితరులున్నారు.

మైలవరంలో..

మైలవరం: మదర్ థెరెసా జయంతిని మైలవరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దక్షిణ భారతదేశ ప్రభుత్వేతర సేవా సంస్థల ట్రస్టు జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి జమలయ్య ఆధ్వర్యంలో స్థానిక మదర్ థెరెసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మదర్ థెరెసా స్ఫూర్తితో సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం మైలవరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచినశెట్టి జయరాం, సగ్గుర్తి బాబూరావు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య, గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు





తెలుగు తేజానికి స్వాగత హారం

- గన్నవరం నుంచి సీతమ్మపాదాల వరకు ర్యాలీ
- 23 కిలోమీటర్ల మేర ఘన స్వాగతం
- 600 మంది కళాకారులతో ప్రదర్శనలు
- వెలగపూడిలో పండగ వాతావరణం
- భారీ సంఖ్యలో తరలివచ్చిన రాజధాని ప్రజలు
- మూడు నిమిషాలు మార్మోగిన కరతాళ ధ్వనులు



- ఆంధ్రజ్యోతి, విజయవాడ/ గన్నవరం/గుంటూరు/తుళ్లూరు

● ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించిన వెంకయ్యనాయుడికి విజయవాడ నగరంలో ఘనస్వాగతం లభించింది. ఉదయం 8.40 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్‌తోపాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై వెంకయ్యతోపాటు చంద్రబాబు, నరసింహన్ ఎక్కి ర్యాలీగా బయలుదేరారు.

● విమానాశ్రయం నుంచి సీతమ్మ పాదాల వరకు దారిపొడవున విద్యార్థులు, ఉపాధ్యాయులు, పౌరులు, ఉద్యోగులు స్వాగతహారం నిర్వహించారు. జాతీయ జెండాలు ఊపుతూ స్వాగతం పలికారు.

● విమానాశ్రయం నుంచి బయలుదేరిన ర్యాలీ కేసరపల్లి, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు జంక్షన్, హెల్త్‌వర్సిటీ, బెంజ్ సర్కిల్, మహాత్మాగాంధీ రోడ్డు మీదుగా సీతమ్మవారి పాదాల వద్దకు చేరుకుంది. 23 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది.

● తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్యకు ఘనస్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మొత్తం పద్నాలుగు రకాల కళారూపాలను ప్రదర్శించారు.

● ఉదయం 11.40 గంటలకు వెలగపూడికి చేరుకొన్న ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

● వెలగపూడి సచివాలయ ప్రాంతానికి చేరుకోగానే మూడు నిమిషాలపాటు అంతా నిలుచుని కరతాళ ధ్వనులతో స్టాండింగ్ వొవేషన్ ఇచ్చారు. అమరావతిలో ఇటీవల ఎన్నో సభలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగినా ఇలా స్టాండింగ్ వొవేషన్ జరగలేదు.

● వెంకయ్యనాయుడుకి తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. పౌర సన్మాన కార్యక్రమంలో డాలర్ శేషాద్రి నేతృత్వంలో వచ్చిన వేద పండితులు వేద మంత్రోచ్ఛరణలతో వెంకయ్యనాయుడుకు ఆశీస్సులు అందజేశారు. సన్మాన కార్యక్రమంలో తొలుత గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ పుష్పమాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

● ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిలువెత్తు చిత్రపటానికి బహూకరించారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడి ప్రతిమను అందించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రులు సుజనా చౌదరి, అశోక్ గజపతిరాజు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మండలి ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంలు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేశారు.


కొమ్ము నృత్యం చేస్తున్న కళాకారులు


హాస్య వేషధారణలో కళాకారులుల


చెక్కభజన చేస్తున్న చిన్నారులు


కళారూపాల ప్రదర్శన


జాతీయ పతాకాలు చేతబూని సందడి చేస్తున్న విద్యార్థినులు


కళాశాల విద్యార్థినుల డప్పు వాయిద్యం


గన్నవరం విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్ర మంత్రి సుజనాచౌదరి, డీజీపీ సాంబశివరావు, శ్రీకాంత్, సీపీ గౌతం సవాంగ్, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఇంటెలిజెన్స్ చీఫ్ ఎ.బి.వెంకటేశ్వరరావు, మంత్రులు దేవినేని ఉమా, కామినేని, ఎంపీ కేశినేని నాని


వెలగపూడిలో వెంకయ్యనాయుడికి స్టాండింగ్ ఒవేషన్ ఇస్తున్న మంత్రులు, టీడీపీ నేతలు

భయపెట్టిన గూడ్స్ 'బంపర్'

- షంటింగ్ సమయంలో స్వల్పంగా గాల్లోకి లేచిన రైలు బోగీ
- గుంటూరు - విజయవాడ మార్గంలో ఘటన
- మరమ్మతులు నిర్వహించి సరి చేసిన అధికారులు
- గంటన్నరపాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు : గుంటూరు - విజయవాడ మార్గంలో గూడ్స్ రైలు బోగి ఒకటి పట్టాల పైనుంచి స్వల్పంగా గాలిలోకి లేచింది. న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలుకు షంటింగ్(బోగీలు అమర్చుతుండగా) శనివారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో ఇంజిన్, దాని వెనక ఉన్న బోగీ బంపర్ ఒకదాని పైకి ఒకటి ఎక్కడం, బోగీ చక్రాలు గాలిలోకి లేవడంతో రైల్వేవర్గాలు ఆందోళన చెందాయి. తృటిలో రైలు పట్టాల నుంచి తప్పడం నిలిచింది. లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. శనివారం రెడ్డిపాలెంలోని గూడ్స్ షెడ్డు వద్దకు కార్లను రవాణా చేసే గూడ్స్ రైలు వచ్చింది. అన్‌లోడింగ్ అనంతరం దానిని షంటింగ్ చేస్తున్నారు. గూడ్స్ రైలు పొడవుగా ఉంటుంది కాబటి దాని రేక్ భాగం గూడ్స్ షెడ్డు నుంచి గుంటూరు - విజయవాడ మార్గం వద్దకు వచ్చింది. ఈ క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. దాంతో గుంటూరు - విజయవాడ మార్గంలో రైళ్లను మార్గంమధ్యలో నిలిపేశారు. నిత్యం విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 7.15 గంటలకు గుంటూరుకు వచ్చే ప్యాసింజర్ రైలుని నంబూరులో గంటన్నరకు పైగా నిలిపేశారు. అలానే దాని వెనక వస్తున్న విజయవాడ - హుబ్లీ ప్యాసింజర్ రైలుని మంగళగిరిలో నిలుపుదల చేశారు.

ఏ కారణం చేతన రైళ్లు నిలుపుదల చేశారో తెలియక ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రమాద సమాచారం అందుకొన్న వెంటనే రైల్వే అధికారులు, సిబ్బంది హుటాహుటీన ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొన్నారు. యంత్రాలను రప్పించి గూడ్స్ రేక్‌ని సరి చేసి మెయిన్ లైన్ నుంచి తప్పించారు. దాంతో గుంటూరు - విజయవాడ రైలుమార్గం క్లియర్ అయింది. అనంతరం గుంటూరు ప్యాసింజర్‌ని నెమ్మదిగా నడిపారు. ఉదయం 9.05 గంటలకు ఆ రైలు గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంది.

ఈ రేక్‌నే గుంటూరు నుంచి రేపల్లెకు నడుపుతారు. విజయవాడ నుంచి వచ్చిన రేక్ గంటన్నర ఆలస్యం కావడం వలన రేపల్లె వెళ్లే ప్యాసింజర్ రైలు బయలుదేరే సమయంలో మార్పు జరిగింది. అలానే రేపల్లె - తెనాలి మధ్యన కూడా రైళ్ల రాకపోలకు ఆలస్యమయ్యాయి. హుబ్లీ నుంచి వచ్చిన ప్యాసింజర్ గంటకు పైగా ఆలస్యంగా గుంటూరుకు తీసుకొచ్చారు. మరోవైపు రెండు గూడ్స్ రైళ్లని గుంటూరు రైల్వేస్టేషన్‌లో నిలిపేయడం కారణంగా దూర ప్రాంతం నుంచి వచ్చిన రైళ్లకు ప్లాట్‌ఫాంల కేటాయింపులో ఇబ్బందులు ఏర్పడ్డాయి. గూడ్స్‌షెడ్డు వద్ద రైలు ఇంజిన్ భోగీ గాలిలోకి లేచిన విషయాన్ని రైల్వే అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. రైళ్ల రాకపోకల్లో ఎందుకు జాప్యం జరిగిందని పలువురు ప్రశ్నించగా తగిన సమాధానం ఇవ్వకుండా సాంకేతిక లోపం పేరుతో మసిబూశారు. విజయవాడ - గుంటూరు, గుంటూరు - రేపల్లె రైళ్లు ఆలస్యంగా నడవడం వలన ఉద్యోగులు, కార్మికులు సకాలంలో ఆఫీసులకు చేరుకోలేకపోయారు.







ఒకదానిపై ఒకటి ఎక్కిన బంపర్, పట్టాలపై నుంచి గాల్లోకి లేచిన చక్రాలు

పక్కా నిబంధనలతో ప్లాన్లు

- ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు సీఆర్డీయే డైరెక్టర్ రాముడు సూచన

ఆంధ్రజ్యోతి, అమరావతి: సీఆర్డీయే పరిధిలో వివిధ నిర్మాణాల్లో ఎటువంటి అతిక్రమణలను సహించే ప్రసక్తే లేదన్న విషయాన్ని గమనించి లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానర్లు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు వాటి ప్లాన్లలో నిబంధనలను తూచా తప్పకుండా రూపొందించాలని డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగపు డైరెక్టర్ వి.రాముడు కోరారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం వారితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో దృష్ట్యా నిర్మాణాలు చేపట్టే ప్రదేశాల్లోని రహదారుల వెడల్పు, ఓపెన్‌స్పేసెస్, పార్కింగ్ ప్రదేశాలు ఇత్యాది అన్ని విషయాల్లో నిబంధనలను పాటించడం తప్పనిసరన్నారు. ఈ నిబంధనలన్నీ సౌకర్యవంతమైన, నాణ్యమైన ప్రజా జీవనానికి ఉద్దేశించినవేనన్న వాస్తవాన్ని గుర్తించి, ప్లాన్ల తయారీ దశలోనే అవి పక్కాగా ఉండేలా చూడాలని సూచించారు. తద్వారా నిర్మాణదారులు, డెవలపర్లకు భవిష్యత్తులో న్యాయపరమైన వివాదాలు తలెత్తడాన్ని నివారించాలన్నారు. సీఆర్డీయే చట్టం ప్రకారం మాస్టర్ ప్లాన్ భూవినియోగం, నిబంధనలకు సంబంధించి ఉల్లంఘనలకు పాల్పడిన వారికి జరిమానాతోపాటు 3 సంవత్సరాల వరకు కారాగారశిక్ష విధించే అవకాశం ఉందని చెప్పారు. నియమ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానర్లతో తరచుగా ఇటువంటి సమావేశాలను నిర్వహిం చనున్నట్లు చెప్పిన రాముడు వారికి కలిగే అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ప్రతి శనివారం తమ విభాగాధికారులను కలుసుకోవచ్చునని తెలిపారు. కాగా.. ప్రతి శుక్రవారం జరగాల్సిన ఓపెన్‌ఫోరాన్ని (వినాయకచవితి దృష్ట్యా) శనివారం నిర్వహించగా, 20 దరఖాస్తులందాయి. వాటిని పరిశీలించిన అధికారులు నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని పరిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగపు జేడీ, డీడీలు కూడా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాముడు



కార్యక్రమానికి హాజరైన టౌన్‌ప్లానర్లు, ఆర్కిటెక్ట్‌లు

చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు

- పీఎన్‌బీఎస్ డీసీటీఎం నాగేంద్రబాబు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : వినాయక చవితి పండుగ సెలవులు తరువాత తిరిగి చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు బస్‌స్టేషన్ నుంచి ఆదివారం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు బస్‌స్టేషన్ పీఎన్‌బీఎస్ డీసీటీఎం నాగేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల రద్దీ బట్టి ప్రతిరోజు నడిపే బస్సులకంటే అదనంగా 115 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ప్రత్యేక బస్సులన్నీ అడ్వాన్సు రిజర్వేషన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు ముందుగా అడ్వాన్సు రిజర్వేషన్ చేయించుకోవచ్చని తెలిపారు.

శాఖమూరు పార్కులో 1.04 లక్షల మొక్కలు!

దేశ విదేశాలకు చెందిన 62 రకాల సేకరణ



ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలోని శాఖమూరు వద్ద 241 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అభివృద్ధి పరచనున్న భారీ ఉద్యానవనంలో దేశ, విదేశాలకు చెందిన సుమారు 1.04 లక్షల మొక్కలను నాటేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చర్యలు తీసుకుంటోంది. వీటిల్లో 62 రకాలకు చెందిన పుష్పజాతి మొక్కలతోపాటు నేలపై పాకేవీ (క్రీపర్లు) ఉన్నాయి. ఈ పార్కును అణువణువునా ప్రకృతి సౌందర్యంతో తొణికిసలాడేలా చేయడం ద్వారా దీనిని రాజధానిలోని ప్రధాన పర్యాటక ఆకర్షణల్లో ఒకటిగా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించడం తెలిసిందే. తదనుగుణంగా ఈ ఉద్యానవనంలో అసంఖ్యాక మొక్కలను నాటడంతోపాటు యాంఫీ థియేటర్, క్రాఫ్ట్ బజార్ తదితర హంగులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ఏడీసీ పైన పేర్కొన్న మొక్కల సరఫరాకు ఆసక్తి ఉన్న సంస్థలు, నర్సరీల నుంచి ఎక్స్‌ప్రెషన్‌ఆఫ్ ఇంట్రెస్ట్ (ఆసక్తి వ్యక్తీకరణ- ఈవోఐ) కోరుతూ బిడ్లను ఆహ్వానించింది. వీటి స్వీకరణకు వచ్చే నెల 3ను గడువుగా నిర్ణయించింది.

కాగా.. 59 రకాల మొక్కలను రకానికొక 1,000 చొప్పున కావాలన్న ఏడీసీ దేశ విదేశాలకు చెందిన వేర్వేరు రంగులు, జాతుల గులాబీలు, క్రైశాంతిమం రకాలను మాత్రం తలకొక 20,000 లెక్కన కోరింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న, కొత్త హైబ్రిడ్ రకాల ప్లుమేరియా జాతి మొక్కలను 5,000 కావాలని పేర్కొంది. ఈ అన్ని రకాల మొక్కల ఎత్తు 4 అడుగుల నుంచి 7 అడుగుల వరకు ఉండాలని నిర్దేశించింది. వీటిని సరఫరా చేయాలనుకునే నర్సరీలు, సంస్థలు ఒక్కొక్క మొక్క ఖరీదును ఎంతో పేర్కొనాలని కోరింది.







సాదర స్వాగతం

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు ఉన్నతాధికారులు

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి పర్యటన సందర్భంగా రాజధానిలోని వెలగపూడిలో, తెనాలిలో శని వారం పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రూరల్, అర్బన్ ఎస్పీలు సీహెచ్ వెంకట అప్పల నాయుడు, విజయరావులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఐజీ వేణుగోపాలరావు, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు తదితరులు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. - గుంటూరు

రైతు సేవలో రెవెన్యూ

- 903 గ్రామ సభల నిర్వహణ
- 4,63,278 ఒన్‌- బీల పంపిణీ
- 1,18,289 బ్యాంకు అక్కౌంట్లు, 1,83,829 ఫోన్ నెంబర్ల సేకరణ
- 2,96,405 ఆధార్ నెంబర్ల అనుసంధానం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రైతు సేవలో 'రెవెన్యూ' తలమునకలుగా ఉంది. 'మీ ఇంటికి - మీ భూమి' కార్యక్రమం తరహాలో నిర్వహిస్తున్న 'రైతు సేవలో రెవెన్యూ' కార్యక్రమం ఆశించిన లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో విజయవంతంగా నడుస్తోంది. ఆగస్టు 1 నుంచి 31 వరకు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమంలో ఇప్పటికి 26 రోజులు పూర్తయ్యాయి. నేటి నుంచి కేవలం ఐదు రోజులు మాత్రమే ఉంది. ఏ ఉద్దేశంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారో అది దాదాపుగా నెరవేరుతోంది. రాష్ట్ర భూ పరిపాలనా కమిషనర్ (సీసీఎల్‌ఏ) కార్యాలయంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నూటికి నూరు శాతం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. భూమి రికార్డులను 100 శాతం పారదర్శకంగా ఉండేలా చేయటానికి నెల రోజుల పాటు నిర్వహించే రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

రికార్డు స్థాయిలో గ్రీవెన్స్‌లు

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సంబంధిత గ్రీవెన్స్‌లు 33,777 వచ్చాయి. వీటిని పరిశీలించిన మీదట 8184 గ్రీవెన్స్‌లకు పరిష్కారం లభించింది. 122 దరఖాస్తులను మాత్రం తిరస్కరించటం జరిగింది. బ్యాలెన్స్‌లో ఉన్న 25,533 దరఖాస్తులను పరిష్కరించటానికి బదలాయించటం జరిగింది. త్వరలో ఇవి పరిష్కారం కానున్నాయి. గ్రీవెన్స్‌కు సంబంధించి పక్కాగా రిజిస్టర్ నిర్వహించారు.

903 గ్రామ సభల నిర్వహణ

రైతు సేవలో రెవెన్యూ' నెల రోజుల కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికి 903 గ్రామ సభలను నిర్వహించటం జరిగింది. ఇంకా 88 గ్రామ సభలను నిర్వహించాల్సి ఉంది. పండగరోజు కూడా రెవెన్యూ అధికారులు పనిచేశారు.

4.63 లక్షల ఒన్ బీల పంపిణీ

నెల రోజుల కార్యక్రమంలో వెబ్‌ల్యాండ్ పట్టాదార్లకు ఒన్‌బీలను పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 5,72,036 మంది పట్టాదారులు ఉండగా, 4,63,278 మంది పట్టాదారులకు ఒన్ బీలను పంపిణీ చేశారు. వీటిలో టాలీ అయినవి 3,79,972 పట్టాదారులు ఉండగా.. టాలీ కాని వారు 42,274 మంది పట్టాదారులు ఉండటం విశేషం.

ఆధార్ , బ్యాంక్, ఫోన్ నెంబర్ల సేకరణ

వెబ్‌ల్యాండ్‌కు సంబంధించి మొత్తం 2,96,405 ఆధార్ నెంబర్లు టాలీ అయ్యాయి. పట్టాదారుల నుంచి 1,18,289 బ్యాంకు అక్కౌంట్లను, 1,83,829 ఫోన్ నెంబర్లను సేకరించటం జరిగింది.

మెడికల్ సీట్ల భర్తీకి ఐదో విడత కౌన్సెలింగ్..!

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

ఎంబీబీఎస్,బీడీఎస్ మెడికల్ సీట్ల భర్తీకి ఐదో విడత కౌన్సెలింగ్ ఉండే అవకాశం ఉంది. నాలుగో విడత వెబ్ కౌన్సెలింగ్ ఆదివారం మధ్యాహ్నంతో ముగుస్తుంది. ఆ తరువాత ఎ కేటగిరీలో ఎన్ని సీట్లు మిగిలి ఉన్నాయన్నదానిపై హెల్త్ యూనివర్శిటీ ప్రకటన చేస్తుంది. అయితే ఇప్పటికే మూడు విడతల కౌన్సెలింగ్‌లలో సీట్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది. నాలుగో విడతలో దాదాపు అన్ని సీట్లు భర్తీ అవుతాయని భావిస్తున్నారు. ఇంకా మిగిలి ఉన్నట్లయితే కొద్ది రోజుల వ్యవధిలోనే ఐదోవిడత కౌన్సెలింగ్‌ను నిర్వహించాల్సి ఉంటుందని దాదాపుగా ఒక్క సీటు కూడా భర్తీ కాకుండా ఉండేందుకు వీల్లేదన్న లక్ష్యంతో ఇప్పటికే కౌన్సెలింగ్‌ల సంఖ్య పెంచడం జరిగిందని అంటున్నారు. నాలుగో విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు వాటిని విత్‌డ్రా చేసుకోవడానికి వీల్లేదని కూడా షరతు పెట్టారు. ఎంబీబీఎస్,బీడీఎస్ సీట్ల భర్తీకి వెబ్‌కౌన్సెలింగ్‌ను అమలు చేయడంతో విద్యార్థులు వారికి నచ్చిన కాలేజీలో సీటు పొందేందుకు మంచి అవకాశం వచ్చినట్లయిందని చెబుతున్నారు. ఏదైనా ఈనెలాఖరులోగా ఐదో విడత కౌన్సెలింగ్ కూడా నిర్వహించి సీట్లను భర్తీ చేసే ఆలోచనలో యూనివర్శిటీ అధికారులు ఉన్నట్లుగా సమాచారం.

రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడిని నియమించాలి

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడిని నియమించాలని రాష్ట్ర రచయితల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘ బాధ్యులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, కలిమిశ్రీ, చలపాక ప్రకాష్‌లు సంయుక్త ప్రకటన చేస్తూ గ్రంథాలయ పరిషత్‌కు అధ్యక్షుడు లేకపోవడంతో నాలుగు సంవత్సరాలుగా గ్రంథాలయాలకు పుస్తకాలు కొనుగోలు చేయడం లేదన్నారు. కోల్‌కతాలోని రాజారామ మోహనరాయ్ గ్రంథాలయం నుంచి రావాల్సిన నిధులు కూడా భారీ మొత్తంలో నిలిచిపోయాయని తెలిపారు. నగరపాలక సంస్థ కూడా ప్రజల నుంచి ఇంటి పన్నుతో పాటు గ్రంథాలయ సెస్సును వసూలు చేస్తున్నదని, నగరపాలక సంస్థ నుంచి భారీ మొత్తంలో నిధులు నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు.

వసూళ్లే పరమావధి..!

- జాతీయ, అంతర్జాతీయ క్రీడల పేరుతో గుర్తింపులేని అసోసియేషన్ల దందా
- పనికిరాని సర్టిఫికెట్లతో బురిడీ
- శాప్ దృష్టికి వెళ్లినా చర్యలు శూన్యం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

'మచిలీపట్నంలో ఓ అసోసియేషన్ తరపున జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలను జాతీయ స్థాయిలో ఆడించేందుకు ఎంపిక చేశారు. సెలవుల నిమిత్తం ఉపాధ్యాయుల అనుమతి కోసం వచ్చిన విద్యార్థులు చెప్పే వరకు ఆ క్రీడకు సంబంధించి పోటీలు నిర్వహించిన విషయం ఆ విద్యా సంస్థకు సమాచారం లేదు. శాప్ అధికారులను వివరణ అడగ్గా అసలు అలాంటి అసోసియేషన్లే లేవని, తాము గుర్తింపు ఇవ్వలేదని విద్యా సంస్థకు స్పష్టం చేశారు.' ఇదీ జిల్లాలోని కొన్ని అసోసియేషన్ల మాయాజాలం. క్రీడల మాటున పైసా వసూళ్లే వారి లక్ష్యం. జాతీయ, అంతర్జాతీయ క్రీడల పేరుతో బురిడీ కొట్టించి కాసుల వేటే పరమావధిగా సాగుతున్న కొన్ని గుర్తింపు లేని అసోసియేషన్ల కారణంగా విద్యార్థులు, క్రీడాకారులు మోసపోతున్నారు. ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులపాలవుతున్నారు. ఏళ్ల తరబడి ఈ దందా కొనసాగుతుంది. గుర్తింపులేని అసోసియేషన్ల చిరునామా, కమిటీ సభ్యుల వివరాలు తెలియకుండా జాగ్రత్తపడుతున్నారని శాప్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్, రూరల్ గేమ్స్ ఫెడరేషన్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ తదితర సంఘాలు క్రీడాకారుల నుంచి వసూళ్లకు దిగుతున్నాయని అంటున్నారు.ఆ సంఘాల, కమిటీ సభ్యుల వివరాలు గోప్యంగా ఉంచుతున్నారు.

ఆర్థిక సాయం

జిల్లా, రాష్ట్ర క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు అసోసియేషన్లు, స్కూల్ బోర్డుల ద్వారా శాప్ అధికారులు ఆర్థికసాయం అందిస్తుంటారు. పలు



జిల్లాల్లో, రాష్ట్రాల్లో నిర్వహించే క్రీడల నిమిత్తం అయ్యే ప్రయాణ ఖర్చులు, కిట్స్, కోచింగ్ క్యాంపు, డైట్, తదితర ఖర్చులన్నీ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ద్వారా అందుతాయి. అయితే గుర్తింపు ఉన్న వారికి మాత్రమే ఈ ఆర్థిక సాయం అందుతుంది. ఎవరైతే క్రీడాకారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తారో వాళ్లకు రాష్ట్ర క్రీడారంగం నుంచి గుర్తింపులేదనేది గమనించాలని శాప్ అధికారులు హెచ్చరిస్తున్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఆ విద్యా సంస్థల్లో ప్రముఖ క్రీడల్లో పాల్గొనే నిమిత్తం హాజరు విధానంలో ప్రత్యేక సడలింపు అవకాశం కల్పిస్తారు. కానీ ఇలాంటి గుర్తింపులేని క్రీడల్లో పాల్గొనడం ద్వారా అసలైన క్రీడల్లో పాల్గొనే అవకాశాలకు గండి పడుతుంది.

ఏయే లెవల్లో ఎలా?

విద్యార్థి దశ నుంచి క్రీడల్లో పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున మొదటి నుంచి ఆర్థిక సాయం అందుతూనే ఉంది. అండర్ 14, 17లలో పాల్గొనే వారికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యా శాఖ తరపున కావాల్సిన సౌకర్యాలను అందిస్తోంది. అండర్ 19లో పాల్గొనే వారికి ఇంటర్మీడియట్ బోర్డు తరపున, ఆ పై చదువులకు సంబంధించి యూనివర్శిటీ స్థాయిలో సాయం అందిస్తున్నారు. అనంతరం సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ లెవల్లో ఆడే వారికి గుర్తింపు పొందిన అసోసియేషన్ల ద్వారా సాయం అందుతుంది.

గుర్తింపు ఉన్నదీ లేనిదీ తెలుసుకోండి

క్రీడలు ఆడటం కాదు, గుర్తింపు ఉన్న అసోసియేషన్ నుంచి ఆడామా లేదా? అన్నదే ముఖ్యం. జిల్లా తరపున ఏ క్రీడకయినా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపును ఇవ్వాలని, అలా ఇచ్చిన వివరాలు నమోదు అవుతాయి. గుర్తింపు లేకుండా ఆడినా నిష్ఫలమే. తల్లిదండ్రులు క్రీడా అసోసియన్ల గురించి తెలుసుకోవాలి.

(రామకృష్ణ, శాప్ డీఎస్‌డీవో)

పిల్లలు చెప్పేదాకా తెలియలేదు

బందరులో తాము జిల్లా స్థాయి పోటీల్లో గెలిచామని, జాతీయ స్థాయికి అర్హత పొందామని, సెలవులు మంజూరు చేయాలని మా విద్యార్థులు సంప్రదించే దాకా ఆ పోటీల సంగతి కూడా తెలియదు. వెంటన్ శాప్ అధికారులను సంప్రదించగా, ఆ అసోసియేషన్‌కు గుర్తింపు లేదని వివరించారు.

(శ్రీను, ఫిజికల్ డైరెక్టర్, సిద్ధార్థ కళాశాల)

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్యం మెరుగుదల పనులకు కలెక్టర్ ఆదేశం
- డెంగ్యూ పేరుతో భయబ్రాంతులకు గురి చేస్తే చర్యలు : డీఎంఅండ్‌హెచ్‌వో

జి.కొండూరు: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. విషజ్వరంతో మృతి చెందిన సాయి సింధుపావని కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అనంతరం పులివాగులో జరుగుతున్న పారిశుధ్య పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ లక్షణాలతో బాలిక మృతి చెందిందని వార్తలు రావడంతో ఇక్కడ సుమారు 50 మందితో పారిశుధ్య మెరుగుదల పనులు చేయిస్తున్నామన్నారు. క్రమం తప్పకుండా దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగహన పెరగాలన్నారు. జిల్లా వైద్యాధికారుల్ని ఇక్కడే ఉంచి పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విజయవాడలో జ్వరానికి చికిత్స పొందుతున్న బాలిక తల్లి, చెల్లికి అయ్యే వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హరీష్, జిల్లా మలేరియా అధికారి ఆదినారాయణ, తహసీలార్ కె.సుధారాణి తదితరులున్నారు.



బాలిక తాతతో చర్చిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

డెంగ్యూ పేరుతో రోగుల్ని భయబ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు

డెంగ్యూ పేరుతో రోగుల్ని భయబ్రాంతులకు గురి చేసి తప్పుడు వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి శాస్త్రి ప్రయివేటు వైద్యుల్ని హెచ్చరించారు. జి.కొండూరుకు చెందిన నారగాని సాయి సింధుపావని (10) అనే బాలిక విషజ్వరంతో మృతి చెందిన విషయంపై ఆయన విజయవాడ సబ్ కలెక్టర్ హరీష్‌తో కలిసి జి.కొండూరు పంచాయతీ కార్యాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు వైద్యులు డబ్బు ఆశతో రోగుల్ని డెంగ్యూ జ్వరం పేరుతో భయబ్రాంతులకు గురి చేసి తప్పుడు వైద్యం చేస్తూ దోసుకుంటున్నారన్నారు. బాలిక తాత పజ్జూరు శివతో మాట్లాడారు. తన మనుమరాలికి జి.కొండూరు పీహెచ్‌సీలో బాగానే వైద్యం అందిందని విజయవాడలోని పాత



పారిశుధ్యంపై చర్చిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పభుత్వ వైద్యశాలలోనే వైద్యం సరిగ్గా అందలేదని మొరపెట్టుకున్నాడు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికకు చేసిన వైద్య పరీక్షల కిట్లను చూపిస్తూ బాలిక మృతికి డెంగ్యూ కారణం కాదన్నారు.

● మైలవరం సేవా కిరణ్ ఆసుపత్రిపై చర్యలు

మైలవరంలో సేవా కిరణ్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరానికి వైద్యం చేయించుకున్న మూడి రమాదేవి, రమణలు అధికారుల వద్దకు వచ్చి సేవా కిరణ్ ఆసుపత్రిపై ఫిర్యాదు చేశారు.ప్లేట్లు లెట్ల్ కౌంట్స్‌ను, వైద్యం చేసిన పత్రాలను వారికి చూపించారు. వాటిని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి ఫోన్‌లో వైద్యుడిని మీరు హోమియో వైద్యులు కదా అల్లోపతికి ఎందుకు వైద్యం చేశారు. డెంగ్యూ లేని వారికి ఎందుకు డెంగ్యూ ఉందని చెప్పారని ప్రశ్నించారు. ఆసుపత్రి వైద్యుడిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లెదర్ స్ట్రోక్..!

● లిడ్‌క్యాప్ నామ్‌కే వాస్తా!
● ఉనికి కోసం యూనిట్ల పై'వేటు' !
● సీఎల్ఆర్ఆర్ కార్యక్రమానికి ఫైనాన్స్ శాఖ గ్రహణం
● ఆటోనగర్ మినీ లెదర్ యూనిట్ 'ఎంఎంఆర్ లెదర్స్' కు అప్పగింత
● రూ. లక్ష అద్దెకు దారాదత్తం



ఆటోనగర్‌లోని లిడ్‌క్యాప్ మినీ లెదర్ యూనిట్


ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన మెషినరీ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): చర్మకార పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన లిడ్‌క్యాప్ నామ్‌కే వాస్తాగా మారిపోయింది! ఉనికిని కాపాడుకునేందుకు, సిబ్బంది జీతాల కోసం లెదర్ పార్కులను, మినీ లెదర్ యూనిట్లను ప్రైవేటు చేతుల్లో పెడుతున్నారు. దీనావస్థలో ఉన్న లెదర్ పార్కులను, మినీ లెదర్ యూనిట్లను పూర్వవైభవం దిశగా తీసుకువెళ్లటానికి నిర్దేశించిన సెంట్రల్ లెదర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ (సీఎల్ఆర్ఐ) కార్యక్రమానికి ఆదిలోనే అవాంతరాలు ఎదురయ్యాయి. ఇందుకు అవసరమైన నిధులకు గ్రహణం పట్టింది. దీంతో విజయవాడలో ఆటోనగర్ వంద అడుగుల రోడ్డులో ఉన్న మినీ లెదర్ యూనిట్‌ను ప్రైవేటు చేతిలో పెట్టారు. నెలకు రూ. లక్ష అద్దె ప్రాతిపదికన ఎంఎంఆర్ లెదర్స్‌కు మినీ లెదర్ యూనిట్‌ను అప్పగించేశారు.

చర్మకారులను గుర్తించి వారికి తమ లెదర్ పార్కులు, మినీ లెదర్ యూనిట్లలో పని కల్పించి చర్మ సంబంధిత ఉత్పత్తులను తయారు చేయించి వాటికి మార్కెట్ కల్పించి వారికి ఉపాధి కల్పించటం లిడ్‌క్యాప్ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. లిడ్‌క్యాప్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 9 లెదర్ పార్కులు, అనేక మినీ లెదర్ యూనిట్లు ఉన్నాయి. విజయవాడలో ఆటోనగర్‌లో మినీ లెదర్ యూనిట్ ఉంది. దశాబ్దం కిందట ఈ యూనిట్‌లో చర్మకారులు నిత్యం పనిచేసేవారు. పదేళ్ల నుంచి లిడ్‌క్యాప్ మినీ లెదర్ యూనిట్‌లో ఎలాంటి కార్యకలాపాలు లేవు. ఏడేళ్ల కిందట మూతపడిన ఇక్కడి మినీ లెదర్ యూనిట్‌లో చిన్న ప్రయోగం జరిగింది. మినీ లెదర్ యూనిట్‌లో తయారీ మూతపడటంతో అరువు బేరం అన్న చందాన ఇతర రాష్ట్రాలలో తయారైన లెదర్ ఉత్పత్తులను ఇక్కడికి తీసుకువచ్చి షోరూమ్‌ను ఏర్పాటు చేసి విక్రయించటం జరిగింది. అది కూడా కొన్నాళ్లకు మూతపడింది. ఇప్పుడు 'ఎంఎంఆర్ లెదర్స్' అనే ప్రైవేటు సంస్థకు యూనిట్‌ను కట్టబెట్టేశారు. నెలకు రూ. లక్ష అద్దెను ఆ సంస్థ లిడ్‌క్యాప్‌కు చెల్లిస్తుంది. గతంలో లిడ్‌క్యాప్ నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ ఇప్పుడీ సంస్థ చేపడుతోంది.

లిడ్‌క్యాప్ యూనిట్ల పునరుజ్జీవనానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర విభజన తర్వాత నూతన ప్రభుత్వ హయాంలో లిడ్‌క్యాప్‌ను తిరిగి బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవటం జరిగింది. ప్రభుత్వం లిడ్‌క్యాప్‌ల పునరుద్ధరణకు రూ. 28.53 కోట్ల నిధులను కేటాయిస్తూ జీవో కూడా జారీ అయింది. ఈ నేపథ్యంలో, లిడ్‌క్యాప్ సంస్థ లెదర్‌పార్కులు, మినీ లెదర్ యూనిట్ల పునరుజ్జీవనానికి సీఎల్ఆర్ఐ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ముందుగా స్థానికంగా చర్మకారులు ఎంతమంది ఉంటారో వారి వివరాలను సేకరిస్తారు. ఇలా సేకరించిన వారికి లెదర్ ఉత్పత్తుల తయారీ, అధునాతన యంత్ర పరికరాల గురించి మరింత అవగాహన కల్పిస్తారు. తర్వాత వీరిని మాస్టర్ ఆపరేటర్లుగా నియమించుకుని అధునాతన యంత్రాల ద్వారా లెదర్ ఉత్పత్తులను చేపడతారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ దగ్గరకు వెళ్లింది. అక్కడ ఫైల్‌కు కొర్రీ పడడంతో నిధుల విడుదలకు గ్రహణం పట్టింది.

పేరుగొప్ప - ఊరు దిబ్బ

లిడ్‌క్యాప్ అంటే ఒకప్పుడు ఎంతో గొప్ప. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన లెదర్ ఉత్పత్తుల అవసరాన్నింటినీ లిడ్‌క్యాప్ తీర్చేది. పోలీసు శాఖ బూట్లు, బెల్టులు, విద్యుత్, గనుల శాఖకు సంబంధించి బూట్లు, ఆర్టీసీకి సంబంధించి క్యాష్‌బ్యాగులు, ఇలా అనేక శాఖలకు సంబంధించి లెదర్ ఉత్పత్తుల ఆర్డర్ అంతా లిడ్‌క్యాప్‌కు దక్కేది. ఇప్పుడు సగానికి సగం ఆర్డర్లు పోయాయి. మనుగడ కొనసాగించటానికి బయట ఎంఎస్ఎంఈ యూనిట్ల దగ్గర చేయించి అందచేస్తున్నారు.

స్వచ్ఛనపల్లి... స్వర్గపురి

స్వచ్ఛమేవ జయతే సత్తెనపల్లి విజయగీతిక పుస్తకావిష్కరణ


పుస్తకావిష్కరణ చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, గవర్నర్ నరసింహన్, స్పీకర్ కోడెల శివప్రాదరావు, సీఎం చంద్రబాబు తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సత్తెనపల్లి అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేస్తోన్న కృషిని ప్రతిబింబిస్తూ రూపొందించిన స్వచ్ఛమేవ జయతే సత్తెనపల్లి విజయగీతిక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం అమరావతి రాజధాని వెలగపూడిలో ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడుకు జరిగిన పౌరసన్మానంలో ఈ కార్యక్రమం కూడా జరిగింది. వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ చేతుల మీదగా పుస్తకాలను ఆవిష్కరింప చేశారు. పుస్తకం గురించి సీనియర్ జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వరరావు వివరించారు. సత్తెనపల్లి అభివృద్ధిలో అన్ని గ్రామాలు, ప్రతీ ఇంటిని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు భాగస్వామ్యం చేశారు. ప్రతీ నియోజకవర్గం సత్తెనపల్లిలా అభివృద్ధి చెందాలని ప్రతీ ఒక్కరూ కాంక్షించేలా చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మింప చేశారు. శ్మశానవాటికలను స్వర్గపురులుగా తీర్చిదిద్దారు. నరసరావుపేట నియోజకవర్గంలోని కోటప్పకొండని ఒక ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేశారని తెలిపారు.

ఆహ్వానం..

రాష్ట్ర మంత్రి పరిటాల సునీత శనివారం ఉదయం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి తన కుమారుడి వివాహ తొలి ఆహ్వాన పత్రికను అందజేశారు. పరిటాల సునీత పెద్ద కుమారుడు పరిటాల శ్రీరామ్, జ్ఞానల వివాహం అక్టోబర్ 1న వెంకటాపురం గ్రామంలో జరగనుంది. ఈ మేరకు మంత్రి సునీత.. సీఎంను వివాహానికి ఆహ్వానిస్తూ పత్రిక అందజేశారు.

\- తాడేపల్లి



సీబీప బాస్కెట్ టోర్నీ ప్రారంభం

విజయవాడ స్పోర్ట్స్ : కార్పొరేషన్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2వ ఆదిబాబు, అబ్దుల్, నజీర్ మెమోరియల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ శనివారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమైంది. కార్యక్రమానికి కృష్ణాజిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బీసీఎస్ బోస్, కార్పొరేట్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రేమకుమార్, వి.రాజ్‌కుమార్, మెటిండా, ఆనంద్, ప్రశాంత్ తదితరులుపాల్గొన్నారు.

మొదటి రోజు ఫలితాలు

సీబీప జట్టు, పీబీ సిద్ధార్థ జట్టుపై 46-9, మరో మ్యాచ్‌లో సీబీప జట్టు, కెబిఎన్ కళాశాల జట్టుపై 47-15, నూజివీడు -1 జట్టు, విఎస్ఆర్ఎఫ్‌సి జట్టుపై 33-23 తో, సీబీప జట్టు, గుడ్లవల్లేరు జట్టుపై 46-14తో, నిర్మలా స్కూల్ జట్టు, నలందా జట్టుపై 7-2 స్కోరు తో, నూజివీడు -2 జట్టు సీబీప (సి) జట్టుపై 43-32తో, ఆంధ్రా లయోలా కళాశాల జట్టు, కెబిఎన్ కళాశాల జట్టుపై 43-15 స్కోరుతో, సిబిఎ (సి) జట్టు, నిమ్రా జట్టుపై 34-12 స్కోరు తేడాతో, పివిపి జట్టు, గుడ్లవల్లేరు జట్టుపై 16-14 స్కోరు తేడాతో విజయం సాధించాయి.

వైద్య వృత్తిలో సహనం అవసరం


ఏపీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ ఎ.రవిశంకర్

మంగళగిరి రూరల్: మెడిసిన్ ప్రాక్టీస్‌లో నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్, ఏపీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఎ.రవిశంకర్ చెప్పారు. మండలంలోని చినకాని ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో శనివారం జరిగిన ఎంబీబీఎస్ - 2017 బ్యాచ్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో రవిశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైద్య వృత్తిలో సహనం కలిగి ఉండాలే తప్ప కోపం ఉండకూడదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ ఆరోగ్య సేవల ద్వారా ఏడాదికి 15 మిలియన్ జనాభాకు రూ.1,500 కోట్లు వెచ్చిస్తున్నారని తెలిపారు. వ్యాధులు రాకుండా ముందస్తు అవగాహన పెంపొందిస్తే అంత వెచ్చించాల్సిన అవసరం ఉండదన్నారు. యాంటీబయాటిక్స్‌పై అందరిలో అవగాహన కల్పించాలని, వాటిని విరివిగా వాడకుండా చూడాలన్నారు.తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు నెరవేర్చి ఉత్తమ డాక్టర్లుగా వెలుగొందాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ యాజమాన్యం నర్సరాజు మంతెన, మణి అక్కినేని, సుదర్శనరావు అక్కినేని, ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్ చౌదరి, మెడికల్ సూపరింటెంటెంట్ ఫణిభూషణన్, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, డాక్టర్ మస్తాన్‌సాహెబ్, సీఈవో కోనేరు శ్రీధర్, మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టర్ శివప్రభోద్, ఏవోపీ కిశోర్, పీఆర్వో బొర్రా శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.


సభలో ప్రసంగిస్తున్న రవిశంకర్



బెంజ్‌సర్కిల్‌లో వరుణ్ మోటార్స్‌లో ప్రతిష్ఠించిన పర్యావరణ గణపతి




బీసెంట్ రోడ్డులో విద్యుత్ దీపాలంకరణలో ఉన్న కనకదుర్గ, వినాయకుడు



బీసెంటు రోడ్డులో వినాయకుడు

విచిత్రనాయకులు



జింఖానా గ్రౌండ్‌లో 72 అడుగుల వినాయకుడు

నగరంలో చవితి సందడి

అన్ని పండగల్లో చవితి సందడి వేరు. నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఒకటే సందడి. అన్ని విఘ్నాలకు అధిపతి గణనాధుడ్ని వివిధ ఆకృతుల్లో ప్రతిష్టించారు నగర వాసులు. గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన 72 అడుగుల డూండీ గణపతి విజయవాడకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మహాత్మాగాంధీ రోడ్డులోని చందన గ్రాండ్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి అనాస కాయలతో ఆకృతిని తీసుకొచ్చారు. డూండీ గణేష్‌ను కలెక్టర్ లక్ష్మీకాంతం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ కేశినేని నాని, రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, భవానీపురంలో శివాలయం వద్ద నెలకొల్పిన వినాయకుడ్ని దర్శించుకున్నారు. కృష్ణలంక, రామలింగేశ్వరనగర్‌లో ప్రతి వీధిలోనూ వినాయక పందిళ్లు వెలిశాయి. సీతమ్మవారి పాదాల వద్ద సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్ పర్యావరణ గణపతిని రూపొందించాడు. ఇంతకుముందు కంటే ఈఏడాది మట్టి గణపతుల సంఖ్య బాగా పెరిగింది.



వస్త్రలత వద్ద కొలువుదీరిని గణనాథుడు



సీతమ్మవారి పాదాల వద్ద సైకత శిల్పి బాలాజీవరప్రసాద్ రూపొందించిన మట్టి గణపతి



కృష్ణలంక మెట్లబజార్‌లో గణపతికి పూజలు చేస్తున్న ఎంపీ కేశినేని నాని. పక్కన కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు



పూలబావి వీధిలో...



వట్లూరు వారి వీధిలో...



పూజారి వారి వీధిలో బాల గణపతి

తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారి విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్యకు నగరంలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మాన వేదిక వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్డు కిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. శనివారం ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వెంకయ్య చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, గవర్నర్ ఈఎల్ నరసింహన్ సహా మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలుకగా అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, నరసింహన్‌లు సచివాలయానికి చేరుకున్నారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో చాలాచోట్ల ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ



థింసా గిరిజన నృత్యం



భారీ జెండాలతో అట్టహాసంగా...



WANTED



☞ పెనమలూరు సెంటర్ కారోమోటివ్ నందు వాషింగ్‌బాయ్స్, కార్ మెకానిక్స్, టింకరింగ్ మేస్త్రిలు, హెల్పర్స్ కావలెను. సెల్: 89853 48489, 83285 08205
AJB-398712

☞ Required Males for PVR Cinemas at VJA. Sal: 10,500/- Age: below 27, Qly: 10th - Degree. PVR Cinemas, 4th Floor, MG. Road, VJA-10. Cell : 97008 48252
AJB-398708

☞ Marketing Executives (3 No.s) for Publicity of our website services. M/F with Inter and above. Freshers can Apply. Salary + Incentives. Cell : 81795 87878
AJB-392465

☞ Computer Operator Jobs for Freshers / Females, Free Training Direct Placement Q : Inter / Degree / Diploma (Pass / Fail) Contact : 98481 89218, 73866 08708
AJB-392168

☞ భవానీపురం, Cepro Building Systems (P) Ltd. నందు Sales Executives గా MBA Fresh / Exp. 2 Wheeler గలవారు కావలెను. Sal: Negotiable. 88855 73566, 2415166
AJB-398707

☞ బ్రాండ్ ఇండియా బ్యాంక్ ప్రత్యేకశాఖలో ఫిక్సిడ్ నెలజీతంతో నిరుద్యోగులు, గృహిణులు, రిటైర్డ్ 2వ ఆదాయం కొరకు సంప్ర. సెల్: 94904 84989, 92464 79454
AJB-480

☞ కంప్యూటర్ సర్వీసింగ్ సెంటర్ నందు పని చేయుటకు అనుభవంగల టెక్నీషియన్స్ కావలెను. అర్హతను బట్టి జీతం+అలవెన్సులు ఇవ్వబడును. సెల్: 96401 99995, 96405 99991
AJB-474

☞ ప్రముఖ కంపెనీల ఫ్యాన్లు, వాటర్ గీజర్లు, మిక్సీలు, ఎయిర్‌కూలర్లు, ఎలక్ట్రికల్ అప్లైయన్సెస్ రిపేరు చేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. సంప్ర. సెల్: 94400 14414
AJB-1326

➙ సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు మరియు ఏజెంట్స్ కావలెను. ఫిక్సెడ్ ఆకర్షణీయమైన జీతం. సంప్రం 8999555666, 9000616677
AJG-400912

■ "GST ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ కొరకు" అకౌంటెంట్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ కావలెను. మరియు వ్యాపారసంస్థలకు & అన్ని రకాల వ్యాపారస్థులకు ఇవ్వబడును. సెల్ : 82976 40099
AJO-395456

FLATS FOR SALE

☞ విజయవాడ ఇందిరానాయక్ నగర్, అజిత్‌సింగ్ నగర్ ఫ్లైఓవర్ దిగిన వెంటనే పెట్రోలుబంక్ వెనుకవైపు 2 BHK, 3 BHK కొత్త కన్‌స్ట్రక్షన్ బ్యాంక్‌లోన్స్, 2 లిఫ్టులు, జనరేటర్, కార్ పార్కింగ్ సౌకర్యములతో అమ్మకమునకు సిద్ధముగా ఫ్లాటులు కలవు. సంప్ర. సెల్ : 90143 53734, 77027 03975
AJB-385749

☞ పోరంకి - బందరురోడ్డుకు అతి దగ్గరలో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ కబోర్డ్స్‌తో 1770, 1900, 2200 Sqft. లలో అమ్మకమునకు కలవు. సంప్రం సెల్: 92999 90923
AJB-398575

☞ N/E, 3 B/R, 2 పోర్షన్లు in one Flat, 2 సర్వీసులు, 4 కబోర్డ్స్, 13 వేలు అద్దె వస్తుంది. 850 Sft. 40 లక్షలు, 3rd ఫ్లోర్, బైక్ పార్కింగ్, పటమట సెంటర్, VJA. సెల్: 77806 16700
AJB-1327

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్‌లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్: 99486 43388
AJB-471

తాడిగడప STBC వారి జెడ్‌ద్ కమ్యూనిటీలో గ్రూప్ హౌస్ నందు 2BHK & 3BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు. 9849377033.
AJC-397062

విడిదిల్లు

☞ దుర్గానిలయం (విడిదిల్లు) A/c ఫుల్లీ ఫర్నీష్ అన్ని శుభకార్యములకు అద్దెకు కలదు. పంట కాలువ రోడ్డు, SBI ఎదురు, న్యూ పోస్టల్ కాలనీ, పటమట, VJA. సెల్: 98660 04748
AJB-398662

యాత్రలు

☞ కావేరి పుష్కరం + సంపూర్ణ తమిళనాడు యాత్ర. 40 క్షేత్రాలు, 12 రోజులు. సెప్టెంబరు 10 నుండి. దీపక్ టూర్స్ & ట్రావెల్స్. సెల్: 94943 54500
AJB-473

బిల్డింగ్ అమ్మకం

☞ విజయవాడ వన్‌టౌన్, గున్నాబత్తుల అచ్చయ్య వీధి, రావిచెట్టు సెంటర్, కొత్తపేటలో 240 గజముల G+2 బిల్డింగ్ అమ్మకం. సెల్ : 9433 03 7121
AJB-398656

స్థలము అమ్మకం

☞ విజయవాడ, విజయటాకీసు ఎదురురోడ్డు, కాలేబువారి వీధిలో, # 29-5-1/1, నందు 80 చ.గ.ల కమర్షియల్ / ఇండిస్థలము అమ్మకం. సంప్ర. సెల్: 98499 92707
AJB-475

TO-LET



☞ పటమట, న్యూ పోస్టల్ కాలనీలో అన్ని వసతులతో 3 గదుల పోర్షన్ అద్దెకు కలదు. (శాఖాహారులు మరియు ఉద్యోగస్తులకు మాత్రమే) సెల్: 94401 75488
AJB-398584

☞ పటమటలంక, మసీదు స్ట్రీట్‌లో గ్రూప్ హౌస్ 2100 Sft. డీలక్స్ ఫ్లాట్, 4th Floor, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో, ఫర్నీచర్‌తో (లేక) ఫర్నీచర్ లేకుండా అద్దెకు ఇవ్వబడును. సెల్ : 98490 45509
AJB-398711

☞ టైమ్ హాస్పిటల్ ప్రక్కరోడ్డు, మహాదేవపురం కాలనీ ప్రక్కన, మాణిక్యనగర్ 1వ లైన్‌లో శ్రీసాయి రామ భాస్కరనిలయంలో 2 B/R ఫ్లాట్ అద్దెకు. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో సెల్ : 92461 81779
AJB-398657

TO-LET COMMERCIAL

☞ హనుమాన్‌పేట, గాంధీనగర్, NE కార్నర్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులు, గోడౌన్లు, షాపులకు & గవర్నర్‌పేట గ్రౌండ్‌ఫ్లోర్ ఫుల్లీ ఫర్నీష్ ఈస్ట్‌ఫేస్ అద్దెకు సెల్: 98662 00491, 95151 14704
AJB-102

☞ 2,500 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్ సౌకర్యంతో ఆఫీసులకు/హాస్పిటల్స్‌కు అద్దెకు కలదు. అడ్రస్: మొగల్‌రాజపురం, జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి మాధవరావు వీధి. సెల్: 98487 97111
AJB-177

☞ BRTS రోడ్, తూర్పు, ఉత్తరం ఫేసింగ్ సుమారు 1000 చ.గ. గోడౌన్స్, హాస్పిటల్స్, ఆఫీసులు, కన్వెన్షన్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర. సెల్ : 94403 47666
AJB-464

HOUSE FOR SALE

☞ విజయవాడ, పటమట, రామలింగేశ్వరనగర్, ఈనాడు కాలని 3వ వార్డు 120 చ.గ. తూర్పు ఫేస్ GF, 1st ఫ్లోరు సింగిల్ బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. సెల్ : 73373 79394
AJB-392220

☞ కూచిపూడికి 2 కిలో మీటర్ల దూరంలో పెదసనగల్లు గ్రామంలో 6 సెంట్ల స్థలంలో నిర్మించిన రేకులషెడ్ అమ్మకము. సంప్ర. సెల్ : 94943 18961, 73372 33899
AJB-385890

PLOT FOR SALE

☞ అమరావతి క్యాపిటల్ పరిధిని ఆనుకొని & సీడ్‌యాక్సెస్ రోడ్‌కి ఇరువైపుల 114 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ లోన్ సౌకర్యంతో. రాజేశ్వర్ 77949 91455
AJB-1809

☞ మచిలీపట్నం, గొడుగుపేట, పసుమర్తివారి వీధిలో 480 గ. తూర్పు ఫేస్, స్థలం అమ్మకం. సంప్రదించండి. సెల్ : 92478 42146
AJB-392227

☞ సత్యన్నారాయణపురం, చల్లపల్లి వారి వీధి, దక్షిణం రోడ్‌లో 346 చ.గ. (45 x 68 కొలతలు) ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి. సెల్ : 73861 73789
AJB-463

☞ పటమట, నల్లూరివారివీధి Opp: సరోజినిదేవి హాస్పటల్ 136 చ.గ. స్థలం అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రం సెల్: 84649 63437.
AJB-398701

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/–, 8,200/– మీ సొంతం. సెల్ : 99493 73454
AJB-423

➙ గన్నవరం సాయిదుర్గ బృందావనం LP 16/2011 న 130చ.గ. E-2, W-2, N/W-1 మరియు West 200చ.గ అమ్మకం. వెంచరు ఎంట్రన్స్‌లోనివి. ప్రక్కన కన్‌స్ట్రక్షన్స్ జరుగుచున్నది. 9030115905
AJG-400427

★ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA LP 09/2016/GNT అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. Ph: 9652525050 AJH-11874

COMMERCIAL SPACE

☞ పెనమలూరు సెంటర్‌లో 3000 Sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ for Lease or Rent. బ్యాంక్స్ & సూపర్ మార్కెట్స్ సంప్ర. సెల్ : 94901 95439, 94413 32222
AJB-392177

LAND FOR SALE

★ 2 Acres Agriculture Land, Thotlavalluru Village & Mandal. 100 Mtrs from 30 ft. Road, 1/2 km from 80 ft Road, 25 km from Benz Circle Vja (New Capital) for Sale @ 65 Lakhs. Very Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.
AJV_394974

లీకేజీ సమస్యలా ?

☞ సురక్షా వాటర్ ప్రూఫ్ సొల్యూషన్స్ 100% గ్యారంటీ. శ్లాబ్ క్రాక్స్, వాల్ క్రాక్స్, బాత్ రూమ్స్, వాటర్ ట్యాంక్స్, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్లకు ఎటువంటి లీకేజి అయినా చేయబడును. సెల్ : 99088 59392, 95814 13311
AJB-375798

EDUCATION



☞ Distance, Regular & One Sitting for 10th & Inter (NIOS, APOSS), ITI, Degree, PG, Polytechnic, Diploma. B.Tech, M.Tech, MBA, MCA. ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు. 88850 70701, 97042 58499
AJB-398705

Qualification : ఇంటర్ 35% Any Category, Fee: 15000/- Per year, Kadapa, A.P. Cont. : 7673998888, 8008458245
AJC-397285

TRAINING

☞ ప్రభాస్ కాలేజ్ VJA: DISTANCE లో BA, B.Com, B.Sc., BBA, BHM, MA, M.Com., M.Sc., MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్. DEC-17, Ph: 2532525, 94418 02525
AJB-448

TUITIONS

☞ B.Tech Tuitions - All Branches All Subjects - RAO's Engg Academy, Patamata, VJA-10. Contact : Cell : 90594 21329, 89781 01974
AJB-385893

REPAIRS



☞ ఫ్రిజ్‌లు, A/C లు అన్ని కంపెనీలవి సీనియర్ టెక్నీషియన్స్‌తో గ్యారంటీగా (మీ ఇంటి వద్దనే) రిపేర్ చేయబడును. పాత A/C లు కొనబడును. అమ్మబడును. Cool India Engineers, రాయుడు గారి కాంప్లెక్స్, చర్చిరోడ్, గన్నవరం. సెల్: 98851 88416, 83318 83416
AJB-225

సోఫా రిపేరా ?

☞ అన్ని రకాల సోఫాలు, కంప్యూటర్ ఛైర్స్ గ్యారంటీతో రిపేరు చేయబడును. ఆర్డర్‌పై కొత్త సోఫాలు తయారు చేయబడును. కృపాజ్యోతి సోఫావర్క్స్, పటమట, రామాలయం వీధి, విజయవాడ. సెల్ : 90308 55559
AJB-398557

REAL ESTATE



☞ కనిగిరి ప్రకాశం జిల్లా నందు కేవలం 6 లక్షలకే 22 సెంట్లు భూమి పట్టాదారు పుస్తకము 10 సం. మెయింటెనెన్స్‌తో ఎగ్రిమెంట్ ద్వారా వచ్చే అదనపు ఆదాయం సంప్ర : 95812 70107
AJB-392457

☞ నవ్యాంధ్ర రాజధాని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ & IT పార్క్ దగ్గరలో చెన్నై - కలకత్త హైవే ప్రక్కన నివాసాలకు అనుకొని తక్కువ ధరలో స్పాట్ బుకింగ్‌పై వెంచర్ ఓపెనింగ్ : 27-8-17, సండే సందర్భంగా 5 గ్రా. గోల్డ్ కాయిన్ కలదు. సెల్ : 81210 55998
AJB-398578

➙ విజయవాడ : అమరావతి AP CRDA అప్రూవ్ 114 ఎకల మెగా వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎకల లే అవుట్ మధ్యగా Kaza toll గేట్ నుండి సెక్రటేరియేట్‌కు 164 అడుగుల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్ కలదు). 183&1000 చ.గలలో ప్లాట్స్ & విల్లాస్ 50% LIC Loan సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 8309532223
AJG-400719

వాస్తు

☞ RK వాస్తు విద్వాన్, వాస్తులో మంచి అనుభవం మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : 89905 74488
AJB-392242

DRIVING SCHOOL

☞ మీ సొంత కారు మీద మీ కుటుంబసభ్యుల పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. B.R. ఫండెట్ R.R. డ్రైవింగ్ స్కూల్ సంప్ర : 94412 46637
AJB-444

BUSINESS OFFER

➙ గణేష్ నాగ కుటీర పరిశ్రమ: 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువుల తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898
AJG-400316

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.
- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టుపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే కైరోస్- ద పర్‌సెప్షన్. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'
- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి కైరోస్- ద పర్‌సెప్షన్ అని పేరు పెట్టింది. కైరోస్ అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.



పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in

నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood
hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
చెప్పగలరా? : పాలన

అధునాతన యంత్రంతో ఇంప్లాంట్స్ తయారీ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) దంతాల లోతును అధ్యయనం చేసే అధునాతన యంత్రంతో ఇంపాంట్స్ తయారు చేసుకోవడానికి అవకాశం కలుగుతుందని ఫిన్‌ల్యాండ్‌కు చెందిన ప్లాన్‌మెక్ సంస్థ ఉపాధ్యక్షుడు జొకోనైకాన్ అన్నారు. త్రీడీ వర్షన్‌తో పాటు, దంతాలకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేసే యంత్రాన్ని శ్రీధర్ డెంటల్ ఆస్పత్రిలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆస్పత్రిలో శనివారం విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.


కొత్త యంత్రం తో తీస్తున్న ఇమేజ్

త్రీడీ ఇమేజ్‌తో దవడ పళ్ళను స్కాన్ చేయడంతో పాటు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ద్వారా ఇంప్లాంట్స్ అమర్చేందుకు సర్జికల్ గైడ్‌ను కూడా ఈ యంత్రం ద్వారా పొందవచ్చునన్నారు. సాధారణ యంత్రాల ద్వారా దంతాలకు సంబంధించి సాధారణ స్థితి మాత్రమే తెలు స్తుందని, ప్రస్తుత యంత్రం దంతానికి సంబంధించి ప్రతి అంశాన్ని కొలతలు తీసుకునే సదుపాయం ఉందని తెలిపారు.శ్రీధర్‌రెడ్డి తన ఆస్పత్రిలో ఉన్న అధునిక వైద్య సదుపాయాలను వివరించారు.

బాధితులను ఆదుకోవడం బాధ్యత

లబ్బీపేట స్పోర్ట్స్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకునే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహీం అన్నారు. బీహార్ రాష్ట్రంలో వరదల కారణంగా నిరాశ్రయులైన వారికి యూత్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బ్రెడ్ ప్యాకెట్లను వెల్ఫేర్ సభ్యులు మౌలానా అసబుల్లా ద్వారా శుక్రవారం పంపించారు ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు అబ్దుల్ రహీం తెలిపారు. త్వరలో రాష్ట్ర కమిటీ సలహా మేరకు యూత్ సలహాదారుల మౌలానా హుస్సేన్ స్వయంగా వెళ్లి మరింత సహాయ సహకారాలు బాధితులకు అందజేస్తారని ఆయన తెలిపారు.

సీడబ్ల్యూఎఫ్‌డీ సభను జయప్రదం చేయండి


బీటీఆర్ భవనంలో కరపత్రాన్ని విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

కబేళా : కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీడబ్ల్యూఎఫ్‌డీ) 60వ జాతీయ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ పశ్చిమ కార్యదర్శి ఎస్.సుబ్బారెడ్డి తెలిపారు. విద్యాధరపురం చెరువు సెంటర్ బీటీఆర్ భవనంలో శనివారం జాతీయ సభ వాల్‌పోస్టర్ సీఐటీయూ భవానీపురం కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న విజయవాడ గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు. సీఐటీయూ నాయకులు పెద్దిరాజు, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

షఫీ మృతికి ఏపీయూడబ్ల్యూజే సంతాపం

గాంధీనగర్ : సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి షేక్ షఫీ శనివారం గుండెపోటుతో మరణించారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు పెజ్జోనిపేటలోని నివాసానికి వెళ్లి బౌతిక కాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఆంధ్రప్రభ దినపత్రికలో సుదీర్ఘ కాలం పని చేసి, ప్రస్తుతం కాకతీయ దిన పత్రికకు బ్యూరోగా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, కృష్ణా అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, యూనియన్ సీనియర్ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, దాసరి నాగరాజు, సూర్యకిరణ్ తదితరులు ఉన్నారు.

కార్పొరేషన్ పాఠశాలల్లో వసతులు

మేయర్ కోనేరు శ్రీధర్

వన్‌టౌన్ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న మున్సిపల్ పాఠశాలల్లో మరింత మెరుగైన విద్య, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించటానికి తగిన చర్యలు చేపట్టినట్లు మేయర్ కోనేరు శ్రీధర్ తెలిపారు. పాతబస్తీలోని మౌలానా ఆజాద్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంసీవీ ఉర్దూ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ 20వ వార్షికోత్సవం జరిగింది. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్య కావలసిన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ మైనార్టీలు విద్యపరంగా అభివృద్ధి చెందితేనే అన్ని రకాలుగా అభివృద్ధి సాధించినట్లని, వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, వీటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వంతో పాటు పలు సొసైటీలు కూడా ముందుకు వచ్చి మైనార్టీల అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. కార్పొరేషన్ విద్యా కమిటి చైర్మన్ దేవినేని అపర్ణ, 40వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆసిఫ్, ఎం.వరప్రసాద్, డీవైఈఓ కె.రవికుమార్, కార్పొరేషన్ డీవై ఈవో కె.దుర్గాప్రసాద్, వీఎంసీ పాఠశాల సూపర్ వైజర్లు, సొసైటీ జనరల్ సెక్రటరి షేక్ ఉమర్‌ఆలీ, ట్రెజరర్ ఎస్.కె.కరీముల్లా, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తొలుత విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, యూనిఫాం, బస్‌పాస్‌లతో పాటు ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులకు నగదు అందజేశారు.

బస్సుల నిలిపివేత... ప్రయాణికుల ఇక్కట్లు

పటమట : బీజేపీ నేత ముప్పవరపు వెంకయ్య నాయుడు నగరానికి వచ్చినందున మచిలీపట్నం వైపు నుంచి కానూరు మీదుగా వచ్చే ఆర్టీసీ బస్సులను ఆటోనగర్ గేటు వద్ద నిలిపివేశారు. ప్రయాణికులు అక్కడ నుంచి అష్టకష్టాలు పడుతూ ఇతర వాహనాల ద్వారా గమ్యాలకు చేరు కున్నారు. మిగతా ప్రయాణికులు బస్సుల ఎదుట నిలబడి నిరసన తెలిపారు. బస్టాంట్‌కు సుమారు 5 కిలోమీటర్లలోపె నిలిపివేయడం ఏమిటని ఆర్టీసీ సిబ్బందిని నిలదీశారు.


బస్సులు నిలిపివేయడంతో ప్రశ్నిస్తున్న ప్రయాణికులు

విదేశీ వస్తువుల బహిష్కరణపై అవగాహన



పాతబస్తీలో ర్యాలీ నిర్వహిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు

వన్‌టౌన్ : విదేశీ వస్తువులు బహిష్కరణపై ఎపి రాష్ట్ర స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్య ంలో శనివారం పాతబస్తీ రమణయ్య కూల్ డ్రింక్ సెంటర్ నుంచి పులిపాటి వారి వీధి, చిట్టూరి కాంప్లెక్స్, కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్, సామారంగం చౌక్ వరకు అవగాహన ర్యాలీ జరిగింది.యు.వెంకటరామ రాజు మాట్లాడుతూ స్వదేశీ అంటే దేశభక్తి కలిగి ఉండటం దేశాన్ని రక్షించటం అని అన్నారు. చైనా వస్తువులకు ప్రత్యామ్నాయంగా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని వ్యాపారస్తులకు, వినియోగదారులకు సూచించారు. మన కుటుంబాన్ని, దేశాన్ని కాపాడుకుంటూ చైనా వస్తువుల బహిష్కరణ ఉద్యమంలో పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వాడొద్దు వాడొద్దు చైనా టపాసులు కొనవద్దు కొన వద్దు చైనా అలంకరణ వస్తువులు దించొద్దు దించొద్దు భారత్‌జవాన్ గుండెల్లో తూటాలు చైనా బలు బులతో దేశానికి చీకటి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంచ్ ఆర్గనైజర్ కోట శ్రీకృష్ణభగవాన్, కోకన్వీర్ ఎస్.నరసింహరాజు, యువ ప్రముఖేయమ్ అభిలాష్, కార్యదర్శి హరిష్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు.. పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం : బిహార్‌లో భారీ వర్షాలు కురుస్తుండడంతో కతిహార్ డివిజన్‌లో రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బతింది. దీంతో తూర్పుకోస్తా రైల్వే పరిధి మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేశారు. 27వ తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్ (12515).., 28న గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (12510), గౌహతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు(07150), తాంబరం/చెన్నై ఎగ్మోర్-గౌహతి ఎక్స్‌ప్రెస్(15629).., 29న కామాఖ్య-బెంగళూరు కంటోన్మెంట్ ఎక్స్‌ప్రెస్(12504), గౌహతి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్(12510), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్ (12507).., 30న గౌహతి-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(12516), కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (12552).., 31న గౌహతి-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12514), కామాఖ్య-పూరి ఎక్స్‌ప్రెస్(15644), కన్యాకుమారి-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15905), తాంబరం-డిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్(15929).., సెప్టెంబర్ మూడో తేదీన త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్(12515)లను రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలకు చేరే ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 27న హౌరా-సికింద్రాబాద్ ((07183), త్రివేండ్రం-హౌరా(06515), హౌరా-బెంగళూరు(02502).., 31న హౌరా-త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్(06516) ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 34-00, వంకాయ (గులాబీ) 25-00, వంకాయ (గుండ్రం) 22-00, బెండ కాయలు10-00, పచ్చిమిర్చి-సన్నం 18-00, కాకరకాయలు 10-00, బీర నాటు 16-00, క్యాబేజీ 14-00, క్యారెట్ 42-00, దొండకాయలు 20-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 23-00, గోరుచిక్కుళ్ళు 18-00, దోస 12-00, సొరపెద్ద/చిన్న 10-00/8-00, పొట్ల 12-00 /10-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్ల నాటు 40-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 24-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 26-00, కాప్సికం 42-00, కీరదోస 18-00, ఫ్రెంచ్ బీన్స్ 50-00, ఆ కాకర-110, పెండలం- 20, నిమ్మకాయలు డజను 16-00/14-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 14-00/7-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

సీఎంఏ ఫలితాల్లో

మాస్టర్‌మైండ్స్‌కు ర్యాంకుల పంట

విజయవాడ సెంట్రల్: ఐసీడబ్ల్యుఏ విడుదల చేసిన సీఎంఏ ఇంటర్, సీఎంఏ ఫైనల్ ఫలితాల్లో విజయవాడ మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఘన విజయం సాధించారని మాస్టర్‌మైండ్స్ విజయవాడ బ్రాంచి అడ్మిన్ ఫ్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ (కెఎస్ఎన్), అకడమిక్ ప్రిన్సిపాల్ ఆదిశేషయ్యలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో పి. సౌభాగ్య (హాల్‌టిక్కెట్ నెంబరు-115683) ఆలిండియా 28వ ర్యాంకును సాధించిదని పేర్కొన్నారు. సీఎంఏ ఫైనల్ ఫలితాల్లో వెంకట కృష్ణారావు ఆలిండియా 38వ ర్యాంకు, జి. రవిఆలిండియా 50వ ర్యాంకు సాధించి మాస్టర్‌మైండ్స్ సత్తా చాటారని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, అధ్యాపకులు పాటిస్తున్న నిత్యనూతన బోధనా పద్దతుల వల్లనే ఇన్ని ఆలిండియా ర్యాంకులు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విజయం ద్వారా మాస్టర్‌మైండ్స్ మరే ఇతర విద్యాసంస్థకు అందనంత ఎత్తుకు ఎదిగినట్లు భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

జిల్లాలో యూజీడీ పనులకు రూ. 4,830.75 కోట్లు

విజయవాడ రూరల్ : జిల్లాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ '(యూజీడీ) పనుల కోసం ప్రభుత్వం రూ. 4,830.75 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో యూజీడీ పనులు చేపట్టనున్నారు. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంగుటూరులో యూజీడీ పనులు చేపట్టేందుకు రూ. 3.75 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నూరుశాతం ఓడీఎఫ్ సాధించిన గ్రామాలలో యూజిడి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.


గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
దిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)
చెన్నై	12.35 (ప్రతి రోజు)

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్లు విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, ఆఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకున్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రవర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పుజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్‌ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్ రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శతజయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● దృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ఫ్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్ముకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు

అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

లక్ష్య సాధన దిశగా...


పాత చిత్రం

● వరి సాగు లక్ష్యం 3.30 లక్షల హెక్టార్లు

● 2.99 లక్షల హెక్టార్లలో నాట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాలో వరి సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో 3.30 లక్షల హెక్టార్లలో వరి సాగవుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు 2.99 లక్షల హెక్టార్లలో వరినాట్లు పడ్డాయి. ఇంకా అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ప్రాంతాలలో వరినాట్లు పడతాయని అధికారులు చెబుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో నీరందని పరిస్థితి. రైతు సంఘాల నాయకులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లను ముందస్తుగా పూర్తి చేసే ఉద్దేశ్యంతోనే డెల్టాకు జూన్‌లోనే పట్టిసీమ ద్వారా వచ్చిన గోదావరి నీటిని విడుదల చేశారు. ఈ నీరు ఏలూరు కాలువ చివరికి చేరని కారణంగా, బాపులపాడు, పరిసర ప్రాంతాల్లో వరిసాగు చేసే పరిస్థితి లేదని చెబుతున్నారు. బోర్లలో కూడా ఆశించినంత నీరు లేనందున వాటి పరిధిలో కూడా వరినాట్లు తక్కువగానే వేసినట్లు చెబుతున్నారు, నీరు అందని పొలాల్లో తాజాగా పెసలు వేశారు. భారీ వర్షాలు పడితే పెసర పాడైపోతుందని పెసర సాగు రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువలకు నీరు వదిలి దాదాపు మూడు నెలలు కావస్తున్నా ఇంకా చివరి భూములకు అవసరమైన నీరు అందడం లేదని చెబుతున్నారు.

కాగా వానలు కురిస్తే ఏం చేయాలన్నదానిపై కూడా వ్యవసాయఅధికారులు ముందస్తుగానే పంట ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. రైతులకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. వానలు వచ్చి పొలాలల్లో నీరు నిలిస్తే వాటిని బయటకు పంపేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టడానికి వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది. పంట నష్టపోకుండా కూడా చర్యలు తీసుకుంటున్నారు.

లక్ష్యాన్ని సాధిస్తాం

జిల్లాలో 2.99 లక్షల హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. ఇంకా కొన్ని మండలాల్లో నాట్లు పడుతున్నాయి. 3.20 లక్షల హెకార్టలో వరి సాగు లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. కొన్ని ప్రాంతాలకు నీరు రాక పోయి ఉండవచ్చు. అలాంటి ప్రాంతాలలో ఏం చేయాలన్న దానిపై ముందుగా రైతులకు అవగాహన కల్పించాం. చాలా మంది రైతులు మినుములు, పెసలు విత్తనాలు అడుగుతున్నారని, వాటిని సబ్సిడీపై అందించనున్నాం. డెల్టాను పట్టిసీమ నీరు బాగా అదుకుంది. సాగర్ ఎడమకాలువకు నీరు వస్తే బాగుండేది. **నరసింహులు**

వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు

డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లకు 29,30 తేదీల్లో కౌన్సెలింగ్

డీఈవో దేవానంద రెడ్డి

మచిలీపట్నం-టౌన్ : రేషనలైజేషన్ ప్రక్రియ అనంతరం అదనంగా మిగిలిన, డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లకు ఈ నెల 29,30 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వ హించనున్నట్లు డీఈవో దేవానంద రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్ టీచరు ఉన్న స్కూళ్లలో, డిప్యూ టేషన్‌పై అంగలూరు డైట్, ఎస్ఎస్ఏ, ఐటీ సెల్‌కు నియమించగా ఖాళీగా ఉన్న స్థానాలను, డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లతో భర్తీ చేయనున్నారు. డీఇవో పూల్‌లో 60 మంది ఎస్జీటీలు, ఆరుగురు పీఈటీలు, గణితం స్కూల్ అసిస్టెంట్ ఒకరు ఉన్నారు. వీరికి ఆన్ లైన్ విధానంలో మాన్యుయల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రత్యేక క్రీడలు

రేపు ప్రారంభం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ప్రత్యేక క్రీడలు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 28న హాకీ, వాలీబాల్, కబడ్డీల్లో పోటీలు నిర్వహించనున్నారు. 29వ తేదీ ఉదయం 7 గంటలకు నిర్వహించే ర్యాలీ అనంతరం జాతీయ పతకాలు సాధించిన వారికి సన్మానం జరుగుతుందని క్రీడాప్రాధికార సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలియ జేసింది. అనంతరం ఈ పోటీల్లో విజే తలకు బహుమతి ప్రదానం జరుగుతుందని సంస్థ తెలియజేసింది. పైన పేర్కొన్న క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించాల్సిందిగా జిల్లా క్రీడాశాఖా దికారులు సూచించారు. ఫోన్ నెంబర్లు 8008803116, 08671-2472634.

రేపటి నుంచి 30 వరకు డాక్టర్ విన్సీ రోబో ప్రదర్శన

విజయవాడ (లబ్బీపేట): డాక్టర్ విన్సీ రోబో పని తీరుపై విజయవాడలో ఈ నెల 28 నుంచి 30 వరకు ప్రదర్శన ఇస్తున్నట్లు అపోలో హెల్త్ సిటీ యూరో గైనకాలజిస్ట్ రమా సిన్హా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంత్ హాస్పటల్‌లో 28 నుంచి 30 వరకు అదే విధంగా తిరుపతిలో సెప్టెంబర్ మొదటి వారంలో డాక్టర్ విన్సీ రోబో ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ రోబో పని తీరు సర్జన్లకు, వైద్యులకు, ఆసుపత్రుల నిర్వాహకులకు తెలిపేందుకు డెట్రాయిట్‌కు చెందిన వట్టికటి ఫౌండేషన్, ఇంటుషిప్ సర్జికల్ సంయుక్తంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక బస్సులో ఈ రోవింగ్ రోబో భారతదేశ ద్వితీయశ్రేణి నగరాల్లో పర్యటిస్తుందని తెలిపారు. ఆపరేషన్ చేసే సమయంలో సర్జన్‌కు శరీరంలోని అంతర్ భాగాల దృశ్యం ఉన్న స్థానంలో కంటే పది రెట్లు పెద్దదిగా కనిపిస్తుందని తెలిపారు. కణజాలన్నీ తొలగించేందుకు, వాటిని సరిదిద్దేందుకు సరైన ఉపకరణాలు ఉపయో గిస్తారని ఆమె వివరించారు.

రొయ్యూరు ఇసుక క్వారీలో

తవ్వకాల నిలిపివేత

● కార్మికులు నిబంధనలు పాటించకపోతే క్వారీ మూసివేత

● తహసీల్దార్ భద్రు


రొయ్యూరులో కార్మికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ భద్రు

తోట్లవలూరు : మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని తాత్కాలికంగా శుక్రవారం నుంచి నిలిపివేశారు. 'రొయ్యూరు క్వారీలో అడ్డగోలు దోపిడి' శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం విదితమే. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రెవె

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

న్యూ అధికారులను వివరణ కోరారు. ముందుగా క్వారీలో ఇసుక తవ్వకాలను తహసీల్దార్ భద్రు నిలిపివేయించారు. శుక్రవారం రొయ్యూరు వచ్చి కార్మికులతో సమావేశ మయ్యారు. క్వారీలో ఇసుక లోడింగ్‌కు ఎంత వసూలు చేస్తున్నారో తెలుసుకున్నారు. తాము ఒత్తిడి చేయటం లేదని, ఎక్కువ ఇసుక పోయమని డ్రైవర్లే అదనపు సొమ్ములు ఇస్తున్నట్టు కార్మికులు తెలిపారు. డ్రైవర్ల నుంచి ఎక్కువగా ఎవరూవసూలు చేయవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించినట్టుగా ట్రాక్టర్ ఇసుక లోడింగ్ చేసి నందుకు రూ 300 మాత్రమే తీసుకోవాలని తహసీల్దార్ కార్మికులకు చెప్పారు.

నిబంధనలు పాటించకపోతే క్వారీని పూర్తిగా మూసివే యాల్సి వస్తుందని హెచ్చరించారు. రహదారి మెయింటి నెన్స్‌కి రూ 100 వసూలు చేయమని ప్రభుత్వమే చెప్పిం దని భద్రు చెప్పారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో రామ్‌కుమార్ ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కేన్సర్ వ్యాధి నిపుణురాలు సులోచన


మాట్లాడుతున్న కేన్సర్ వైద్య నిపుణురాలు సులోచన

బెంజిసర్కిల్ : రొమ్ము వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణురాలు సి.హెచ్. సులోచన తెలిపారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో స్త్రీల వక్షోజల సమస్యలు - చికిత్స అంశంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. సులోచన మాట్లాడుతూ మహిళల వక్షోజాలలో వచ్చే గడ్డలు, ఇతర బాధలను కేన్సర్ అని భయపడుతుంటారన్నారు. రొమ్ములో కలిగే వ్యాధులు, గడ్డలు చాలా వరకు సాధారణమైనవేనని తెలిపారు. చాలా మంది మహిళల్లో వక్షోజాలలో హార్మోన్ల లోపం వలన నొప్పి కలుగుతుందన్నారు. రొమ్ము మీద చర్మం ఎర్రగా మారినా, వాచినా, దురద పెట్టినా, చర్మం మందంగా అయినా, గుంటలుగా కనబడినా వైద్యులకు చూపించుకుని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సమరం, మారు, ఓలాస్ గోరా తదితరులు పాల్గొన్నారు.

మిక్‌లో రేపటి నుంచి వర్క్‌షాపు


వర్క్‌షాపు గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మెకానిక్ విభాగం అధ్యాపకులు

కంచికచర్ల : స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 28, 29 తేదీల్లో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మోడలింగ్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ కాంపోజిట్ మెటీరియల్స్ యూసింగ్ యూన్సిఫ్ అంశంపై జాతీయ వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వై. సుధీర్‌బాబు చెప్పారు. వర్క్‌షాపు గోడపత్రికలను శనివారం కళాశాలలో ఆవిష్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, వివిధ రకాల పదార్థాలు, వాటి సామర్థ్యం, గుణగణాలపై పరిశోధన చేస్తున్న అధ్యాపకులకు ఈ వర్క్‌షాపులో ఆధునాతన సాంకేతిక విధానాలను, సాధనాలను పరిచయం చేయనున్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో మెకానికల్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు ఈవర్క్‌షాపులో తమ పేర్లు నమోదు చేసుకో వచ్చునని చెప్పారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుడు రాకేష్ ఫోన్ నెంబరు 95052 66522కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. వర్క్‌షాపు సమన్వయకర్త కె. శ్రీనివాస్, ప్రొఫెసర్లు డాక్టర్ రాజేష్, డాక్టర్ కళాధర్, డాక్టర్ శ్రీనివాససాయి పాల్గొన్నారు.

రామేశ్వరయ్య హత్య దారుణం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ సెంట్రల్ : రైతు సంఘం నాయకుడు రామేశ్వరయ్యను హత్య చేయడం దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. అనంతపురం జిల్లా యల్లమారు మండల సీపీఐ కార్యదర్శి, రైతు సంఘం నాయకుడు రామేశ్వరయ్యను హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పథకం ప్రకారమే రామేశ్వరయ్య, అతని భార్యపై దాడి జరిగిందని అన్నారు. పెత్తందార్ల ఆగడాల నుంచి యల్లమారు మండలం దుగ్గుపల్లి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నేడు

యనమలకుదురు (పెనమలూరు రూరల్) : పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం యనమలకుదురు లోని జడ్పీ పాఠశాలలో నిర్వహించన్నుట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 50 మండలాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	వివేకం
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	సోగ్గాడు
జయరామ్	విఐపి-2
కళ్యాణచక్రవర్తి	మాయమల్
కపర్థి	ఫిదా
నవరంగ్	ఆనబెల్/జెంటిల్‌మన్
నీలిమ	అర్జున్‌రెడ్డి
రాజ్	అర్జున్‌రెడ్డి/విఐపి-2
రామ్‌గోపాల్	అర్జున్‌రెడ్డి
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	వివేకం
స్వర్ణప్యాలెస్	లై
శకుంతల	అర్జున్‌రెడ్డి
శైలజ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాసమహల్	వివేకం
స్వాతి	వివేకం
సౌమ్య	అర్జున్‌రెడ్డి
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	విఐపి-2
యువరాజ్	వివేకం/ఆనందోబ్రహ్మ/నేనేరాజు నేనేమంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్ -	వివేకం/ విఐపి-2/అర్జున్‌రెడ్డి
స్వర్ణలక్ష్మి	అర్జున్‌రెడ్డి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక

పటమట

దుర్గామహల్	అర్జున్‌రెడ్డి
రామకృష్ణ	ఆనందోబ్రహ్మ
వినాయక్	వివేకం
విజయలక్ష్మి (కానూరు)	వివేకం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	వివేకం/ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాస	విఐపి-2/జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	వివేకం
శ్రీచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
శ్రీరామచంద్ర	అర్జున్‌రెడ్డి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	వివేకం

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	అర్జున్‌రెడ్డి
శివకృష్ణ(కొండపల్లి)	వివేకం/ఆనందోబ్రహ్మ

ఊర్వశి ఐనాక్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి

మీరజ్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం

వైస్క్రీన్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ

పీవీఆర్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్‌బెల్, జంటిల్‌మాన్

క్యాపిటల్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జంటిల్‌మాన్, ఖైదీబాండ్, జయ జానకి నాయక, ఆన్‌బెల్, ఫిదా, ది డార్క్‌టవర్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, ఆన్‌బెల్, నేనేరాజు నేనేమంత్రి, జంటిల్‌మాన్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

వెన్‌కాబ్ (రూపాయల్లో)	
ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,01,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,800
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

సిటీ డైరీ

హ్యాపీ సండే
విషయం : హ్యాపీసండే
సమయం : ఉదయం 6 గంటలకు
వేదిక : పున్నమి ఘాట్ వద్ద, భవానీపురం

వైద్య శిబిరం
విషయం : స్వర్ణభారతి ట్రస్ట్‌లో మెడికల్ క్యాంప్ ప్రారంభం
సమయం :ఉదయం 7.30 గంటలకు
వేదిక : స్వర్ణభారతి ట్రస్ట్ ఆత్కూరు

ఉచిత వైద్య శిబిరం
విషయం : ఉచిత వైద్య శిబిరం
సమయం : ఉదయం 9 గంటలకు
వేదిక : శ్రీకర హాస్పటల్, బెంజ్‌సర్కిల్

స్మారకోపన్యాసం
విషయం : ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ క్రిమినల్ లా, మ్యారేజీ అంశంపై స్మారకోపన్యాసం
సమయం : ఉదయం 9 గంటలకు
వేదిక : ఐవి ప్యాలెస్

శోభాయాత్ర
విషయం : పర్యూషన్ పర్వే జైనుల శోభాయాత్ర
సమయం : ఉదయం 9.30 గం.
వేదిక : వన్‌టౌన్ మార్వాడి టెంపుల్ వీధి నుంచి

పర్యటన
విషయం : ఇళ్ల నిర్మాణంపై సీపీఎం బృందం పర్యటన
సమయం : ఉదయం 10.30 గం.
వేదిక : ఎక్సెల్ ప్లాంట్, సింగ్‌నగర్

జయంతి
విషయం : కోట్ల జయభాస్కర్‌రెడ్డి జయంతి
సమయం : ఉదయం 11 గం
వేదిక : ఆంధ్రరత్న భవన్

వార్షికోత్సవం
విషయం : సిద్ధార్థ వాకర్స్ క్లబ్ వార్షికోత్సవం
సమయం: సాయంత్రం 5.30 గం.
వేదిక : సిద్ధార్థ ఆడిటోరియం, మొగల్రాజపురం

బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమావేశం రేపు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రతినెలా నాలుగో సోమవారం నిర్వహిస్తున్న వినియోగదారుల సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్టు బిఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ పీఆర్ బెనర్జీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు చుట్టుగుంటలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో, మిగతా జిల్లాలోని డివిజనల్ ఇంజనీర్ల కార్యాలయాల్లో వినియోగదారుల సమావేశాలు జరుగుతాయన్నారు. వినియోగదారులు ఫోన్ల సేవలలో జాప్యాలు, ఇతరత్రాలోపాలపై పరిష్కారం కోరవచ్చునని తెలిపారు.

పూర్వవిద్యార్థుల అమరావతి చాప్టర్ ప్రారంభం నేడు

మొగల్రాజపురం: ఆంధ్రవిశ్వవిద్యాలయం అమరావతి విభాగం పూర్వ విద్యార్థుల అమరావతి చాప్టర్ ప్రారంభోత్సవ సమావేశం ఆదివారం జరగనున్నట్టు సమన్వయకర్త ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డీజీపీ నండూరి సాంబశివరావు పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు పాల్గొనాలని, సమాచారం కోసం 9866806069 , 9394493399 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

అంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో చీరల వేలం నేడు

గుణదల: అంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో చీరల వేలం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జ్ ఈవో నూతక్కి సాంబశివరావు తెలిపారు. ఆలయంలో హుండీలను దేవాదాయశాఖ అధికారులు, రామవరప్పాడు గ్రామస్తుల సమక్షంలో లెక్కించనున్నట్లు చెప్పారు. చీరలు కొనుగోలు చేసేందుకు ఆసక్తిగల భక్తులు వేలంపాటలో పాల్గొనాలని కోరారు. చీరలు పాడుకున్న భక్తులు నగదు చెల్లించి చీరలు తీసుకెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. సోమవారం ఉదయం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయంలోని హుండీలను గ్రామస్తుల సమక్షంలో లెక్కించడం జరుగుతుందని చెప్పారు. హుండీ లెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తిగల భక్తులు ఎవరైనా పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

శివక్షేత్రంలో కొరియా కార్టూనిస్ట్ జియంగ్ జాసీ పూజలు



మొగల్రాజపురం: దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ కార్టునిస్ట్, పెయింటర్ శ్రీమతి జియంగ్ జాసీ వినాయకచవితి సందర్భంగా మొగల్రాజపురంలోని కొండ మీద ఉన్న శివగిరి క్షేత్రాన్ని సందర్శించి పంచ ముఖ మహా శివలింగానికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు, అష్టాదశ శక్తి పీఠాలకు కుంకుమార్చన చేశారు. క్షేత్ర వ్యవస్థాపకులు మల్లికార్జున శర్మ స్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు.

నిమ్రాలో ఫార్మసీ కౌన్సెలింగ్ రేపు

ఇబ్రహీంపట్నం: నిమ్రా విద్యాసంస్థల ప్రాంగణంలో సోమవారం ఫార్మ్-డి, బి.ఫార్మసీ ఎంసెట్ సింగిల్ విండో-2 కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినేని నారాయణమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ చదవి ఆసక్తి గల విద్యార్థులు రేషన్, ఆధార్ కార్డులు, అన్ని ఒరిజనల్స్ ధ్రువీకరణపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. హెల్ప్ లైన్ కోసం 9010786786 నెంబర్‌కు ఫోన్ చేసి మరింత సమాచారం తెలుసుకోవచ్చునని తెలిపారు.

ఐఎంఏలో ఉచిత మధుమేహ పరీక్షలు నేడు

విజయవాడ సెంట్రల్: చల్లపల్లి బంగ్లా సమీపంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో ఆదివారం ఐఎంఏ హాలులో ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని ఐఎంఏ విజయవాడ కార్యదర్శి డాక్టర్ ఎం.వి. రావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరంలో పరీక్షలు ఉచితంగా చేసి మందులుఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

రేపటి నుంచి సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ పోటీలు

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 28 నుంచి 30 వరకు ఐదవ సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు తెలిపారు. జిల్లా సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు దండమూడి రాజగోపాల్ నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. పోటీలలో సౌత్‌జోన్‌లోని ఏడు రాష్ట్రాల జట్లు పాల్గొంటాయని, లీగ్, నాకౌట్ పద్ధతిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీలలో పాల్గొనే జట్లకు అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని, ఏపీ జట్టుకు స్టేడియంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు పి.బాలమురళీకృష్ణ, ఎస్.రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి స్కూల్ గేమ్స్

లబ్బీపేట స్పోర్ట్స్: జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో 29, 30, 31 తేదీల్లో వివిధ క్రీడాంశాలలో అండర్ 14, 17 విభాగాలలో బాలబాలికల ఎంపికలు జరుగుతాయని జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరి కె.శకుంతలాదేవి తెలిపారు. 29వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో బాక్సింగ్, తైక్వాండో, 30న యోగా, టెన్నికాయిట్ ఎంపికలు జడ్‌పిహెచ్ స్కూల్ నిడమానూరులో 31న హాకి ఎంపికలు ఆంధ్ర జాతీయ కళాశాల రాజాపేట మచిలీపట్నంలో జరుగుతాయని తెలిపారు.

'అతి' ఆంక్షలు...

● అడుగడుగునా ఇబ్బందులు ● వెంకయ్య ర్యాలీతో స్తంభించిన ట్రాఫిక్
● కాన్వాయ్ లేని మార్గాల్లోనూ వాహనాలు నిలుపుదల




ట్రాఫిక్ ఆంక్షల కారణంగా రామవరప్పాడు, ఏలూరు రోడ్డులో నిలిచిపోయిన వాహనాలు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఉపరాష్ట్రపతి హోదాలో తొలిసారిగా విజయవాడలో అడుగుపెట్టారు వెంకయ్యనాయుడు. భారీగా స్వాగత ఏర్పాటు చేసిన ప్రభుత్వం, నగర వాసులకు మాత్రం నరకం చూపించింది. గన్నవరంలోని విమానాశ్రయం నుంచి జాతీయ రహదారి, మహాత్మాగాంధీ రోడ్డు మీదుగా సీతమ్మవారి పాదాల వరకు ర్యాలీ సాగేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఈ మార్గంలోనే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. చివరికి ఖాకీలు చేసిన ఘనకార్యంతో చిన్నచిన్న వీధుల్లోనూ వాహన దారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. వెంకయ్య నాయుడి కాన్వాయ్ విమానాశ్రయం నుంచి జాతీయ రహదారిపైకి రాకుండా పోలీసులు అన్ని మార్గాల్లో వాహనాలను నిలిపివేయడం మొదలుపెట్టారు. వెంకయ్య నాయుడి కాన్వాయ్ బెంజ్ సర్కిల్ నుంచి మహాత్మా గాంధీ రోడ్డులోకి వెళ్తుందని ప్రకటించినప్పటికీ వారధి వద్ద గంటల తరబడి ట్రాఫిక్‌ను నిలిపేశారు. ఏలూరు రోడ్డు నుంచి రామవరప్పాడు వెళ్లే వారికీ ఇదే పరిస్థితి. బందరు రోడ్డు, ఏలూరు రోడ్డులో వాహనాలను ఎటూ కదలనీయక పోవడంతో చిన్నచిన్న గల్లీలు రద్దీగా మారిపోయాయి. కాన్వాయ్ సాగే మార్గంలో నిఘా కోసం పోలీసులు డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు. వెంకయ్య ర్యాలీ వినాయక థియేటర్ వద్దకు వచ్చే సరికి డ్రోన్ ఎండిపోయిన చెట్టు కొమ్ముల్లో చిక్కుకు పోయింది. వెంకయ్య నాయుడి ఉన్న జీపు కాస్త ముందుకు వెళ్లిన వెంటనే ఆ డ్రోన్ కింద పడింది. కాసేపు ఆగితే అది వెంకయ్య తలపై పడేది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎస్పీజీ (స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు) సిబ్బంది దీన్ని గమనించి డ్రోన్లను తీసేయాలని పోలీసులకు గట్టిగా చెప్పారు. తెలుగోడు అత్యున్నత పదవిని అధిరోహించినందుకు స్వాగతం పలకడం మంచిదే, అందుకోసం అవసరం లేకపోయినా ట్రాఫిక్‌ను నిలుపుదల చేయడం ఎంత వరకు సబబని వాహనదారులు పోలీసులపై దుమ్మెత్తి పోశారు.



గవర్నర్ నరసింహన్‌కు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందచేస్తున్న ట్రస్ట్‌బోర్డు సభ్యులు ధర్మారావు,శంకరంబాబు,సూర్యకుమారి, పద్మశేఖర్ తదితరులు

దుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్ నరసింహన్

వన్‌టౌన్/విజయవాడ : ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ శనివారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ సహాయ కార్యనిర్వాహణ అధికారులు అచ్యుతరామయ్య, ప్రసాద్‌లు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు ధర్మారావు, శంకరంబాబు, సూర్యకుమారి, పద్మశేఖర్‌లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక అర్చనలు చేశారు. వేదపండితులు ఆశీస్సులు అందచేశారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు గవర్నర్‌కు అమ్మవారి ప్రసాదం, చిత్రపటాలను బహూకరించారు.

నీతిని చాటే పృధ్వీరాజ్ చౌహాన్



పృధ్వీరాజ్ చౌహాన్ నాటకంలో ఓ సన్నివేశం

విజయవాడ కల్చరల్ : దుర్మార్గులపై ఔదార్యం అనర్థదాయకమనే నీతి సూక్తిని చెప్తూ పృధ్వీరాజ్ చారిత్రాత్మక పద్యనాటకం సాగింది. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం వారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం డాక్టర్ రామన్ ఫౌండేషన్ వారి శ్రీసాయిబాబా నాట్య మండలి బృందం పృధ్వీరాజ్ పద్యనాటకంను ప్రదర్శించింది. డాక్టర్ పి.వి.ఎన్.కృష్ణ రచనా దర్శకత్వంలో సాగిన ఈ నాటిక నటన, అభినయం, వాచకం, పద్యగానం తదితర విషయాలలో చక్కని ప్రతిభను కనబరిచి ప్రేక్షకుల్ని రంజింపజేసింది. ఈ నాటికకు హార్మోనియం - బి.గంగాధర్, కీబోర్డు - రమణ, రంగాలంకరణ - ఎస్.వెంకటరాజు, ఆహార్యం - పి.ఎస్.రెడ్డి బృందాలు సహకరించారు. కార్యక్రమాన్ని సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ ప్రారంభించగా కళాశాల ప్రిన్సిపాల్ కె.గోవిందరాజన్ పర్యవేక్షించారు.

పున్నమి ఘాట్‌లో హ్యాపీసండే

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నగరంలో హ్యాపీసండే కార్యక్రమానికి మరో నూతన ప్రదేశాన్ని వీఎంసీ అధికారులు ఎంపిక చేశారు. గత వారం పటమటలో ఆనంద ఆదివారం నిర్వహించిన కార్పొరేషన్ నేడు జరిగే కార్యక్రమాన్ని పున్నమి ఘాట్లో నిర్వహించనున్నట్టు నగర కమిషనర్ జెనివాస్ తెలిపారు. వన్‌టౌన్, భవానీపురం, విద్యాధరపురం, కబేళా ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. డూండీ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు ఏర్పాటుచేస్తున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులతో పాటు వీఎంసీ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రసరమ్యం.. అన్నమయ్య పద నృత్యం



అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు మధుకిరణ్, అరుణ కల్యాణ్, లోకనాథశర్మ



అన్నమయ్య సంకీర్తనలకు చిన్నారుల నృత్యం

విజయవాడ కల్చరల్ : అన్నమయ్య సంకీర్తనలతో తెలుగు భాషకు జవసత్వాలు వస్తున్నాయని తాళ్లపాక అన్నమాచార్య వంశానికి చెందిన 12వ వారసుడు తాళ్లపాక శేషాదర రవి కుమారాచార్య అన్నారు. మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో మువ్వల గోపాల ఆర్ట్స్ అకాడమీ, ప్రభుత్వ భాషా సాంస్కృతిక సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య పద నృత్య యజ్ఞం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అన్నమయ్య సంకీర్తనలను నాట్యాలకు ఉపయోగించడం వల్ల విద్యార్థులకు ఆ పాటలపై మంచి పట్టు ఉంటుందన్నారు. అనంతరం సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగ శాస్త్రి, ప్రముఖ న్యాయవాది యాబలూరి లోకనాథశర్మ మాట్లాడారు. వివిధ ప్రాంతాలకు చెందిన 36 మంది నాట్యాచార్యులను ఘనంగా సత్కరించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ లలితారావు, ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షుడు రమణారావుకు మువ్వ గోపాల పురస్కారాలను, వేదాంతం రామలింగశాస్త్రి దంపతులు, వేదాంతం పార్థసారధి, వేదాంతం పాండురంగ శర్మ దంపతులకు జీవన సాఫల్య పురస్కారాలను అందజేసి సత్కరించారు. మరో ఆరుగురికి కళాపురస్కారాలను అందజేశారు. సభకు చివుకుల హరిగోపాల్ వ్యాఖ్యాతగా వ్యవహ రించారు. 300 మంది విద్యార్థినీ విద్యార్థులు అన్నమయ్య సంకీర్తనలకు నృత్యాలు ప్రదర్శించారు. నృత్యరూపకాలు ప్రత్యేకార్షణగా నిలిచాయి. సంస్థ నిర్వాహకులు అరుణ కల్యాణి, మధుకిరణ్ పాల్గొన్నారు.

సమాజ హితం.. సి.నా.రె సాహిత్యం



విజయవాడ కల్చరల్ : సమసమాజాన్ని కాంక్షించిన అభ్యుదయ కవి సి.నారాయణరెడ్డి అని తెలుగు విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య ఎస్వీ సత్యనారాయణ అన్నారు. విజయవాడ కల్చరల్ సెంటర్‌లో శనివారం కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సి.నా.రె సాహిత్య వివేచన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవుల మీద ఆయన ముద్ర ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సినారె మానవతావాది అన్నారు. సినారె సాహిత్య వివేచన గ్రంథాన్ని చినుకుమాస పత్రిక సంపాదకులు రాజగోపాల్ పరిచయం చేశారు. గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణచంద్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ శివనాగిరెడ్డి, గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు. సినారె రచించిన నన్ను దోచుకుందువటే పాటను డాక్టర్ డి.విజయభాస్కర్, నాగమణిలు మధురంగా పాడారు.

అండర్-17 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన పావనికి అభినందన

వీరపనేనిగూడెం (గన్నవరం) : రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 ఫుట్‌బాల్ పోటీలకు మండల పరిధిలోని వీరపనేనిగూడెం జడ్పీ హైస్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని కోండ్రు పావని ఎంపికైంది. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ ఛాంపియన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చటంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ ధనియాల నాగరాజు తెలిపారు. శనివారం పావనిని హెచ్ఎం ఏ.వెంకటేశ్వరరావు, సురేష్, సీఆర్‌పి బాలాజీ, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్

హనుమాన్‌జంక్షన్ రూరల్: గ్రామాల్లో మౌలిక వసతులే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. శనివారం బాపులపాడు మండలం కానుమోలులో వివిధ అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలికవసతులు కల్పించటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. అందులో భాగంగానే కానుమోలులో అంగన్‌వాడీభవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణమని వివరించారు.

ప్రారంభోత్సవాలు ఇవే

కానుమోలులో ఎన్ఆర్ఈజీఎస్, 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 800 మీటర్లమేర సీసీ రోడ్లను రూ.29 లక్షల నిధులతో నిర్మించారు.

అలాగే ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రం రూ.7.40 లక్షలు, మరో రూ.7లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించగా, వాటిని ఎమ్మెల్యే వంశీ మోహన్ ప్రారంభించారు. అలాగే బీసీకాలనీలో మరో రూ.20లక్షలతో సీసీరోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటుమాల థెరిస్సా ఆధ్వర్యంలో నిర్వహించగా, రాష్ట్ర రైతు నాయకుడు వేములపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ తట్టి అర్జున్‌రావు, నన్నపనేని చలపతి, మండల దేశం పార్టీ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, అడ్వకేట్ అరిగెల రాజా, ఎస్సీ సెల్ నాయకుడు కాటుమాల గిరివరప్రసాద్ పాల్గొన్నారు.


కానుమోలులో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీ

మత్స్య సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

గన్నవరం: మండలంలో పలు గ్రామాల మత్స్య సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సభ్యులందరూ ఒకే మాటపైకి రావటంతో కొత్త కమిటీలను ఏకగ్రీవం చేశారు. గన్నవరం సొసైటీలో 63 సభ్యులు ఉన్నారు. వీరు తొమ్మిది మందిని సూచించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా జీవరత్నం, ఉపాధ్యక్షుడిగా కాంతారావు, డైరెక్టర్లుగా మద్దాల బసవయ్య, పాతపాటి డేవిడ్‌రాజు, యాదల కోటేశ్వరరావు, మోటుపల్లి సుబ్బారావు, నల్లమోతు ఆశీర్వాదం, చిన్నారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చిక్కవరంలో..

చిక్కవరం సొసైటీ సమావేశం పంచాయతీ కార్యాలయంలో జరిగింది. ఎన్నికల అధికారి బి.పవన్ కుమార్, మత్స్యశాఖ నుంచి వచ్చారు.

సభ్యులందరూ హాజరై ఒకే ప్యానల్ నామినేషన్ దాఖలు చేయటంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. అధ్యక్షుడిగా లాము వెంకటస్వామి, కార్యదర్శిగా పి.రాజు, ఉపాధ్యాయులు జంపన ప్రసాద్, డైరెక్టర్లుగా నువ్వుల నాగమల్లేశ్వరరావు, కలపాల యేసోబు, సామియేల్, కూరాటి శేషుబాబు, తంగెళ్ళమూడి పెద బాలస్వామి కమిటీగా ఏర్పడింది. నూతన కమిటీని టీడీపీ నాయకులు, బ్రహ్మయ్య లింగం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు అన్నే లక్ష్మణరావు, మాజీ సర్పంచ్‌లు హనుమంతరావు, ఇరుగు సుశీల అభినందించారు.


గన్నవరం సొసైటీ కమిటీ..


ఏక గ్రీవం అయిన చిక్కవరం సొసైటీ

అజ్జంపూడిలో...

అజ్జంపూడి మత్స్య సహకార సంఘం ఎన్నికలు టీడీపీ, వైసీపీ మధ్య జరిగాయి. 29 మంది సభ్యులు ఉండగా 16మంది టీడీపీకి, 13 మంది వైసీపీకి సభ్యులు ఉన్నారు. మెజార్టీ టీడీపీకి ఉండటంతో టీడీపీ ప్యానల్ ఎన్నికైంది. అధ్యక్షుడిగా ప్రత్తిపాటి జర్నీయ, కార్యదర్శిగా లూర్ధియాతో పాటు డైరెక్టర్లు ఎన్నికయ్యారు. ఎంపీపీ కవిత మాట్లాడుతూ కమిటీలు చెరువుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులు ఐక్యంగా ఉద్యమించాలి

హనుమాన్‌జంక్షన్: రాష్ట్ర ప్రభుత్వం మార్చి 23న ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే వరకు అగ్రిగోల్డ్ బాధితులంతా సమైక్యంగా ఉద్యమించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర శనివారం సాయంత్రానికి హనుమాన్ జంక్షన్‌కు చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జంక్షన్ నాలుగురోడ్ల కూడలిలో ప్రజల నుద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, మరణించిన వారికి రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జల్లివిల్సన్, కొండా వీరాస్వామి, పడమట నరేష్, కాట్రగడ్డ జోషి, ఉమామహేశ్వరరావు, వణుకూరి సూర్యనారాయణ, శేషగిరిరావు, బాలరాజు, దుర్గాసావిత్రి, పద్మ తదితరులు పాల్గొన్నారు.


జంక్షన్‌లో అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

గన్నవరంలో..

గన్నవరం: అగ్రిగోల్డ్ బాదితులకు న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ ఏజెంట్స్, కస్టమర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్ బాదితులకు న్యాయం చేయాలని కోరుతూ తలపెట్టిన బస్సు యాత్ర శనివారం గన్నవరానికి చేరింది. తొలుత స్థానిక సినిమాహాల్ సెంటర్ నుంచి ప్రదర్శనగా ఎన్టీఆర్ సర్కిల్ వరకూ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతోనే అగ్రిగోల్డ్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని ఆవలంభిస్తుందన్నారు. ప్రజల డబ్బుతో వేలకోట్లు సొమ్ము చేసుకుని వారికి చెల్లించే సమయానికి చేతులు ఎత్తివేయటం దారుణమన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాదితులకు ఇవ్వవలసిన నగదును వెంటనే చెల్లించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ పాలకులు కార్పొరేట్ శక్తులకు మేలు చేకూరేలా విధానాలను అమలు చేస్తున్నారన్నారు. బాదితులకు న్యాయం జరిగేంత వరకూ ఆందోళన కొనసాగిస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆవలంభిస్తున్న విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి కొండా వీరాస్వామి నాయకులు సిహెచ్ రాజేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, ముక్కామల ఉమామహేశ్వరరావు, తాడిశెట్టి రాములు, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, గండికోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

గన్నవరం : విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవటం ద్వారా జీవితంలో ఉన్నత మార్గాలకు వెళ్లవచ్చని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక చైతన్య కళాశాలలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి భాగ్యలక్ష్మీ అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. అందరూ సోదర భావంతో మెలగి చదువులో రాణించాలన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కోర్టు జడ్జి షర్మిళ, ప్రిన్సిపాల్ జి.గోపాల్‌రెడ్డి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మూర్తి పాల్గొన్నారు.


తాడి రంగారావును అభినందిస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్

ఘనంగా తాడి ప్రమాణ స్వీకారం

హనుమాన్‌జంక్షన్: లయన్స్‌క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ గ్లోబల్ నూతన అధ్యక్షుడిగా తాడి రంగారావు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతోపాటు పీఎస్‌టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కూడా జరిగింది. స్థానిక విజయవాడ రోడ్డులోని లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫస్ట్ వైస్ గవర్నర్ ఏ.అన్నపురెడ్డి కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు చేయలేని కార్యక్రమాలను సైతం లయన్స్‌క్లబ్‌ల ద్వారా నిరుపేదలకు సేవలందిస్తున్న లయన్స్ సభ్యులు అదృష్టవంతులన్నారు. లయన్స్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పుట్టగుంట సతీష్‌కుమార్ మాట్లాడుతూ లయన్స్ సేవా సామ్రాజ్యంలో సేవలందించటంలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమానికి కినోట్‌కీపర్‌గా పాస్ట్‌డిస్ట్రిక్ గవర్నర్ వీరమాచినేని రామబ్రహ్మం వ్యహరించారు.

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో వైద్యశిబిరం నేడు

ఉంగుటూరు: ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ వైద్యశిబిరంలో గుండె, నరములు, కీళ్లు, మోకాళ్ల నోప్పులు వ్యాదులకు ప్రఖ్యాత స్టార్ , మణిపాల్ హాస్పటల్స్ వైద్య నిపుణులు గూడపాటి రమేష్, వి.రవికాంత్‌లు రోగులకు వైద్యపరీక్షలలు నిర్వహిస్తారన్నారు.

వాహనం ఢీ కొని వృద్ధురాలి మృతి

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లి బైపాస్ రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో 70 సంవత్సరాలు వృద్ధురాలు మృతి చెందింది. వీరవల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో బైపాస్ రోడ్డులో పెట్రోల్‌బంకు ఎదురుగా రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వృద్ధురాలిని ఢీకొందని తెలిపారు. ఆమె మృతి చెందటంతో ఆమె ఎవరనేది తెలియరాలేదని పోలీసులు తెలిపారు.వృద్ధురాలిని గుర్తించిన వ్యక్తులు వీరవల్లి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీకృష్ణ వివరించారు.

పెరికీడు శ్మశాన వాటికలను అభివృద్ధి చేయరూ?

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం పెరికీడులోని శ్మశానవాటికలను అభివృద్ధి చేయాలని స్థానికులు అధికారులను కోరారు. శనివారం గ్రామస్థులు అధికారులను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తవ్వా హేమేశ్వరమూర్తి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో రెండు వాటికలు ఉన్నాయని,ఒకటి ప్రధాన గ్రామంలోనూ, మరొకటి పెరికీడు వంతెనకు సమీపంలో ఉన్నాయని, ఒక్కొక్క-శ్మశాన వాటికకు రాజ్యసభ సభ్యుడు కె.వి.పి రామచంద్రరావు నిధుల నుంచి రూ.పది లక్షలు మంజూరు అయ్యాయని వారు తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఉంగుటూరు: బుడమేరు ఆధునీకరణ విస్తరణలో భూములు కోల్పోయిన పరివాహక ప్రాంత రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 28న కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఎం. హరిబాబు పిలుపు నిచ్చారు. శనివారం ఉంగుటూరు కౌలు రైతు సంఘం కార్యాలయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయిదేళ్లయినా బుడమేరు ఆధునీకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో భూ నిర్వాసితులు, కౌలు రైతులు, సాను భూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఉంగుటూరు, నందివాడ మండలాల్లోని పుట్టగుంట, మోపర్రు, చేదుర్తిపాడు, కొయ్యగూరపాడు, ఆముదాలపల్లి, ఉంగుటూరు, ఎలుకపాడు,వెల్దిపాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి, శనగల లక్ష్మారెడ్డి , కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ లక్ష్మణ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు, భూనిర్వాసితులు పి.ఆజాద్, కే.రామకృష్ణ బి.రవికుమార్, జే. ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

కె.తాడేపల్లిలో డ్రెయినేజీ వ్యవస్థ మెరుగు

కె.తాడేపల్లి (విజయవాడ రూరల్) : విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తావడేపల్లిలో రూ. కోటితో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచనున్నట్లు జిల్లా పరిషత్ ఇన్‌చార్జ్ ముఖ్య కార్యదనిర్వహణాధికారి (సిఈవో), పశుసంవదర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ (జెడి) డాక్టర్ దామోదరనాయుడు చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని కె.తాడేపల్లి గ్రామాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రెయినేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇస్లావతు జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. చెత్త నుంచి సంపద సృష్టి కోసం ప్రత్యేకంగా వర్మికంపోస్టు యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేయాలని ఇన్‌చార్జ్ సీఈవో సూచించారు. విజయవాడ - విస్సన్నపేట ఆర్ అండ్ బి రోడ్డుకు రెండు వైపులా పక్కా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, గ్రామంలోని పశువుల ఆసుపత్రిని రూ. 25.50 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంతగాని వెంకటేశ్వరరావు, స్థానికులు అలిగినేని శ్రీరామమూర్తి, ఇస్లావతు బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూర్యారు పాలకేంద్రం అధ్యక్షుడిగా కొల్లి

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం కొయ్యూర్యారు పాలకేంద్రం అధ్యక్షుడిగా కొల్లిరంగారావు ఎన్నిక అయ్యారు. గత ఏడాది పాలకేంద్రం కు జరిగిన ఎన్నికల్లో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది నుంచి నాలుగేళ్ల పాటు కొల్లిరంగారావు పాలకేంద్రం అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఆదేశం ప్రకారం ఇప్పటి వరకు కొయ్యూర్యారు పాలకేంద్రం అధ్యక్షుడిగా పనిచేసిన మూల్పూరి ధనకోటేశ్వరరావు ఆయన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఏర్పడిన ఖాళీని కొల్లిరంగారావు ఎన్నిక కావడం ద్వారా నెరవేర్చారు.



తోపుడు బండ్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు

బడ్డీకొట్లు, తోపుడు బండ్ల పంపిణీ

హనుమాన్‌జంక్షన్: లయన్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు రూ.70వేలు విలువ చేసే బడ్డీకొట్లు, తోపుడు బండ్లను పంపిణీ చేశారు. బాపులపాడు, రేమల్లే గ్రామాలకు చెందిన పలువురు నిరుపేదలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు పుట్టగుంట సతీష్‌కుమార్, వీరమాచినేని రామబ్రహ్మం, ఏ.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనం వృథా..!

- ప్రారంభానికి నోచుకోని బాపులపాడు ఫైలెట్‌ప్రాజెక్టు
- తుప్పల్లోనే శిలాఫలకం, పంపుహౌస్, ఫిల్టర్‌బెడ్

(హనుమాన్‌జంక్షన్ రూరల్)

బాపులపాడు ఫైలెట్‌ప్రాజెక్టు నిరుపయోగంగా మారింది. రూ.నాలుగు కోట్లతో నిర్మించిన ఈ పథకం ఫలాతాన్ని ఇవ్వడం లేదు. 2006 మే ఏడున ఫైలెట్‌ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరేళ్ల తరువాత నిర్మాణం పూర్తి అయింది. తాగునీటి అవసరాలు తీరుస్తోందని ఎదురు చూసిన గ్రామస్థులకు ఆ ఎదురుచూపులే మిగిలాయి కాని ప్రారంభం మాత్రం కాలేదు. ప్రధాన కారణం ఫైలెట్ ప్రాజెక్టులో నీరు చేరకపోవడం



తుప్పల మధ్య పంపుహౌస్



చుక్క నీరులేని బాపులపాడు ఫైలెట్‌ప్రాజెక్టు రిజర్వాయర్

వల్లే, అనంతరం గత నాలుగేళ్ల క్రితం రూ.80 లక్షలు మంజూరు చేసి శేరినరసన్నపాలెం సమీపం నుంచి ఏలూరు కాలువలోని నీరు పైప్‌లైన్ ద్వారా ఫైలెట్‌ప్రాజెక్టుకు చేర్చాలని నిధు లు మంజూరు చేశారు. ఆ ప్రకారం ఫైలెట్ ప్రాజెక్టుకు పైపులైనుద్వారా నీటిని తరలించే ప్రక్రియ చేపట్టారు. మోటార్లుద్వారా నీరు తరలించి ఆ నీటిని నిల్వకట్టేందుకు ప్రయత్నించగా చెరువులోని భూమి ఆ నీటిని పీల్చేయడంతో (సీఫేజ్)తో కోట్లరూపాయలు వృథానే అయ్యాయి. దానికోసం సీఫేజ్‌కాకుండా రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉంచేందుకు భూమార్పిడి చేపట్టాలని మరికొన్ని నిధులు కోసం ప్రతిపాదనలు జరిగాయి. భూమిలోని ఒక పొరను తొలగించి ఆ స్థానంలో ఇసుక, బొగ్గు, బంకమట్టితో కప్పితో నీరునిల్వ ఉంటుందని ప్రతిపాదనలు సిద్ధం చేయగా అవి కాగితాలకే పరిమితం అయ్యాయి. కాని కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఫైలెట్ ప్రాజెక్టు మాత్రం ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా ఫైలెట్ ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలని బాపులపాడు వాసులు కోరుతున్నారు.

గణేశాయ నమో నమః

గన్నవరం : మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లో వీధివీధినా వినాయక పందిళ్లను ఏర్పాటు చేసి గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక హిందూ ధార్మిక మండలి ప్రాంగణంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పాల్గొని విశేష పూజలు చేశారు. సమితి కార్యదర్శి తుమ్మల మురళీకృష్ణ, మండవ వెంకట ప్రభాకరరావు, నెక్కలపూడి ఈశ్వరరావు, పాలడుగు నాని, కాట్రగడ్డ రామ్మోహన్, కొనసాని నాగులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో రామాలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. సూరంపల్లిలో గన్నవరం దస్తావేజు లేఖరుల సంఘం గౌరవ అధ్యక్షులు తోటవెంకయ్య, కరుణ దంపతులు పూజలు నిర్వహించారు. మాదలవారి గూడెం, ముస్తాబాద, కొండపావులూరు, కేసరపల్లి, బుద్ధవరం, దావాజీగూడెం, అల్లాపురం గ్రామాల్లో గణనాధుడికి భక్తులు పూజలు చేస్తున్నారు.

వైభవంగా వినాయక చవితి వేడుకలు

హనుమాన్‌జంక్షన్: వినాయకచవితి ఉత్సవాలు హనుమాన్‌జంక్షన్‌లో ప్రజలు సంప్రదాయబద్దంగా నిర్వహించారు. జంక్షన్‌లోని అన్ని ప్రధాన రహదారులలో వినాయకుడి విగ్రహాలను నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. భారతివిద్యాభవన్ విద్యాసంస్థలో వినాయకచవితి పూజలను ఆ సంస్థ అధినేత కేతినీడి జైనేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. పూజా కార్యక్రమాల్లో గ్రామప్రముఖులు సుంకర సుభాష్ చంద్రబోస్, వేమూరి శ్రీనివాసరావు, కేతినీడి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. నూజివీడు రోడ్డు, గుడివాడరోడ్డు, విజయవాడ రోడ్డులలో కూడా వినాయకుని విగ్రహాలను ఏర్పాటుచేసి చవితి పూజలను ఘనంగా నిర్వహించారు.

వాడవాడలా చవితి పందిళ్ళు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి సందర్భంగా మండల పరిధిలో శుక్రవారం ఉదయానికి రంగన్నగూడెం, వీరవల్లి, రేమల్లె, వేలేరు, కానుమోలు, ఆరుగొలను తదితర గ్రామాల్లో చలువపందిళ్ళు వేసి గణేశుడి విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. వీరవల్లిలో గ్రామసర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్, కోడెబోయిన విజయగంగాధర్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రంగన్నగూడెంలో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మట్టివిగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ ఎఫెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ చలువపందిరిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాడవాడలా చవితి వేడుకలు

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు వాడ వాడలా జరిగాయి. మండలంలోని నున్న, పాతపాడు, పి.నైనవరం, అంబాపురం, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి గ్రామాల్లో వాడ వాడలా చవితి పందిళ్లను నిర్వహకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలువ పందిళ్ల వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: మండల వ్యాప్తంగా ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చవితి పురస్కరించుకొని పలు చోట్ల వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఆలయ పండితులు విఘ్నేశ్వరుడి కథను భక్తులకు వినిపించారు. తేలప్రోలు, మానికొండ, పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, ఇందుపల్లి, పొట్టిపాడు, ఉంగుటూరులో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు.

మదర్ థెరెసా స్ఫూర్తితో సేవలందించాలి

హనుమాన్‌జంక్షన్: మదర్‌థెరెసాను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అట్టడుగుస్థాయిలో ఉన్న బడుగు జీవులకు దివ్యాంగులకు సేవలందించాలని బాపులపాడు సహకారసంఘం అధ్యక్షుడు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొల్లివెంకట్రావు అన్నారు. శనివారం మదర్ థెరెస్సా జయంతి వేడుకలను కొల్లివెంకట్రావు ఆధ్వర్యంలో హనుమాన్‌జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివ్యాంగ చిన్నారులకు కొల్లివెంకట్రావు ఆధ్వర్యంలో చేస్తున్న సేవల్లో భాగంగానే ఈ ఏడాది కూడా దాదాపు రూ.50వేలు వ్యయంతో దుస్తులు కుట్టించి దివ్యాంగ చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నుబోయిన శివయ్య, హనుమంతునాగేశ్వరరావు, గంధంనారాయణ, కొల్లిరంగారావు, పెయ్యలనాని, నరహరశెట్టి గంగాధర్‌రావు, సరిపల్లిఅద్భుతరావు, షేక్‌బాషా, మొవ్వాసుబ్బారావు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్‌లో..

హనుమాన్‌జంక్షన్ రూరల్: మదర్‌థెరెసా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మానవతా ఛైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు ఆదిత్య బదిరుల పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంచారు. సామాజిక సేవకురాలు థెరెస్సా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యబదిరుల పాఠశాల నిర్వాహకులు ఆకులవెంకటరమణ, మానవతా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాలలో..

అలరించిన హరికథ

ఉయ్యూరు: కేసీసీ కర్మాగారం సమీపంలో వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్రను భాగవతార్ జగన్మోహనదాస్ హరి కథ గానం వీనుల విందు చేసింది. పరిసర ప్రాంత ప్రజలు తరలివచ్చి వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్రను శ్రద్ధగా విన్నారు.





మాట్లాడుతున్న అధ్యాపకుడు డి.రామకృష్ణ

యువతపై సామాజిక మాధ్యమ దుష్ప్రభావం

ఉయ్యూరు: సామాజిక మాధ్యమం వల్ల యువతకు ప్రయోజనాలతో పాటు దుష్ప్రయోజనాలు కలుగుతున్నాయని మేరీ స్టెల్లా కళాశాల అధ్యాపకుడు డి.రామకృష్ణ అన్నారు. ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజీ అండ్ ఎస్‌జీ కళాశాలలో యువతపై సా మాజిక మాధ్యమం- స్వీయరక్షణ అనే అంశంపై విద్యార్థినులకు నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని పలు విషయాలపై అవ గాహన కలిగించారు. సామాజిక మాధ్యమం వల్ల దుష్ప్రయోజనాలను తెలుపుతూ స్వీయరక్షణ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అసోసియేషన్ కన్వీనర్ వి.ఇందిర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి పంచకర్ల రంగారావు

రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వాలు

కంకిపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, రైతులను నట్టేట ముంచాయని సీపీఎం మండల కార్యదర్శి పంచకర్ల రంగారావు విమర్శించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వాలు మాట మార్చాయని విమర్శించారు. పంట చేతికి వచ్చే సమయానికి రైతు గిట్టుబాటు ధర కల్పించటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వాలు సైతం దళారులతో కుమ్మక్కై రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆరో పించారు. ప్రజా సమస్యలు, రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27న ప్రొద్దుటూరులో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఈడా కోటేశ్వరరావు, డి.సుందరం, వి.శివశంకర్, తాడంకి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ల నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

కానూరు (పెనమలూరు రూరల్): కానూరులో డ్రెయిన్ల నిర్మాణానికి మొదట విడత పంచాయతీ రాజ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.4 కోట్లు మంజూరు చేయడం పట్ల టీడీపీ గ్రామ కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తులసీనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ అధ్యక్షుడు దోనేపూడి రవి కిరణ్ మాట్లాడారు. ఇటీవల ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చేపట్టిన పాదయాత్రలో అత్యధిక శాతం ప్రజల నుంచి డ్రెయినేజీ సమస్యలు వచ్చాయన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మెదటి విడత రూ.4 కోట్లు మంజూరు చేశారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి 25 వేల నుంచి 30 వేల వరకు మెజారిటీ వస్తుందన్నారు. టీడీపీ నాయకులు అన్నే శ్రావణ్ కుమార్, కోసూరి రమేష్, వేగే పూర్ణచంద్రరావు, కొంద్రు కోటేశ్వరరావు, అంగిరేకుల మురళి, మొక్క పాటి సతీష్ పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి ఒకరికి గాయాలు

యనమలకుదురు (పెనమలూరు): బైక్‌పై నుంచి కిందపడి వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. యనమలకుదురుకు చెందిన ఎర్రపోతు కృష్ణకిషోర్ బైక్‌పై కానూరు వైపు వెళ్తూ అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు బలమైన గాయమవడంతో ఆసుపత్రికి తరలించారు. బాధితుడు భార్య పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



నిత్యావసర సరకులు అందజేస్తున్న వెలగపూడి శంకరబాబు



ఉయ్యూరులో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

గణపయ్యలు నిండుగా.. ఊరంతా పండుగ

పెనమలూరు: మండలంలో వాడవాడలా వినాయక చవితి మహోత్సవాలను శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్లలో అనేక స్వరూపాలతో ఉన్న గణనాథుడి మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. పది గ్రామాల్లో అధికారికంగా 107 విగ్రహాలు ఏర్పాటు చేయగా అనధికారికంగా మరికొన్ని విగ్రహాలు ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు విగ్రహాల ఏర్పాటు వద్ద ఉపవాస దీక్షలు చేస్తున్నారు. మండలంలోని ప్రతి శివాలయం, బాబా మందిరం, అమ్మవారి ఆలయాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

అన్నదానానికి నిత్యావసర సరకులు

యనమలకుదురు (పెనమలూరు రూరల్): యనమలకుదురులోని లంబాడీపేటలో బాల గణేష్ భక్త బృందం వారు ఏర్పాటు చేసిన వినాయకుడి చలువ పందిరి వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మ దేవస్థాన కమిటీ సభ్యుడు వెలగపూడి శంకరబాబు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినాయకుడి పందిరి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహణకు రూ.14 వేలు విలువైన బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. నిర్వాహకులు శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈడుపుగల్లు బీసీ కాలనీలో, కంకిపాడు పులి రామారావు నగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎంపీపీ దేవినేని రాజా, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పులి శ్రీని వాసరావు, స్థానికులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులి రామారావు నగర్‌లో, చిన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి హరికృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కొండానాగేశ్వరరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను వైసీపీ నాయకుడు తుమ్మల చంద్రశేఖర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

ఈడుపుగల్లు బీసీ కాలనీలో... సర్పంచ్ షేక్ మాబు సుభాని అధ్యక్షతన జరిగిన వినాయక చవితి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం మంచి పరిణామమని ఎంపీపీ దేవినేని రాజా కొనియాడారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు పుట్టగుంట రవి, ప్రధాన కార్యదర్శి షేక్ షకార్, రవి, రావి సురేష్ కుమార్, కాకుళ్ల సుధాకర్ పాల్గొన్నారు.



ఈడుపుగల్లులో ఎంపీపీ దేవినేని రాజా..



కంకిపాడు పులి రామారావు నగర్‌లో..



ఉయ్యూరు కేసీపీ కర్మాగారం వద్ద సీవోవో దంపతులు

ఉయ్యూరు: పట్టణంలో వాడవాడలా వినాయక చవితి నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాలతో పాటు గ్రామాల్లో పలుచోట్ల చవితి పందిళ్లు వేసి వివిధ ఆకృతుల్లో గణేష్ విగ్రహాలు ఉంచి పూజలు చేస్తున్నారు. పందిళ్లను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇండియన్ బ్యాంకు వెనుక బజార్‌లోని గణేష్ మండపం వద్ద ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కూనపరెడ్డి వాసు తదితరులు సందర్శించి పూజలు చేశారు. కేసీపీ కర్మాగారం వద్ద మండపంలో సీవోవో వెంకటేశ్వరరావు దంపతులు పూజలో పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు అందించిన యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు

వినాయక చవితి పందిళ్లకు యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఐదు అడుగుల మట్టి విగ్రహాలు అందజేశారు. ఉయ్యూరు, కంకిపాడు మండలాల్లో 40 విగ్రహాలు పంపిణీ చేసినట్లు ట్రస్టు చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మట్టి విగ్రహాలు అందజేసిన పందిళ్లను ఆయన సందర్శించారు.

దోమల దండయాత్ర.. ఆసుపత్రిలో రోగులు

పెనమలూరు: మండలంలోని పలు పంచాయతీల్లో అపరిశుభ్రత వాతా వరణం నెలకొని దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. దీంతో దోమల దండయాత్ర చేపట్టడంతో ప్రజలు రోగాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు మురుగు నిల్వలుగా మారాయి. దీంతో దోమలు పెరిగి పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాయి. పెనమలూరు పీహెచ్‌సీలో నిత్యం జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోంది. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. దోమల నివారణకు పంచాయతీలు ఎలాంటి చర్యలు చేపట్టకుండానే చేసినట్లు నమోదు చేసి కార్యదర్శులు జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి అపరిశుభ్రతపై ఆగ్రహం చెందినప్పటికీ పంచాయతీ అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కానూరు, యనమలకుదురు, వణుకూరు, పెనమలూరు గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొందని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్వ్యూలకు బ్యాంకు అధికారుల డుమ్మా

నిరాశ చెందిన దరఖాస్తుదారులు.. ప్రభుత్వంపై విమర్శలు

పెనమలూరు: వెనుకబడిన వర్గాలకు ఉపాధి కల్పించేందుకు వివిధ కార్పొరేషన్ల నుంచి ప్రభుత్వం వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తుండగా, బ్యాంకర్లు సహకరించకపోవడంతో పథకానికి తూట్లు పడుతుందని విమర్శలు వస్తున్నాయి. మండలంలోని పది గ్రామాల్లో అర్హులను గుర్తించేందుకు ఈ నెల 24, 26 తేదీల్లో ఇంటర్వ్యూలు జరుపుతున్నట్లు ప్రకటించారు. 24న ఐదు గ్రామాలకు చెందిన 300 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్పొరేషన్ల అధికారులు, బ్యాంకర్లు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు. 26న శనివారం జరగాల్సిన ఇంటర్వ్యూలకు యనమలకుదురు, కానూరు, పెదపులిపాక, తాడిగడప, పోరంకికి చెందిన 200 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 3 గంటల వరకు ఒక్క బ్యాంకరు కూడా హాజరుకాక పోవడంతో అధికారులు మిన్నకుండిపోయారు. దీంతో దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలు జరుపు తారా? లేదా? అంటూ నిలదీయడంతో చేసేది లేక అధికారులు బ్యాంకర్లను బతిమాలారు. సాయంత్రం 4 గంటలకు కేవలం ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. దాదాపు 200 మందికి పైగా దర ఖాస్తుదారులు వస్తే సమయం ముగిసే సరికి అతి తక్కువ మందిని మాత్రమే ఇంటర్వ్యూలు చేశారు. 180 మందికి పైగా దరఖాస్తుదారులు నిరాశతో అధికారులు, ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వెనుదిరిగారు. ఇంటర్వ్యూల పేరుతో సామాన్య, పేద ప్రజలను మోసం చేయడమేనని తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
5
పెనమలూరు
విజయవాడ • ఆదివారం 27 ఆగస్టు 2017
• పెనమలూరు • కంకిపాడు • ఉయ్యూరు



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 35, వంకాయలు 25/20, బెండకాయలు 10, మిర్చి 19, కాకరకాయలు 10, బీరకాయలు 16, క్యాబేజి 14, క్యారెట్ 43, దొండకాయలు 20, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 18, దోసకాయలు 12, సొర కాయ 10/8, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 40/24, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 25, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 27, కీరదోస 19, బీన్స్ 51, క్యాప్సికమ్ 43, చిలగడ దుంప 28, కొత్తిమీర కట్ట 14/10, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 22, నిమ్మకా యలు డజను 16/14 (చిన్నవి)

ఉత్కంఠగా గొడవర్రు సొసైటీ ఎన్నికలు

గొడవర్రు (కంకిపాడు): గొడవర్రులో ఫిష ర్‌మెన్ సొసైటీ ఎన్నికలు శనివారం హోరా హోరీగా సాగాయి. చివరి క్షణం వరకు నువ్వా నేనా అంటూ ఉత్కంఠ కొనసాగింది. గతంలో అవినీతి జరిగిందంటూ మాజీ అధ్యక్షుడు రాజుపై ఫిర్యాదు చేసిన భాస్కరరావు ఈ ఎన్నికల్లో రాజుతో చేయి కలపడంతో భాస్కర రావు విజయం సాధించారు. గ్రామంలోని ఫిష ర్‌మెన్ సొసైటీ కార్యవర్గం పదవీ కాలం గత ఏడాది పూర్తయింది. అప్పటి అధ్యక్షుడు రాజు పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని కె.భాస్కరరావు, మరికొంత మంది మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు చేసుకుంటూ వచ్చారు. పలుమార్లు జిల్లా అధి కారులు సైతం విచారణ చేపట్టారు. గత మే నెలలో ఫిషర్‌మెన్ సొసైటీకి ఎన్నికలు నిర్వ హించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనివార్య కా రణాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. మళ్లీ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26న గొడవర్రు జడ్పీ హైస్కూల్‌లో ఎన్నికలు నిర్వ హించారు. ఈ ఎన్నికల్లో సీతారామయ్య, రాజు, కె.భాస్కరరావు వర్గాలు పోటీ పడ్డాయి. భా స్కరరావు, రాజు కలిసి సీతారామయ్యపై పోటీ పడ్డారు. కేవలం మూడు ఓట్లతో సీతారామ య్యపై గెలుపొందారు. రాజు, భాస్కరరావుకు కలిపి 67 ఓట్లు రాగా సీతారామయ్యకు 64 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారి పోతురాజు భాస్కరరావును అధ్యక్షుడిగా, ప్ర ధాన కార్యదర్శిగా రాజును ఎన్నిక చేశారు. ఎన్నికల పరిశీలకులుగా బి.అప్పారావు, జి.శ్రీనివాస్, సిహెచ్.సురేష్, ఏఎస్సై రవికు మార్ తదితరులు పాల్గొన్నారు.



ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్న ఎన్నికల పరిశీలకుడు పోతురాజు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పోరంకి (పెనమలూరు): సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు స్థానిక టీడీపీ నేతలు శనివారం అందించారు. యనమలకు దురుకు చెందిన జి.జోగారావుకు రూ.2.5 లక్ష లు, షేక్ కాశీంకు రూ.75 వేలు, కానూరుకు చెందిన కుమ్మరగుంట్ల వీర కుమా ర్‌కు రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీపీ బొర్రా కనకదుర్గ, జడ్పీ టీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్, కానూరు టీడీపీ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్ పాల్గొన్నారు.

జీపు వేలం తేదీ పొడిగింపు

ఉయ్యూరు: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయానికి చెందిన పాత జీపు వేలం పాట తేదీని ఈ నెల 30కు పొడిగించినట్లు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి ఆర్.ఎల్.అన్నపూర్ణ తెలిపారు. 1996 మోడల్ ఏపీ 16 ఎం 466 నంబరు జీపు ఈ నెల 26న వేలం వేస్తున్నట్లు ప్రకటించామని కొన్ని కారణాలవల్ల వేలం తే దీని 30 వరకు పొడిగించినట్లు వివరించారు. పూర్తి వివరాలకు 08676-233841 నంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు.

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

కానూరు (పెనమలూరు): కానూరు సిద్ధార్థ కళాశాల ఎదుట బందరు రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. గుడివాడకు చెందిన మట్టా ఉదయ్ కుమార్, వంశీలు విజ్ఞాన భారతి స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నారు. గుడివాడ నుంచి విజయవాడ వస్తూ కానూరు సిద్ధార్థ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేస్తూ బైక్ హ్యాండిల్ బస్సుకు తగిలి కిందపడ్డారు. విజయవాడ నుంచి కంకిపాడు వెళుతున్న కారు వారిని ఢీకొంది. గాయపడిన ఇద్దరి ని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

కానూరు (పెనమలూరు): కామయ్యతోపులోని డాల్ఫిన్ ఎస్టేట్‌లో వాచ్‌మన్ అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా పెద్దాపురానికి చెందిన మల్లిసెల సతీష్ భార్య దేవిలు బతుకు తెరువు నిమిత్తం కానూరు వచ్చి అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం సతీష్ ఇస్త్రీ చేయడానికి బొగ్గులు తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడని భార్య దేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేశారు.



మదర్ థెరెసాకు నివాళులర్పిస్తున్న నాయకులు



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

మదర్ థెరెసాను ఆదర్శంగా తీసుకోవాలి

కంకిపాడు: మదర్ థెరెసాను ఆదర్శంగా తీసుకో వాల్సిన అవసరముందని మార్కెట్ యార్డ్ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం అన్నారు. మదర్ థెరెసా సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతు బజారులో మదర్ థెరెసా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కష్టాలను ఓర్చి సేవే ప్రధాన లక్ష్యమంటూ థెరెసా చేసిన సేవా కార్యక్రమాలు మరువలేనివ న్నారు. ఎస్టేట్ అధికారి కరుణాకర్, టీడీపీ నాయకులు చిలకలపూడి సత్యనారాయణ, సేవా సంఘం ప్రతిని ధులు తాడితోటి నరసింహారావు, వడ్డాది శ్రీను, ఎం.ఎస్.రాజు, రైతు బజారు సిబ్బంది సికిందర్, సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు మండలంలో..

పెనమలూరు: మండలంలో మంచినేని వెంకటరత్నం చారిటీస్ ఆధ్వర్యంలో మదర్ థెరెసా 107వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. గంగూరులో మదర్ థెరెసా విగ్రహానికి మంచినేని పరమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె గొప్పతనం, దేశానికి అందించిన సేవలను కొనియా డారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించారు. గ్రామానికి చెందిన దివ్యాం గుడికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. పోరంకిలో గంగానమ్మ గుడి వద్ద జరిగిన వేడుకల్లో ట్రస్ట్ చైర్మన్ పరమేష్ మాట్లాడుతూ మదర్ థెరెసా చూపిన బాటలోనే నడవాలని సూచించారు. స్థానిక మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఒక పేదవాడికి టిఫిన్ బండి అందజేశారు. స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కానూరు (పెనమలూరు రూరల్): కృష్ణలంక లోని నిర్మల హృదయ్ భవన్‌లో కానూరు వీఆర్ సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మదర్ థెరె సా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. నిర్మల హృదయ్ భవన్‌లోని వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.



వేలాడుతున్న తీగలు చూపుతున్న స్థానికులు

రేపటిలోగా రుణాల లబ్ధిదారులను ఎంపిక చేయాలి



మాట్లాడుతున్న జడ్పీ ఇన్‌చార్జి సీఈవో సత్యనారాయణ

ఉయ్యూరు: వివిధ కార్పొరే షన్ల రుణాల లబ్ధిదారుల ఎంపిక ఈ నెల 28లోగా పూర్తి చేయకపోతే అధికారులను బాధ్యులు చేస్తామని జిల్లా పరి షత్ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యా లయంలో శనివారం మండల స్క్రీనింగ్ కమిటీ, అధికారుల స మావేశం నిర్వహించారు. లబ్ధిదా రుల ఎంపిక వివరాలు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, ఇతర కార్పొరేషన్ల రుణాలకు లబ్ధిదా రుల ఎం పిక 80 శాతం పూర్తయిందని మిగిలినవి సోమవారం సాయంత్రం 6 గంటల్లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గడువు తేదీ తరువాత అప్‌లోడ్ చేసిన వాటిని అంగీకరించచదన్నారు. దీనికి సంబంధిత అధికారులను బాధ్యులు చేస్తామన్నా రు. కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైయిన్ల పూడిక తీతపై శ్రద్ధ వహించా లని ఎంపీడీవోలను ఆదేశించామన్నారు. జ్వరాలు వ్యాప్తి చెందుతున్న పరిస్థితుల్లో తాగునీరు కలు షితం కాకుండా చూడాలన్నారు. జిల్లాలో 230 బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా ప్రక టించాల్సి ఉందన్నారు. బందరు ఆర్డీవో సాయిబాబు, ఎంపీపీ టి.గంగారత్నం, జడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రాజు, ఎంపీడీవో ఝాన్సీరాణి, వేమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు కుటుంబాల్లో అంధకారం

కుందేరులో విరిగిపడిన దేవుడు చెట్టు, విద్యుత్ స్తంభాలు

ఐదు రోజులైనా పునరుద్ధరించని విద్యుత్ సరఫరా

కుందేరు (కంకిపాడు): శాఖల మధ్య సమన్వయ లోపంతో ఆరు కుటుంబాల్లో అం ధకారం అలుముకుంది. కుందరులోని పంచా యతీ సమీపంలో ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఓ భారీ చెట్టు నేలకొరి గింది. దీంతో పాటు సుమారు ఆరుకు పైగా విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. ప్ర మాదం జరిగిన సమయంలో దేవుడు చెట్టు ఉన్న పాకలో సుమారు 15 మంది నిద్రపోతు న్నారు. భారీ వృక్షం పాకపై పడటంతో అందు లో ఉన్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే ఈ సంఘటన జరిగి ఐదు రోజులైనా విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేసేందుకు వి ద్యుత్ శాఖ అధికారులు ముందుకు రావడం లేదు. తూతూ మంత్రంగా విద్యుత్ స్తంభాలు నిలబెట్టి విద్యుత్ వైర్లు వేయకుండా వదిలే శారు. అదేమంటే భారీ వృక్షం మళ్లీ విరిగి ప డితే విద్యుత్ స్తంభా లు నేల మట్టమవు తాయం టున్నారు. చెట్టు కొట్టించి తమకు సమాచారం ఇవ్వాలని చెబుతున్నారు. ఇప్పుడు ఆ చెట్టు పంచాయతీ కొట్టించాలని విద్యుత్ శాఖ..., కాదు విద్యుత్ శాఖ కొట్టించాలంటూ పంచాయతీ ఇలా ఈ రెండు శాఖల మధ్య ఈ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సుమారు ఆరు కుటుంబాల వారికి గత నాలు గు రోజులుగా విద్యుత్ సౌకర్యం లేదు.

రోడ్డుపైనే భారీ వృక్షం

భారీ వృక్షం విరిగి రోడ్డుపై పడి ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాఫిక్ కు అంతరాయంగా ఉందని పలువురు స్థాని కులు రోడ్డుపైకి వచ్చిన చెట్టు కొమ్మలను కొట్టి రహదారికి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. మిగిలిన కొంత భాగం రోడ్డుకు అనుకొని ఉండటంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని స్థానికులు వాపోతున్నారు.

దేవుడు చెట్టు కొట్టేందుకు ముందుకు రావడం లేదు

సిహెచ్.శేఖర్, కుందేరు కార్యదర్శి

దేవుడు చెట్టు కావడంతో చెట్టు చివరి కొమ్మ లు కొట్టేందుకు కార్మికులు ముందుకు రావడం లేదు. మరోపక్క వినాయక చవితి కావడంతో కార్మికులు సైతం రావడం లేదు. ఆదివారం ఎట్టి పరిస్థితుల్లో చెట్టు కొట్టించి విద్యుత్ సరఫ రా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం.



చెట్టు పడి ఒరిగిపోయిన చలవ చావిడి



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆదివారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న ఆదివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

పొంచి ఉన్న ప్రమాదం...

● వంతెన వద్ద ఏర్పడిన గుంతలు

● వాహనదారుల బెంబేలు

● పట్టించుకోని అధికారులు



పాతరాజరాజేశ్వరి పేట ర్యాంపు సమీపంలో ఎర్రకట్ట వంతెనపై పడిన గుంత



అదే వంతెనపై మరోవైపు పడిన గుంత

పాతరాజరాజేశ్వరి పేట : ఎర్రకట్ట రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇక్కడినుంచి మధ్య, తూర్పు నియోజకవర్గాలకు వెళ్లడానికి ఎర్రకట్ట రోడ్డే ప్రధానమైనది. అదేవిధంగా దుర్గగుడి వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ దృష్ట్యా ట్రాఫిక్‌ను చిట్టినగర్ మీదుగా మళ్లించడంతో, రోజుకు వేలసంఖ్యలో వాహనాలు ఎర్రకట్టరోడ్డుపై ప్రయాణిస్తున్నాయి. ఈరోడ్డు వెడల్పు తక్కువగా ఉండడంతో, ఒకచోట మలుపు ఉండడంతో తరచు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనికి తోడు పాతరాజరాజేశ్వరిపేట ర్యాంపు సమీపంలో వంతెన ఆనుకొని ఉన్న రోడ్డు ఇరుపక్కల పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. మొన్నటివరకు ఒకవైపు గొయ్యి ఏర్పడడంతో, అధికారులు దానికి ఎటువంటి మరమత్తులు చేయకుండా, కేవలం ఒక ముళ్ళకంచెను ఏర్పాటుచేసి వదిలేశారు. ఇప్పుడు అదే వంతెనకు మరోవైపు గుంత ఏర్పడింది. వర్షాలకు రోడ్డు కోసుకుపోతూ, మరింత పెద్దది అయ్యి, గుంత నుంచి కింద ఉన్న కంసాలిపేట ప్రాంతం కనబడుతోంది. ఈ గుంతలు వంతెనకు అటు, ఇటు అంచుల్లో ఉండడంతో వాహనదారులు గమనించలేని పరిస్థితి. తరచూ ఆ రోడ్డులో తిరిగే వారికి మాత్రమే గుంత ఉన్నట్లు తెలుస్తుంది. ఈ గుంత వల్ల వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతోంది. ఎర్రకట్ట మధ్య వంతెనపై ఓ ప్రైవేట్ చానల్ వారు ఇంటర్‌నెట్ వైర్ల లాగడంతో వంతెన ప్రహరీ ధ్వంసం అయి వారాలు గడుస్తోంది. సిమెంట్ పెచ్చులు ఊడి రోడ్డు మీదకు చేరుకున్నాయి. అసలే వెడల్పు తక్కువ ఉన్న ఈ రోడ్డులో ఇవి కూడా అడ్డుగా ఉండి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు, నేతల్లో చలనం లేదని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

భయంగా ఉంటోంది



సత్యనారాయణ, ప్రయాణికుడు

ఎర్రకట్ట రోడ్డులోని గోతులకు భయంగా ఉంటోంది. గుంతలు పడడంతో, వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ప్రమాదాలు జరిగితే తీవ్ర గాయాలయ్యే అవకాశం ఉంది.

గుంత పెద్దది అవుతోంది



శ్రీను, స్థానికుడు

వంతెనకు ఆనుకున్న గుంతలు పెద్దవిగా అవుతున్నాయి. వర్షాలకు మరింతగా లోతుగా తయారవుతున్నాయి. అందులో వాహనాల చక్రాలు ఇరుక్కుని ప్రమాదాలు జరిగే అవకాశముంది.



మదర్‌థెరెసా జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ ఆధ్వర్యంలో మాచవరంలోని గుడ్‌షెర్డ్ సొసైటీ అండ్ హోం ఫర్ ఏజ్డ్‌లో వృద్ధులకు నిత్యావసర సరుకులను శనివారం 46వ డివిజన్ కార్పొరేటర్ త్రిమూర్తిరాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ తదితరులు



పేదలకు టవల్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కనకదుర్గ, బీసీ నేతలు బుద్దా నాగేశ్వరరావు తదితరులు

ఘనంగా మదర్ థెరెసా జయంతి

చిట్టినగర్ : మదర్ థెరెసా జయంతి 'హెల్ప్ ది హోప్ లెస్' సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం కేఎల్‌రావు పార్కు రోడ్డులో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు గుర్రం కనకదుర్గ, ఉమ్మడి చంటి, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుద్దా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లీవిల్సన్ మదర్‌థెరెసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు టవల్స్ పంపిణీ చేశారు. కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు రాధాకృష్ణ, టీడీపీ నేత గుర్రం కొండా, ఎస్ఏఎస్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



థెరెసా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జయలక్ష్మీ

సేవా మూర్తి...

పాతరాజరాజేశ్వరి పేట : ప్రపంచంలోనే సేవామూర్తిగా మదర్‌థెరెసా నిలిచారని కార్పొరేటర్ అల్లు జయలక్ష్మీ అన్నారు. పాతరాజరాజేశ్వరిపేటలోని నూర్ మహమ్మద్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఆమె జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా థెరెసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ జయలక్ష్మీ మాట్లాడుతూ 'ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న' అన్న ఆమె ఆవిధంగానే సేవలు చేసిందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో స్కూలు హెచ్‌ఎం జైనాబ్ బి, ఉపాధ్యాయులు ఆషా, ప్యారీ, నేతలు డి.వి.హరికృష్ణ, తిలక్ పాల్గొన్నారు.



గ్రీనరీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నాగమణి

మరుపిళ్ల చిట్టి పార్కులో గ్రీనరీ

చిట్టినగర్ : ప్రజలకు పూర్తి స్థాయిలో ఆహ్లాదాన్ని అందించేందుకు పార్కును సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు కార్పొరేటర్ నాగోతి నాగమణి అన్నారు. మరుపిళ్లచిట్టి పార్కులో నగరపాలక సంస్థ చేపట్టిన గ్రీనరీని శనివారం ఆమె పరిశీలించారు. పార్కుకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఖాళీ స్థలంలో మొక్కలు నాటుతున్నామన్నారు. ఇప్పటికే సుమారు రూ.10 లక్షలతో పార్కుచుట్టూ ఐరన్ వాల్, పిల్లలు ఆడుకునే వివిధ ఆట పరికరాలు ఏర్పాటు చేశామన్నారు ప్రజలు పార్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఉద్యాన శాఖ సిబ్బంది, టీడీపీ నేతలు ఎన్. రామారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎగుడు దిగుడు చప్టాలతో ఇబ్బందులు

చిట్టినగర్ : 35వ డివిజన్‌లోని పలు వీధుల్లో డ్రెయిన్‌లపై ధ్వంసమైన, ఎగుడుదిగుడుగా ఏర్పాటు చేసిన చప్టాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పీతల కనకయ్యవీధి, జయరామ్‌వీధి, నన్నేసాహెబ్‌వీధి ప్రాంతాల్లో డ్రెయిన్‌లపై నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన చప్టాలు ధ్వంసం కావడం, ఎగుడు దిగుడుగా ఉండడంతో వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్యను అధికారులు, కార్పొరేటర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. దీంతో వృద్ధులు, పిల్లలు అటుగా రాకపోకలు సాగించాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఆయా ప్రాంతాల్లో చప్టాలు సరిచేయించాలని, పాడైన వాటిని మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఏఈ శాంతకుమారిని దీనిపై వివరణ అడగ్గా సమస్య తన దృష్టికి వచ్చిందని త్వరలో సరిచేయిస్తానని పేర్కొన్నారు.



నన్నే సాహెబ్‌వీధిలో అస్తవ్యస్తంగా ఉన్న చప్టా, జయరామ్ వీధిలో...

హమ్మయ్య! మంచినీళ్లొచ్చాయి...

చిట్టినగర్ : మూడు రోజులుగా 35వ డివిజన్ టైలర్‌పేట శ్రీనివాసరావువీధి, దేవదాస్ వీధి, తిరుమలరావువీధిల్లో మంచినీటి సరఫరా లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. 24వ తేదీన రామాలయం రోడ్డులో నగరపాలక సంస్థ డ్రెయిన్‌లో పూడిక పనులు చేపట్టడంతో ఆయా వీధులకు వెళ్లే వాటర్ పైపులైన్ ధ్వంసమైంది. దీంతో మూడు వీధులకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. 25న పండుగ కావడంతో అధికారులు పట్టించుకోలేదు. మంచినీటి కోసం మహిళలు బిందెలతో వాటర్‌ట్యాంక్‌ల వెంట పడాల్సి వచ్చింది. 26వ తేదీన సీపీఎం నేతలు సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ధ్వంసమైన పైపులైన్‌కు మరమ్మతులు నిర్వహించి వాటర్ సప్లయ్‌ని పునరుద్ధరించారు.



పైపులైన్‌కు మరమ్మత్తు చేస్తున్న సిబ్బంది



విద్యాధరపురంలో మొక్కనాటి, నీళ్లు పోస్తున్న టీడీపీ ఫ్లోర్ లీడర్ హరిబాబు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

● టీడీపీ ఫ్లోర్ లీడర్ హరిబాబు

విద్యాధరపురం : కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, రోడ్ల పక్కన మొక్కలు నాటాలని కార్పొరేటర్, టీడీపీ ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు అన్నారు. 'వనం-మనం' లో భాగంగా శనివారం 26వ డివిజన్ పరిధి విద్యాధరపురంలోని షాదిఖానా ఆవరణంలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్‌లో మొక్కలు పెంచడానికి ప్రతి శనివారం 'వనం-మనం' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్కలు నాటి, పెంచడం వల్ల పచ్చదనంతో డివిజన్ ఆహ్లాదంగా ఉంటుందని, ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమం లో కార్పొరేషన్ పార్కు విభాగ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, పార్కు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

మట్టిరోడ్డుతో సమస్య...

పాతరాజరాజేశ్వరి పేట : నగర నడిబొడ్డున ఉన్న 49వ డివిజన్‌లో మట్టిరోడ్డు పైనే ప్రజలు ఇంకా జీవనం సాగిస్తున్నారు. పాతరాజరాజేశ్వరిపేటలో బీరువాల కంపెనీ రోడ్డు చివర ఇంకా మట్టిరోడ్డు దర్శనమిస్తోంది. స్థానికులు దీనిపై పలు మార్లు అధికారులు, నేతల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం కన్పించడం లేదని వాపోతున్నారు. మట్టిరోడ్డుతో తమకు సమస్యగా ఉందని, కనీసం రోడ్డుపై రబ్బీష్ తొలిస్తే, కొంతమేర విముక్తి ఉంటుందని అంటు న్నారు. తక్షణమే అధికారులు రోడ్డుపై రబ్బీష్ తోలించాలని, లేదా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


బీరువాల కంపెనీ రోడ్డు


కొత్తపేట కొటయ్యవీధిలో వినాయకునికి పూజలు చేస్తున్న మహిళలు


ఫైజర్‌పేటలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ పూర్ణమ్మ


కొత్తపేటలో ఉమాపుత్రుడు


వీరాంజనేయ మార్కెట్‌లో...

ఉండ్రాళ్లయ్యా! దండాలయ్యా...

● పలుచోట్ల ఘనంగా వినాయక చవితి

చిట్టినగర్ : పాతబస్తీ పలు ప్రాంతాల్లో వినాయక చవితి కన్నుల పండుగగా జరిగింది. వాడవాడల చలువ పందిళ్ల వేసి, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కేటీరోడ్డు వీరాంజనేయ మార్కెట్ ప్రాంతంలో ఈశ్వర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యం లో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం అన్నదానం నిర్వహించి సోమవారం నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకుడు సురేష్ తెలిపారు.

ఫైజర్‌పేటలో...

పార్వతీపుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఫైజర్‌పేటలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పూర్ణమ్మ, నిర్వాహకుడు పి.దుర్గామల్లేశ్వరరావు, సభ్యులు మర్లోతు సురేష్, వంశీకృష్ణ, పిళ్లా ప్రసాద్, వెంకటేష్, నాగోతి శ్రావణి పూజలు చేశారు.

రావి చెట్టు ప్రాంతంలో...

కొత్తపేట గున్నాబత్తుల అచ్చయ్యవీధిలోని ఉమాపుత్ర దేవాలయంలో ఉమాపుత్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొని పూజలు చేశారు.

కేఎల్‌రావునగర్‌లో...

శ్రీవిఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కేఎల్‌రావునగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలతోపాటు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

కొత్తపేటలో

కొత్తపేట రైన్‌బో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. కొత్తపేట రావిచెట్టు ప్రాంతంలో గణనాథ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

వించిపేటలో...

వించిపేటలోని పలు ప్రాంతాల్లో చవితి వేడుకలు నిర్వహించారు. క్షత్రియ సేవా సంఘం, ఫోరమెన్‌బంగ్లా ఎర్రకట్ట సీతారామ భక్తసమాజం ఆధ్వర్యంలో వేడుకల్లో స్థానికులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

మరుపిళ్ల చిట్టి పార్కు పక్క సందులో...

చిట్టినగర్ చిట్టిపార్కు పక్క సందులో సింహచలం ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

వన్‌టౌన్ : పాతబస్తీ విద్యాధరపురం, భవానీపురం ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో నిర్వాహకులు వివిధ అలంకారాలతో ఉన్న గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పందిళ్లను విద్యుత్ కాంతుల తో మెరిసిపోయేలా ఏర్పాటు చేశారు. ప్రసాదం పంపిణీ చేశారు. పాత బస్తీ శివాలయంవీధి, భవన్నారాయణవీధి, పూలబావి, పూజారివీధి, బ్రాహ్మణ వీధి, సమ్మెటవారి వీధి, వడ్డూరివారి వీధి, కందులవారి వీధి, కోమలవిలాస్ సెంటర్, వస్త్రలత ప్రాంగణాలు, తారాపేట, కృష్ణవేణి వస్త్ర మార్కెట్ ప్రాంగణం, రామ్‌గోపాల్ వీధి, చల్లంరాజు వారి వీధి, పులిపాటివారి వీధుల్లో వివిధ రకాల గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న మట్టి విగ్రహం...

పూజారివారి వీధిలోని ఏర్పాటు చేసిన ఐదు అడుగుల బాలగణపతి స్వామి మట్టి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. విద్యాధరపురం కామకోటినగర్, ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు, భవానీపురం శివాలయం సెంటర్, నేతాజీస్కూల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో చవితి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో ఎంపీ కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్‌మీరా, మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, జనసేన నేత పోతిన వెంకటేమహేష్, కొరగంజి శేఖర్‌బాబు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొరగంజి జగన్ పాల్గొన్నారు.


పాతబస్తీలో మట్టితో చేసిన గణపతి విగ్రహం

గట్టు వెనుక...

కబేళా : గట్టువెనుక ప్రాంతంలో పలుచోట్ల వినాయక వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 29వ డివిజన్‌లో బ్రహ్మయ్య కాలనీ వద్ద వినాయక సేవా సమితి సభ్యురాలు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ముఖ్య అతిధిగా పాల్గొని సంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ వినాయక చవితి అని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మైలవరపు కృష్ణా రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు. రాము క్వారీలో శ్రీవిఘ్నేశ్వర సేవా సమితి తరఫున వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత నేతలు డి.చక్రవర్తి, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రోటరీనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకల్లో కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బి.శివ పాల్గొన్నారు. మిథిలా నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో, ఐరన్ యార్డు వద్ద గల రామాలయంలో, హెచ్‌బీ కాలనీలో కనకమహాలక్ష్మి భక్త బృందం అధ్యక్షుడు తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భక్తులు వందలాదిమంది పాల్గొన్నారు. కార్యక్రమంలో .భాగ్యరాజు పాల్గొన్నారు.

కేదారేశ్వరపేటలో...

కేదారేశ్వరపేట (పాతరాజరాజేశ్వరి పేట) : వినాయకచవితి సందర్భంగా 41, 48, 19, 50 డివిజన్‌ల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. పాతరాజరాజేశ్వరిపేట, కంసాలీపేట, పూర్ణానందంపేట, పెజ్జోనిపేట, కేదారేశ్వరపేట ప్రాంతాల్లో వినాయకచవితిని వైభవంగా జరుపుతున్నారు. కేదారేశ్వరపేట మొదటిలైన్‌లో చంటి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం ఆకట్టుకుంటోంది. రెండో లైన్‌లోని విగ్రహం కూడా ఆకట్టుకుంటోంది. నాలుగు డివిజన్‌ల్లో దాదాపు 50కి పైగా చవితి పందిళ్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.


కేఎల్‌రావునగర్‌లో...


పాతబస్తీలో వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి


కేదారేశ్వరపేట మొదటిలైన్‌లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం


ఊర్మిళనగర్‌లో కార్పొరేటర్ సంధ్యారాణి


రాము క్వారీ వద్ద వినాయక వేడుకల్లో టీడీపీ నేతలు



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదివారం నగరంలో ఉండరు. కాకినాడ మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి వెళ్తారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం



అంధకారంలో ఉన్న ఉడాకాలనీ ప్రధాన రహదారి



విద్యుత్ స్తంభాలకు లైట్లు వేయని వైనం

కొత్త స్తంభాలు వేశారు... లైట్లు మరిచారు

● అంధకారంలో ఉడా కాలనీ ప్రధాన రహదారి

పాయకాపురం : ఉడాకాలనీ ప్రధాన రహదారి అంధకారంగా మారింది. అటుగా వెళ్లాలంటేనే స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. ఒకపక్క వీధికుక్కలు, మరోపక్క విష సర్పాల సంచారం తో భయం వేస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన రహదారిలో విద్యుత్ శాఖ మూడునెలల క్రితం స్తంభాలు తొలగించిన కొత్త వాటిని ఏర్పాటు చేసింది. వాటికి లైట్లు వేయకుండా సిబ్బంది వెళ్లిపోయారు. ఆ విషయాన్ని నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రధాన రహదారి అంధకారమైంది. దీంతో మందుబాబులు చేరి రోడ్ల పక్కన మద్యం తాగుతూ అల్లర్లు సృష్టిస్తున్నారని, పోలీసులు ఇటు వైపు బీట్లు నిర్వహించాలని కోరుతున్నారు.



రైల్వేట్రాక్ రోడ్డులో కూరుకు పోయిన వాటర్ ట్యాంకర్

ఆఘమేఘాలపై తవ్వేశారు...

తూ తూ మంత్రంగా పూడ్చారు..

● రైల్వేట్రాక్ వద్ద ప్రమాదకరంగా రోడ్డు

అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్ లెనిన్‌సెంటర్ పరిసర ప్రాంతాల్లో కుళాయిల నుంచి బురదనీరు సరఫరా కావడంతో పైప్‌లైన్ల లీకేజీ గుర్తించేందుకు వాటర్‌వర్క్స్ అధికారులు రైల్వే ట్రాక్ వద్ద ప్రధానరోడ్డులోని పలు ప్రాంతాల్లో గోతులు తీయించారు. యార్డురోడ్డులో జీప్లస్‌త్రీ గృహసముదాయాల వద్ద లీకు గుర్తించారు. సంబంధిత ప్రాంతంలో కొత్తపైపులైన్లను ఏర్పాటు చేస్తున్న వారు ఇతరప్రాంతాల్లో తవ్వించిన గోతులను పైపైన మట్టి వేసి పూడ్చించారు. దీంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృంగిపోయాయి. ఫలితంగా శనివారం నీటి సరఫరా చేసేందుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ గోతులో దిగబడిపోయింది. పెద్దగొయ్యి కావడంతో మరో వాహనం సాయంతో బయటకు తీశారు. ప్రధాన రోడ్డుపై తవ్విన గోతులను పటిష్ఠంగా పూడ్చి రోడ్డుకు మోక్షం కల్పించాలని స్థానికులు కోరుతునారు.



నూజివీడు రహదారి పక్కన గుర్రపు డెక్కతో నిండిన అవుట్ ఫాల్ డ్రెయిన్

గుర్రపు డెక్కతో అవుట్ ఫాల్ డ్రెయిన్

పాయకాపురం : నగర శివారుల్లోని అవుట్‌ఫాల్ డ్రెయిన్ గుర్రపుడెక్కతో నిండి పోయింది. కాల్వపై విపరీతంగా గుర్రపు డెక్క పేరుకు పోవడంతో మురుగు నిలిచిపోతోంది. దీంతో దోమలు వ్యాపిస్తున్నాయని, కాల్వ నుంచి దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ప్రధానంగా కాల్వకు పక్కనే ఉన్న కండ్రికకాలనీ వాసులు ఈ సమస్య ఎదుర్కొంటున్నారు. ఫిర్యాదు చేస్తే పారిశుధ్య సిబ్బంది తాత్కాలికంగా వాటిని తొలగిస్తున్నారని, గుర్రపు డెక్కతోపాటు, చెత్తాచెదారం కూడా పేరుకు పోతోందని స్థానికులు అంటున్నారు. స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఘనంగా అశ్వత్థనారాయణ

కల్యాణోత్సవం

సత్యనారాయణపురం : శ్రీనింబలక్ష్మి సమేత అశ్వత్థనారాయణ (రావి, వేప చెట్టు కలయికల) కల్యాణోత్సవం శనివారం శాస్త్రోక్తంగా జరిగింది. సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ సమీపంలోని సిమెంటు ఫ్యాక్టరీ ఎదురుగా రావి, వేప చెట్టు పూజా స్థలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ విద్యాధరకృష్ణ అధ్యక్షుడు ఎం.నాగరాజు, మమత దంపతులతో కల్యాణాన్ని కప్పగంతుల పవన్‌కుమార్‌శర్మ, గార్లపాటి ఫణికుమార్ శర్మ చేయించారు. అనంతరం నాగరాజు మాట్లాడారు. 1500మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో గార్లపాటి విజయకుమార్, క్లబ్ కార్యదర్శి శివప్రసాద్, శంకరమంచి మధుబాబు, తిరుపతిరావు పాల్గొన్నారు.



భక్తులకు అన్నసంతర్పణ చేస్తున్న నాగరాజు, క్లబ్ సభ్యులు



శ్రీవిజయ బజాజ్ షోరూం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా సతీమణి సుజాత, పక్కన కార్పొరేటర్లు, షోరూం నిర్వాహకులు

సింగ్‌నగర్‌లో బజాజ్ షోరూం ప్రారంభం

అజిత్‌సింగ్‌నగర్ : రోజు రోజుకు విస్తరిస్తున్న శివారు ప్రాం తాలు నగరానికి దీటుగా మారాయని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సతీమణి సుజాత అన్నారు. అజిత్‌సింగ్‌నగర్ కొత్తడాబాల సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిజయ బజాజ్ షోరూంను ఆమె శనివారం ప్రారంభించారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు పిరియా జగదాంబ, వీరమాచనేని లలిత, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దివి ఉమా, వరుణ్ మోటార్స్ ఈడీ సత్యనారాయణ, ఫైనాన్స్ జీఎం సాంబశివరావు, రికవరీ సీఆర్ఎం శ్రీనివాస్, మేనేజర్ ఆర్.అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు షోరూంలో వాహనాలు కొనుగోలు చేసిన వారికి ఐదు లీటర్ల పెట్రోల్‌తోపాటు హెల్మెట్ ఆఫర్‌గా ఇస్తున్నట్లు విజయ బజాజ్ షోరూం అధినేత కృష్ణారెడ్డి తెలిపారు.

వర్షంతో రోడ్లు జలమయం

సత్యనారాయణపురం :

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో ఆహ్లాదం కలిగించింది. వర్షంతోపాటు ఈదురు గాలి కూడా వీయడంతో పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగి పడ్డాయి. పలురోడ్లు జలమయమయ్యాయి.

ఎస్ఎన్‌పురం నర్రావారి వీధిలో...



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : గవర్నరుపేటపరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం ఉదయం గం.7.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీమోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అట్లా రత్తయ్యవీధి, ప్రకాశంరోడ్డు, మసీదురోడ్డు, ఛాయా హోటల్ ఏరియా, శివాలయం వీధి, గోపువారివీధి, గోపాలరెడ్డిరోడ్డు, క్యానంవారివీధి, కాజపున్నయ్యవీధి, అలీబేగ్ వీధి, ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఏరియా, దూబగుంటవారివీధి, మేరీ వీధి, చెట్లబజార్ తదితర ప్రాంతాల్లో నిర్దేశించిన సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.


45వ డివిజన్ పార్కు సెంటర్‌లో విఘ్నేశ్వరా ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బొండా ఉమా, కార్పొరేటర్ రవికుమార్


సింగ్‌నగర్‌లో యువకులతో కలిసి గణనాథుడికి పూజలు చేస్తున్న డిప్యూటీ మేయర్ వెంకటరమణారావు


రాజీవ్‌నగర్‌లో పూజలు చేస్తున్న రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా

గణేష్ మహారాజ్‌కి జై..

● ఘనంగా చవితి వేడుకలు ● ఆధ్యాత్మిక శోభతో కాలనీలు


సీతారామపురం జంక్షన్‌లో వేమూరి జగన్నాథరావు ఆధ్వర్యంలో...


కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సీతారామకల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం


కేదారేశ్వరపేట మొదటిలైన్‌లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం

అజిత్‌సింగ్‌నగర్ : గణేష్ మహారాజ్‌కి జై.. నినాదాలతో శివారు ప్రాంతాలు మార్మోగుతున్నాయి. అజిత్‌సింగ్‌నగర్, వాంబేకాలనీ కూడళ్లలో యువకులు, మహిళలు కమిటీలుగా ఏర్పడి గణనాథుడి ఉత్సవాలు నిర్వహిస్తునారు. లూనా సెంటర్, విజయ దుర్గానగర్, బుడమేరు మధ్యకట్ట, దేవినగర్, రామకృష్ణాపురం ప్రాంతాల్లోని పందిళ్లలో డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు ప్రత్యేక పూజలు చేశారు. వాంబేకాలనీ సీ బ్లాకు వద్ద కంచి ధనశేఖర్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం ప్రారంభించారు. శివారు ప్రాంతాలు ఆధ్యాత్మికశోభ సంతరించుకున్నాయి.

పాయకాపురంలో...

పాయకాపురం : పాయకాపురంలో కుల, మతాలకు అతీతం గా యువత చవితి పందిళ్లు ఏర్పాటుచేసి భక్తి, శ్రద్ధలతో పూజలు చేశారు. రాజీవ్‌నగర్, ఎల్‌బీఎస్‌నగర్, కండ్రికకాలనీల్లో పందిళ్లలో వినాయక విగ్రహాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా, దేశం నేతలు కోగంటి రామారావు, కార్పొరేటర్లు నెలిబండల్ల బాలస్వామి, నందెపు జగదీష్, పైడి తులసి, పి.జగదాంబ పలు పందిళ్లలో పూజలు చేశారు.

44, 45 డివిజన్‌ల్లో...

మధురానగర్ : మధురానగర్ పార్కు సెంటర్‌లో విఘ్నేశ్వరా ఆటోస్టాండ్ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే బొండా ఉమా పాల్గొన్నారు. పిల్లలకు ఇష్టమైన పండగ ఇదేనన్నారు. అనంతరం వీవీనరసరాజు రోడ్డులో, ఇందిరాకాలనీలో, మస్తాన్‌రావు రోడ్డులో, పప్పులమిల్లు సెంటర్‌లో, ఎంఆర్ అండ్ ఎఫ్‌ఎఫ్‌సీ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు. 44వ డివిజన్‌లో భానునగర్, లక్ష్మీనగర్, గులాబీతోట ప్రాంతాల్లో కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

సత్యనారాయణపురంలో...

సత్యనారాయణపురం : వినాయక చవితి సందర్భంగా సత్యనారాయణపురంలో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. ప్రతి కూడలిలో పందిళ్లు వేసి విఘ్నేశ్వరునికి పూజలు చేశారు. సత్యనారాయణపురం, బావాజీపేట, దుర్గాపురం, ముత్యాలంపాడు, శ్రీనగర్‌కాలనీలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణపురం రామ మందిరంవీధిలో చిలువేరు శ్రీను ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో, ముత్యాలంపాడు యూత్ ఆధ్వర్యంలో చల్లపల్లివారివీధిలో, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రత్న పార్కు వద్ద కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సీతారామ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పలు డివిజన్లలో...

విజయవాడ సెంట్రల్ : మధ్య నియోజకవర్గంలోని పలు డివిజన్లలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గవర్నర్‌పేట, సూర్యారావుపేటల్లో గణేష్ ఉత్సవ కమిటీ, యువజన సంఘాలు ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువున్న గణనాథుడ్ని దర్శించుకునేందుకు నేతలతోపాటు భక్తులు అధిక సంఖ్యలో బారులుదీరారు. బీసెంట్‌రోడ్డులో వర్తక సంఘం ఏర్పా టు చేసిన గణనాథుడ్ని దర్శించుకునేందుకు వ్యాపారులు, కస్టమర్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు, సూర్యారావుపేటలోని ఎంవీఆర్ అపార్టుమెంటులో ఏర్పాటు చేసిన మండపాలు, సీతారామపురంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను భక్తులు దర్శించారు. సీతారామపురంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిరిని అర్బన్ తెలుగు యువత అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


గులాబీతోటలో కార్పొరేటర్ మల్లిఖార్జునయాదవ్ తదితరులు


వాంబేకాలనీలో పూజలు చేస్తున్న యువకులు

కేదారేశ్వరపేటలో...

కేదారేశ్వరపేట (పాత రాజరాజేశ్వరి పేట) : వినాయకచవితి సందర్భంగా 41, 48, 19, 50 డివిజన్‌ల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. కేదారేశ్వరపేట కంసాలీ పేట, పూర్ణానందంపేట, పెజ్జోనిపేట, ప్రాంతాల్లో వినాయకచవితిని వైభవంగా జరుపుతున్నారు. కేదారేశ్వర పేట మొదటి, రెండోలైన్‌లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. మొదటిలైన్‌లో చంటి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నాలుగు డివిజన్‌ల్లో దాదాపు 50కి పైగా చవితి పందిళ్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్ ఆదివారం ఉదయం నగరంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు



కరెన్సీనగర్‌లో



చవితి పందిరి వద్ద భక్తుల సందడి



రామలింగేశ్వర నగర్‌లోని వినాయకుని పందిరి వద్ద పూజలు నిర్వహిస్తున్న దేవినేని అవినాష్



గాయత్రీనగర్‌లో వినాయకుడి విగ్రహం

మహా గణపతిం మనసా స్మరామి..

వాడవాడలా చవితి వేడుకలు

పటమట:
వినాయక చివితి పర్వదినాన్ని పురస్కరించుకుని వాడవాడలా విన్యాక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తొలుత శుక్రవారం తెల్లవారు జాము నండి వర్షం కురవడంతో ఆయా డివిజన్లు, కాలనీలలో స్థానికులు కమిటీలుగా ఏర్పడి ఏర్పాటు చేసుకున్న పందిర్ల వద్ద అవస్థలు పడ్డారు. కాస్త వర్షం తెరిపించిన తరువాత పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. రాజకీయ నేతలు ఆయా పందిర్లను సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. యువనేత దేవినేని అవినాష్ పటమటలోని డొంకరోడ్డు, పంటకాల్వరోడ్డు, రామలింగేశ్వర నగర్, తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయకుని పందిర్లను సందర్శించి పూజలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆళ్ళ చెల్లారావు, కొరివి చైతన్య (వర), శేటికం దుర్గాప్రసాద్, ఊకోటి రమేష్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

● అయ్యప్పనగర్‌లోని హనుమాన్ పేటలో అయ్యప్పనగర్ అసోసియేషన్ అధ్యక్షుడువెంకటేశ్వరరావు, టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, వెంకట రామయ్య (బుజ్జి), ఉమాశంకరరెడ్డి, వై. బాలకృష్ణ, టి. శంకరరెడ్డి, తమ్మా శేషారెడ్డి, గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● యువజన చైతన్య ఆధ్వర్యంలో 9వ డివిజన్‌లోని వివేకానంద కాలనీలో జరిగిన వేడుకల్లో అర్బన్ తెలుగు యువత అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీను పాల్గొని పూజలు నిర్వహిలచారు. యువజన చైతన్య వేదిక అధ్యక్షుడు బెజవాడ నజీర్, సభ్యులు పాల్గొన్నారు.

మొగల్రాజపురం : గాయత్రీనగర్ భక్త సమాజం ఆధ్వర్యంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయర్ కోనేరు శ్రీధర్ , కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తదితరులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. రెండో రోజు శనివారం కార్యక్రమాల్లో ప్రసాద్, ఆర్.శివయ్య, సూరపనేని వెంకటేశ్వరరావు, కోటేశ్వరరాఉవ, మురళీ తదితరులు పాల్గొన్నారు. కరణంగారి వీధిలో బద్రి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కార్పొరేటర్ బొప్పన భవకుమార్ తదితరులు వచ్చి పూజలో పాల్గొన్నారు. రావిచెట్టు సెంటర్‌లో అప్పరబోతు మొహన్ ఆఆ్వర్యంలో వినాయచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇక్కడ స్వామి వారి విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మడి గురుప్రసాద్ ఇచ్చారు. బంగార్రాజు దంపతులు నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో ఎమ్మెత్యే గద్దె రామ్మోహన్, దేవినేని అవినాష్, కాట్రగడ్డ శ్రీను, కార్పొరేటర్‌లు జ్యోతి, వీరమాచనేని లలితా,కిషోర్ తదితరులు పాల్గొన్నారు. . నిమ్మతోట సెంటర్‌లో కొండ మీద ఫ్రెండ్లీ సేవా యూత్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. .

●**భారతీనగర్** : ఎన్టీఆర్ కాలనీ : కాలనీలో ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో భారీ మట్టి వినాయకుని ఏర్పాటు చేసి పూజలు ఘనంగా నిర్వహించారు. వల్లభనేని శ్రీనివాసరావు భార్య ధనలక్ష్మి, మాదల బాలాజీ భార్య అనుషా దంపతులు స్వామివారికి పూజలు నిర్వహించారు. ● రామచంద్రనగర్ కాలనీలో విజయగణపతి మందిరంలో గణపతి సహస్రనామార్చన శ్రీలక్ష్మి గణపతి హోమం జరిగాయి.

● శ్రీరామచంద్రనగర్ కాలనీ సెంటర్‌లో మేయర్ ఎస్వామి వారిని దర్శించి తీర్దప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానంజరిగింది. కరెన్సీనగర్ కాలనీ మెయిన్ రోడ్డులో కరెన్సీనగర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భారతీనగర్ కాలనీ మెయిన్ రోడ్డులో శ్రీనివాస బ్యాంక్ కాలనీ, భారతీనగర్ ఫ్రెండ్స్ సర్కిల్ వేడుకలు జరిగాయి.

భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకోవాలి

పటమట : ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు చేయాలని మేయరు కోనేరు శ్రీధర్ అన్నారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పటమట ప్రాంతంలోని ఆయా డివిజన్లు, కాలనీలలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. న్యూ ఆర్టీసీ కాలనీలోని కమ్యూనిటీ హాలువద్ద, గాయత్రి నగర్, రామచంద్రనగర్, ఎలక్ట్రిసిటీ కాలనీ, రాయాణపు వీధి, మోహన్‌దాస్ థియేటర్ వద్ద, పటమట రామాలయం వద్ద, వైవిరావు రోడ్డులో, ఏర్పాటు చేసిన వినాయకుని పందిళ్ళ వద్ద జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.



మెట్ల బజార్‌లో వినాయకుడి విగ్రహాన్ని సందర్శించిన మేయర్ కోనేరు శ్రీధర్, పక్కన కార్పొరేటర్ నర్సింహారావు



వివేకానంద కాలనీలోని పందిరి వద్ద యువజన చైతన్య వేదిక నాయకులు



భారతీనగర్ కాలనీలో ఆర్‌బీఎస్ స్మార్ట్ అపార్ట్‌మెంట్‌లో గరికతో గణపతి అలంకరణ



శ్రీరామచంద్రనగర్ కాలనీ భారీ వినాయకుడు



ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు



విజయ గణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న కార్పొరేటర్ బొప్పన భవకుమార్



మెడికల్ కళాశాల సమీపంలో సూర్య టవర్స్‌లో పూజలు చేస్తున్న అపార్టుమెంట్ వాసులు



గుణదలలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద 50 కిలోల లడ్డూ తీసుకువస్తున్న భక్తులు



చవితి వేడుకల్లో విఘ్నేశ్వరునికి పూజలు చేస్తున్న సుంకర దుర్గాప్రసాద్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విద్యాధరపురం : కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, రోడ్ల పక్కన మొక్కలు నాటాలని కార్పొరేటర్, టీడీపీ ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు అన్నారు. 'వనం-మనం' లో భాగంగా శనివారం 26వ డివిజన్ పరిధి విద్యాధరపురంలోని షాదిఖానా ఆవరణంలో ఆయన మొక్కలు నాటారు.

ఆంధ్రజ్యోతి
5
విజయవాడ తూర్పు
ఆదివారం 27 ఆగస్టు 2017
మొగల్రాజపురం । ఆటోనగర్ । పటమట । కృష్ణలంక । లబ్బీపేట
గుణదల । భారతీనగర్ । బెంజ్‌సర్కిల్, మాచవరం

దత్త పీఠంలో ప్రత్యేక పూజలు

పటమట : పటమట దత్త పీఠంలో వినాయక చవితి పురస్కరించుకుని శుక్రవారం ఆశ్రమంలోని క్షిప్ర గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం గణపతి ఉపనిషత్తు పఠిస్తూ పంచామృత అభిషేకం, అనంతరం స్వర్ణకవచంతో అలంకరణ చేశారు. యాగశాలలో వేద రుత్విక్కులతో మహాగణపతి హోమం వైభవంగా జరిపారు.మరకత రాజరాజేశ్వరీ దేవిని 108 చీరలతో అలంకరించి హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



ప్రమాదం అంచున ఫ్యూజ్ బాక్స్



మాచవరం : సీతారామ పురం సన్‌రైజ్ ఆసుపత్రి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్‌కు తలుపు లేదు. ఈ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండటం వల్ల ఇక్కడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కిందభాగం విద్యుత్ ఫ్యూజ్‌బాక్స్ ఏర్పాటు చేశారు. ఆరునెలలుగా ఈ బాక్స్‌కు మూత లేదని స్థానికులు తెలియజేస్తున్నారు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు పక్కల వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. పొరపాటున చేయి తగిలితే ప్రాణాలే పోతాయి. అధికార్లు స్పందించి ఫ్యూజ్ బాక్స్‌కు తలుపు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సుంకర జన్మదిన వేడుకలు



స్థానిక కలాం బ్యాటరీ వర్క్స్ ఆవరణలో మహ్మద్ కలాం ఆధ్వర్యంలో ఐలా చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ 59వ జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి. ఐలా సభ్యులు, వివిధ సంఘాల నేతల సమక్షంలో దుర్గాప్రసాద్ 58 కిలోల కేక్ కట్ చేశారు. అనంతరం ఆటోనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఐలా కార్యదర్శి శివనాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి మహబూబ్‌ఖాన్, శ్రీనివాసరావు, స్పోర్ట్స్ చైర్మన్ సుబ్బారావు, కార్యదర్శి నరసయ్య, వివిధ సంఘాల నేతలు నెల్లి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగ భూషణం, మోహన్ పాల్గొన్నారు. **ఆటోనగర్**

నిబంధనలు అతిక్రమణ

- రోడ్డుకు అడ్డంగా పోలీస్ వాహనం నిలిపివేత
- స్తంభించిన ట్రాఫిక్



సర్వీసు రోడ్డులో వాసవ్య నర్సింగ్ హోమ్ వద్ద పార్కు చేసి ఉంచిన పోలీసు వాహనం, పక్కన నిలిచిన ట్రాఫిక్

పటమట : ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన పోలీసులే అతిక్రమిస్తే సామాన్యుడు ఎలా ప్రవర్తిస్తారో ఆ దేవుడికే ఎరుక. పోలీసు వాహనం రహదారిపై నిలిపి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన సంఘటన బెంజ్‌సర్కిల్ వద్దనున్న వాసవ్య నర్సింగ్ హోమ్ సర్వీస్ రోడ్డులో శనివారం జరిగింది. బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో సర్వీసు రోడ్డులో బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో రహదారి కుచించుకు పోయింది. నిత్యం అత్యంత రద్దీగా ఉండే ఈ సర్వీసు రోడ్డులో ట్రాఫిక్ పరిస్థితిని ప్రత్యేకంగా వివరించనవసరం లేదు. అలాంటిది వాసవ్య నర్సింగ్ హోమ్ వద్ద పోలీసు వాహనాన్ని పార్కింగ్ చేసి వదిలివేయడంతో ఆ వాహనాన్ని తప్పుకుని వెళడానికి ఆటోలు, కార్ల డ్రైవర్లు నానాయాతన పడ్డారు. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట : నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అందజేశారు. అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం వీటిని పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని రెండో డివిజన్‌కు చెందిన జి. లక్ష్మీ మనోహరమ్మకు మోకాలు ఆపరేషన్‌కు రూ 1.80 లక్షలు, మట్టి సామ్రాజ్యంకు ఆపరేషన్ నిమిత్తం రూ 48 వేలు, 14వ డివిజన్‌కు చెందిన తలారి గౌరి సుబ్బలక్ష్మికి గొంతు ఆపరేషన్ నిమిత్తం రూ 3లక్షలు, మహ్మద్ అస్లాం పాషాకు అపెండిస్ వైద్యానికి రూ 20 వేల ఆర్థిక సాయం చెక్కుల రూపంలో అందజేశారు.

అందరికీ ఆదర్శం మదర్ థెరెసా

మొగల్రాజపురం : మానవత్వం మరుగున పడుతున్న ఈ రోజుల్లో ప్రతి మనిషి మదర్ థెరెసాను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం.వి.రమణ మూర్తి, 18వ డివిజన్ కార్పొరేటర్ పాల జాన్సీ అన్నారు. మదర్ థెరెసా 107వ జయంతి పురస్కరించుకని సిద్ధార్థ కళాశాల మదర్ థెరిసా జంక్షన్‌లో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మదర్‌థెరిసా మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడో దేశంలో పుట్టి భారత దేశం అంటే ప్రేమతో ఇక్కడ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసిన మానవతా వాది గురించి నేటి యువతకు, పిల్లలకు పెద్దలు చెప్పాల్సిన



మదర్ థెరెసా విగ్రహానికి పూల మాల వేస్తున్న డాక్టర్ రమణ మూర్తి, ట్రస్టు చైర్మన్ గోగినేని ధన శేఖర్ తదితరులు

అవసరం ఉందని అన్నారు. ట్రస్టు చైర్మన్ గోగినేని ధనశేఖర్ మాట్లాడుతూ మదర్ థెరిసా స్ఫూర్తితో ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను చేస్తున్నామని దీని వల్ల ఎంతో సంతృప్తితో పాటు మరి కొందరికి స్ఫూర్తిని రగిలించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. 100మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకురాలు గోగినేని సుజాత, రెజినా సిస్టర్ , నరసయ్య , యలమంచిలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో



ఇదే పట్టాభూముల కాలనీ ప్రధాన రహదారి

భారతీనగర్ (గుణదల) : ఈ రోడ్డులో ప్రయాణించాలంటే సర్కస్‌ఫీట్లు చేయాల్సిందేనని పట్టాభూముల కాలనీ వాసులు వాపోతున్నారు.ఈ కాలనీలో ఇటీవలే నివాసాలు ఏర్పడ్డాయి. ప్రధాన రహదారి ఒకటే వుంది అది కూడా ఎర్రమట్టి రోడ్డు కావడంతో వర్షాకాలం బురదమయంగా తయారవుతోంది. దీనికి తోడు మంచినీరు సరఫరా కోసం రోడ్డు తవ్వి నీటి పైపులు వేశారు. వర్షానికి రోడ్డంతా బురద, బురదగా మారింది. రోడ్డు మీద నడవాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది.. కాలు బయట పెట్టలేని పరిస్థితని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణం మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు బీటలు - మార్జిన్ కోత



బీటలు వారిన రోడ్డు

లబ్బీపేట : నిత్యం వేలాది వాహనాలు, వందలాది పాదచారులు సంచరించే ప్రధాన రహదారి పోలీస్ క్వార్టర్స్ పక్క రోడ్డు మార్జిన్ ప్రమాదకర స్థితిలో ఉన్నా పట్టించుకునే నాథుడు లేడు. పోలీస్ క్వార్టర్స్ పక్కనే తారు రోడ్డుతో పాటు పెద్ద సైడు కాలువ నిర్మించారు. సిమెంట్ రోడ్డు బీటలు వారింది. సైడు కాల్వ కోతకు గురైంది. పోలీస్ క్వార్టర్స్ గేటు పక్కన పూర్తిగా ధ్వంసమైంది. పాదచారులు, వాహనదారులు ఈ రహదారిపై తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వెంటనే రహదారిని మరమ్మతులు చేయించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

పశువుల ఆస్పత్రి పక్క రోడ్డు దుస్థితి

రోడ్డు వెడల్పు కారణంగానే

పశువుల ఆసుపత్రి రోడ్డుని వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగానే కాలువ గోడ ధ్వంసం అయ్యింది. తూతూ మంత్రంగా మరమ్మతులు చేశారు. మళ్లీ తిరిగి సమస్య మొదటికి వచ్చింది. ఈ రోడ్డు రెండు వైపులా 16 అడుగులు వెడల్పు చేసే పనులు త్వరలో ప్రారంభమవుతాయి. అప్పుడు ఈ సమస్య తొలగిపోతుంది.

సుజాత (కార్పొరేటర్)